తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

RNI NO.TELTEL / 2013 /50370

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

04.04.2026 శనివారం | సంపుటి : 12 | సంచిక : 255 | పేజీలు : 12 | వెల : రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Karimnagar & Hyderabad. | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి 98483 28698






## 2047 నాటికి దక్షిణాసియా టెక్స్‌టైల్ రాజధానిగా తెలంగాణ

- చేనేత, ముత్యాలకు పెట్టింది పేరు తెలంగాణ
- టెక్స్‌టైల్ కేవలం పరిశ్రమ కాదు.. లక్షలాది మందికి జీవనాధారం
- హైదరాబాద్ ఫిల్మ్ ప్రొడక్షన్ ఫ్యాషన్ డెస్టినేషన్‌గా ఎదుగుతోంది
- ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్

### 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉందని గుర్తు చేశారు. తెలంగాణ అనేక రంగాల్లో అగ్రగామిగా కొనసాగుతోందని, 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు - భూమి, విద్యుత్, నీరు, వేగవంతమైన అనుమతులు - కల్పిస్తామని హామీ ఇచ్చారు. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమ మాత్రమే కాదని, చేనేతలకు జీవనాధారమని రేవంత్ రెడ్డి అన్నారు. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందని, చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణే మా తొలి ప్రాధాన్యమని సీఎం స్పష్టం చేశారు. తెలంగాణకు వస్త్ర రంగంతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తు చేస్తూ, నిజాం కాలంలోనే ప్రపంచ నలుమూలల నుంచి వ్యాపారులు హైదరాబాద్‌కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీస్ వంటివి మన సంస్కృతికి ప్రతీకలని చెప్పారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను వివరిస్తూ, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యమని సీఎం ప్రకటించారు. వరంగల్‌లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. పత్తి నాణ్యతకు ప్రపంచవ్యాప్తంగా తెలంగాణకు గుర్తింపు ఉందని, పత్తి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని సీఎం అన్నారు. పెట్టుబడిదారులకు 'మీకు విజన్ ఉంటే, మేము మీకు సరైన భాగస్వాములం' అని పిలుపునిచ్చారు. డీప్ టెక్, ఫార్మా, ఏరోస్పేస్ వంటి రంగాల్లో ఇప్పటికే ముందంజలో ఉన్న తెలంగాణ, ఇప్పుడు టెక్స్‌టైల్ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేస్తుందని ఆయన వివరించారు.

హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలు ప్రారంభించడాన్ని ప్రస్తావించారు. టాలీవుడ్, బాలీవుడ్ మాత్రమే కాక హాలీవుడ్ కూడా హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుంటున్న తరుణంలో సినిమా రంగానికి అవసరమైన ఫ్యాషన్‌ను కూడా తెలంగాణ నుంచే అందించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ 'గ్రీన్ టెక్స్‌టైల్ హబ్'లను అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ కాన్ఫరెన్స్‌లో టెక్స్‌టైల్ రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

## త్వరలోనే రెండో విడత రైతు భరోసా

2

### రంగం సిద్ధం చేస్తున్న రేవంత్ సర్కార్



- నిధుల కోసం ఇప్పటికే అధికారులకు ఆదేశం
- సుమారు రూ. 2,650 కోట్లు అవసరమవుతాయని అంచనా

## భారత నేవీ అమ్ములపొదిలో కొత్త అస్త్రం

### అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' జలప్రవేశం

- భారత సముద్ర సరిహద్దు రక్షణలో ఇక కీలక భూమిక
- శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే ప్రత్యేక సామర్థ్యం
- విశాఖలో ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



**విశాఖపట్నం, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన ఈ ఫ్రిగేట్ భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి 17-ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌకను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్

## చొరబాటుదారులు 4 పెళ్లిళ్లు చేసుకోకుండా ఆపుతాం

- సివిల్ కోడ్‌లో ఉమ్మడి పౌరస్మృతితో అడ్డుకునే వీలుంది
- అసోం ఎన్నికల ప్రచారంలో అమిత్ షా వ్యాఖ్యలు



**గువాహటి, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉమ్మడి పౌరస్మృతి తో అడ్డుకునే వీలుంటుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. అస్సాంలోని మిగితా 2లో

## వరంగల్‌లో ఏసీబీ దాడులు

- ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్ల నుంచి అక్రమాలపై ఆరా
- రూ. 24.61 లక్షల నగదు, బంగారం స్వాధీనం
- బయటపడ్డ రూ. 42 లక్షల లావాదేవీలు
- 254 ప్రభుత్వ డాక్యుమెంట్లు అధికారుల ఇళ్లలో లభ్యం


12




## 16 నుంచి పార్లమెంట్ సమావేశాలు

- తిరిగి ప్రారంభించేందుకు కేంద్రం నిర్ణయం!
- మహిళా రిజర్వేషన్, ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లులపై చర్చ

2



## హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం



### కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

- తెలంగాణలో సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు : భట్టి విక్రమార్క
- పుదుచ్చేరి రక్షణకు ఎస్‌పీఏ కూటమిని గెలిపించాలి
- గ్యారంటీలు అమలు సాధ్యమా? తెలంగాణే సమాధానం
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

**పుదుచ్చేరి, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలంటే, రాజ్యాంగం మనకు కల్పించిన గౌరవం, స్వేచ్ఛను కాపాడుకోవాలంటే కాంగ్రెస్-డీఎంకే కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం మంత్రి పొన్నం ప్రభాకర్, పుదుచ్చేరి పీసీసీ అధ్యక్షుడు విద్యలింగంతో కలిసి మనవేలి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అనంతరామన్‌కు, ఎం.బాలం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీకాంత్‌కు మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిగితా 2లో



2

## యుద్ధంలో అమెరికాకు భారీ ఎదురుదెబ్బ

### ఎఫ్ 35 యుద్ధ విమానాన్ని కూల్చేసిన ఇరాన్

- యూఎస్‌ఏ అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే యుద్ధ విమానం

## బీఆర్ఎస్ గూటికి జీవన్ రెడ్డి..?

- త్వరలోనే గులాబీ కండువా వేసుకోకున్న మాజీ ఎమ్మెల్సీ
- కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందన్న జీవన్ రెడ్డి
- రేవంత్ రెడ్డి దిగిపోవాలని కోరుకుంటున్నట్లు వ్యాఖ్యలు

**జగిత్యాల బ్యూరో (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రానున్న రోజుల్లో ఊహించలేని పరిస్థితి ఎదుర్కొంటుందని కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జోస్యం చెప్పారు. తాను ఏ పార్టీలో చేరాలనేది కార్యకర్తల కోరిక మేరకే ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు విసుగొచ్చిన రాష్ట్ర ప్రజలు మార్పు రావాలి.. రేవంత్ రెడ్డి పోవాలనే ఆలోచన వచ్చిందన్నారు. జగిత్యాలలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల



సంక్షేమంతో పాటు ప్రాజెక్టుల నిర్వహణ ప్రధాన అంశమని తెలిపారు. తెలంగాణకు జీవనాడి ప్రాణహిత జలాలను వాడుకోవడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన తెలిపారు. అభిమానుల ఆలోచనలకు మిగితా 2లో

## మెరిసేదంతా బంగారం కాదు

## మామిడి మెరుపులకు మోసపోకండి

- కార్బైడ్ మామిడి పండ్లను గుర్తించాలి
- హైదరాబాద్ సీపీ సజ్జనార్ సూచనలు



**హైదరాబాద్, (జనంసాక్షి) :** మామిడిపండ్ల సీజన్ ప్రారంభం అయ్యింది. నగరంలో నోరూరించే పళ్లు కనిపిస్తున్నారు. ఇదే అదనుగా కొందరు వ్యక్తులు కల్తీ మామిడి విక్రయాలకు పాల్పడటం ఆందోళనకు గురిచేసే విషయం. మామిడి పండ్లను కాల్షియం కార్బైడ్ రసాయనాలతో కృత్రిమంగా పండించి విక్రయిస్తున్న వ్యాపారుల పట్ల జాగ్రత్త అవసరం. ఈ కల్తీ పండ్ల వల్ల ఆరోగ్య సమస్యలు రావడమే కాకుండా క్యాన్సర్ ముప్పు పొంచి ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ విషయమై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా స్పందించారు. వేసవి కాలం రాకతో మామిడి మార్కెట్‌లో సందడి చేస్తోందని సజ్జనార్ అన్నారు. అయితే.. నోరూరించే ఈ ఫలాల మాటున ప్రాణాంతకమైన విషకోరలు దాగున్నాయన్న నిజాన్ని ప్రజల మరవకూడదని హెచ్చరిస్తూ.. 'కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!' అని ఎక్స్ వేదికగా వివరించారు. మార్కెట్లలో ఎక్కడైనా కల్తీ మామిడి పండ్లను విక్రయించినా, ఆ సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100కి గానీ, హెచ్-ఫాస్ట్ ఫోన్ నంబర్ 8712661212కు కాల్ చేయాలని సజ్జనార్ సూచించారు.

## నా పార్టీ పేరు టీఆర్ఎస్ అని ఎందుకు పెట్టుకోవద్దు?

- ఆ పేరు ఖాళీగా ఉంది.. ఎవరైనా వాడుకోవచ్చు
- జాగృతి అధ్యక్షురాలు కవిత ఆసక్తికర వ్యాఖ్యలు
- స్కూల్ ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఫ్రీ అయిందని, ఇప్పుడు మిగితా 2లో



## కేసీఆర్‌లాగే రేవంత్ రెడ్డి అబద్ధాలు

- కేరళంలో ఆరు గ్యారెంటీలపై అసత్య ప్రచారాలు
- తెలంగాణలో అమలు చేయని పథకాలను ప్రచారం చేస్తారా?
- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభ్యంతరం

12

కేరళంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాల ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించారని, ఇది తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని రేవంత్ పర్యటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.



## జీహెచ్ఎంసీకి పెరిగిన ఆమ్దానీ

- గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి రూ.34.36 కోట్ల మేర..
- 2025--26 ఆర్థిక సంవత్సరంలో 17,957 నిర్మాణ, లేఅవుట్ అనుమతులు
- బిల్డ్ నౌ పోర్టల్ ద్వారా అనుమతుల ప్రక్రియ వేగవంతం

3

## మంచిర్యాలలో ఫేక్ నోట్ల కలకలం

- దొంగనోట్లు చలామణి చేస్తున్న ముఠా అరెస్ట్

**మంచిర్యాల, ఏప్రిల్3 (జనంసాక్షి) :** జిల్లాలో దొంగ నోట్ల వ్యవహారం కలకలం రేపింది. ఫేక్ కరెన్సీని నిర్మూలించాలని ఎన్ని చర్యలు తీసుకుంటున్నా వాటి చలామణి మాత్రం ఆగడం లేదు. కొత్తకొత్త ప్లాన్లు వేస్తూ పోలీసులనే బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారు కేటుగాళ్లు. తాజాగా దొంగనోట్లు చెలామణి చేస్తూ అడ్డంగా బుక్కయ్యారు ఓ ముఠా సభ్యులు. వారి గుట్టురట్టు చేసి కటకటాల వెనక్కి పంపారు పోలీసులు. నిందితుల నుంచి లక్షల రూపాయల ఫేక్ నోట్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. మంచిర్యాల జిల్లాలో ఫేక్ నోట్లు చెలామణి చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఫిబ్రవరి 25న ఓ పెట్రోల్ బంకులో మూడు రూ.500 నోట్లు ఇచ్చారు ముఠా సభ్యులు. నోట్లపై ఒకే సీరియల్ నంబర్ ఉండడంతో అనుమానం వచ్చి పోలీసులకు బంక్ సిబ్బంది ఫిర్యాదు చేశారు. తీగ పట్టుకుని లాగగా డొంక మొత్తం కదిలింది. ప్రధాన సూత్రధారి కానుగంటి క్రాంతి సహా 13 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.5,98,500లు స్వాధీనం చేసుకున్నారు. 12 సెల్ ఫోన్లు, మూడు వాహనాలు సీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడలో తెలిసిన పరిచయాల ద్వారా ఫేక్ నోట్లను కేటుగాళ్లు చలామణి చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈజీ మనీ కోసమే ఫేక్ కరెన్సీని చలామణి చేస్తున్నట్లు విచారణలో తేలింది. వారందరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## పెద్దపెల్లి జిల్లా టీఆర్పీ కార్యాలయం ప్రారంభం

- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్
- పార్టీలో చేరికలు.. సంస్థాగత విస్తరణకు మరో మైలురాయి




**పెద్దపెల్లి (జనంసాక్షి) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) పెద్దపెల్లి జిల్లా కార్యాలయం శుక్రవారం ఘనంగా ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీ నాయకులు టీఆర్పీలో చేరడంతో పాటు సంస్థగత విస్తరణకు మరో మైలురాయి నిర్మించబ డింది. పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, పార్టీ రాష్ట్ర సెక్రటరీ అఖిల్ పాషా, సోషల్ మీడియా సౌత్ తెలంగాణ కన్వీనర్ మార్త శ్రీనివాస్, నూతన జిల్లా అధ్యక్షులు మెరుగు చందర్ యాదవ్‌తో కలిసి కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా నూతన జిల్లా అధ్యక్షులు మెరుగు చందర్ యాదవ్ అధ్యక్షతలో పెద్దపెల్లి జిల్లాలోని పలు పార్టీ నాయకులు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో అధికారికంగా చేరారు. ఈ చేరికల సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ చేరిన నాయకులందరికీ కండువా కప్పి హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ మాట్లాడుతూ 'ఎవరెంతో వారికంత అనే సిద్ధాంతంతో మా పార్టీ ముందుకు సాగుతోంది. బీసీలపై జరుగుతున్న అన్యాయాలు, అవకతవకాలు చూసి తట్టుకోలేక ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో ఈ పార్టీ ఆవిర్భవించింది. మైనారిటీలకు నిజమైన రాజకీయ న్యాయం, సామాజిక న్యాయం కేవలం తెలంగాణ రాజ్యాధికార పార్టీ ద్వారా మాత్రమే సాధ్యం. మైనారిటీ జనాభా దమాషా ప్రకారం బడ్జెట్ వాటా కేటాయించే ఏకైక పార్టీ మన టీఆర్పీ మాత్రమేనన్నారు. అనంతరం పార్టీ రాష్ట్ర సెక్రటరీ అఖిల్ పాషా మాట్లాడుతూ, బీసీలకు నిజమైన రాజ్యాధికారం అందించే ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ మాత్రమే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పెద్దపెల్లి జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాండ్ మాఫియా చేతుల్లోకి ఇసుక ఆదాయం

- నిజాలు బయటపెట్టి లెక్కలు చెప్పాలి
- బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్



**హైదరాబాద్, ఏప్రిల్3 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ఇసుక తవ్వకాల ఆదాయంపై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తున్న గణాంకాలు పూర్తిగా తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఇసుక తవ్వకాల ద్వారా వచ్చిన ఆదాయం కేవలం 39 కోట్లే అని తెలిపారు. కానీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలతో ఇసుక ఆదాయం గణనీయంగా పెరిగిందని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రూ.886 కోట్లకు చేరిందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక ధర టన్నుకు రూ.645 మాత్రమే ఉండేదని.. ప్రజలకు అందుబాటులో ఉండేదని క్రిశాంక్ తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో సాండ్ బజార్ పేరుతో ఇసుక ధరను రూ.1600కు పెంచి, అదనంగా రవాణా భారం కూడా ప్రజలపై మోపుతోందన్నారు. సర్వీస్ ఛార్జీలు టన్నుకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.3 నుంచి రూ.100కు పెంచబడినప్పటికీ, ఆదాయం మాత్రం పెరగకపోవడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్వోగా ఉన్న గుర్రం మల్సూర్ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీఎస్ఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆయనకు వాస్తవ గణాంకాలు బాగా తెలుసని క్రిశాంక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ విజయాలను వక్రీకరించి, తప్పుడు గణాంకాలతో ప్రజలను మోసం చేస్తోంది అనే విషయంపై సీపీఆర్వో మల్సూర్ వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇసుక తవ్వకాల ఆదాయంపై పారదర్శకత కోసం పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలన్నారు. తెలంగాణ ప్రజలపై భారం మోపుతూ, వాస్తవాలను దాచిపెట్టి ప్రభుత్వాన్ని నడపడం సరికాదని హితవుపలికారు.

## కరీంనగర్‌లో హృదయ విదారకరం

- కవల చిన్నారులపై తండ్రి దారుణం అనుమానం
- కవల చిన్నారులను బావిలో ముంచి చంపిన తండ్రి?
- నాలుగేళ్ల కవలల్లో ఒకరు మృతి, మరొకరి కోసం గాలింపు



**కరీంనగర్ క్రైమ్, ఏప్రిల్ 3( జనం సాక్షి) :** జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. జూబ్లీనగర్ గ్రామానికి చెందిన కచ్చు శ్రీశైలం తన నాలుగేళ్ల కవల కుమార్తెలను బావిలో ముంచి చంపినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం ప్రకారం, శ్రీశైలంకు మానకొండూరు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మౌనికతో ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి గీతాంశీ, గీతాన్విక అనే కవల కుమార్తెలు ఉన్నారు. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు తెలిసింది. శుక్రవారం సాయంత్రం శ్రీశైలం తన ఇద్దరు కుమార్తెలను పొలానికి తీసుకెళ్లి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన అనంతరం గీతాంశీ మృతదేహాన్ని పోలీసులు బావి నుంచి వెలికితీశారు. గీతాన్విక ఆచూకీ కోసం గజ ఈతగాళ్ల సహాయంతో బావిలో పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ కేసులో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సంఘటన స్థలాన్ని ఏసీపీ విజయ కుమార్ సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. గ్రామంలో ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బీఆర్‌ఎస్‌లో ఇంటి గొడవలు

### బిజెపిలో రాముడి రాజకీయం

- ఈ రెండు పార్టీలకు తెలంగాణలో కాలం చెల్లింది
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే వందసీట్లు సాధిస్తాం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్



**మంచిర్యాల/రామకృష్ణాపూర్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో కాంగ్రెస్ నేతలతో భేటీ అయిన ఆయన.. ఈ మేరకు ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడిందన్నారు. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన అసెంబ్లీకి కూడా రావడం లేదు. ఇలాంటి పరిస్థితిలో బీఆర్ఎస్ రోజురోజుకు దిగజారుతోందని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ.. దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే ఆ పార్టీని దూరం పెడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో 100 సీట్లు ఖాయం' అని అన్నారు. బీజేపీ కులం, మతం పేరుతో రాజకీయాం చేస్తోందని..ఆ పార్టీకి తెలంగాణలో స్థానం లేదని విమర్శించారు. రాముడేమైనా బీజేపీ జాగీరా....వాళ్ల పార్టీల సభ్యత్వం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేనట్టుగా తెలంగాణలో ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. సన్నబియ్యం పథకం దేశంలోనే చారిత్రాత్మకమన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు కాంగ్రెస్ కడుతోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో నేతల జేబుల్లోకి డబ్బులు వెళ్లాయన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు స్కీం సక్సెస్‌గా నడుస్తోందన్నారు. బీజేపీ రాష్టాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదన్నారు. కేంద్రం లాభాల్లో ఉన్న సంస్థలను అమ్మేస్తోందని విమర్శించారు. 12 ఏండ్లలో కేంద్రం ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు మహేశ్ కుమార్ గౌడ్. ఇందిగాంధీ నుంచి రాహుల్ వరకు పేదల కోసం పనిచేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని అన్నారు. దోచుకున్న సొత్తులో వాటాల గొడవలతో ఆ పార్టీ రోడ్డున పడిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు 100 సీట్లు గ్యారంటీ అని ధీమా వ్యక్తం చేశారు. గ్లోబల్ సమ్మిట్ తో 5 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు మహేశ్ కుమార్ గౌడ్. ఈ కర్యాక్రమంలో మంత్రి వివేక్‌తో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ వ్యతిరేకి

- బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేంద్ర




**హైదరాబాద్ (జనంసాక్షి) :** కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ వ్యతిరేకి అని బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేంద్ర అన్నారు. దశాబ్దాల తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం కోసం నాడు కెసిఆర్ రాజకీయ పార్టీని స్థాపించి ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణను సాధించి వచ్చిన తెలంగాణను భారతదేశంలోనే అత్యంత తక్కువ కాలంలో అన్ని రంగాలలో అభివృద్ధిలోకి తీసుకుపోయిన చరిత్ర కేసీఆర్‌ది అని, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం ద్వారా దేశంలోనే మొదటి స్థానం పంటలు పండించే దానిలో దక్కిందని ఆయన అన్నారు. బిజెపి నాటి నుండి నేటి వరకు తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేస్తున్నదని రాష్ట్రం ఏర్పడిన వెంటనే 24 గంటలు కరెంటు ఉత్పత్తి చేసే సీలేరు ప్రాజెక్టును ఆంధ్రకు అప్పజెప్పిందని ఏడు మండలాలను ఒక ఆర్డినెన్స్ తో ఆంధ్రకు ఇచ్చి తెలంగాణకు అన్యాయం చేసిందని ఆయన అన్నారు. ఈ విషయంలో ఏ ఒక్కరోజు కూడా కిషన్ రెడ్డి నోరు తెరవలేదని, కిషన్ రెడ్డి వెంకయ్య నాయుడు శిష్యుడని వెంకయ్య నాయుడు, చంద్రబాబు నాయుడు ఆత్మ అని, కాబట్టే చంద్రబాబు తెలంగాణ అభివృద్ధి నిరోధకుడు కాబట్టే చంద్రబాబు సూచన మేరకు కిషన్ రెడ్డి కాలేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేయడం అత్యంత దుర్మార్గమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నాడు తెలంగాణ ప్రజా ప్రతినిధులు రాజీనామా చేయాలని జేఏసీ నిర్ణయిస్తే రాజీనామా చేయకుండా తప్పించుకు పారిపోయిన సమైక్యవాది వెంకయ్య నాయుడు, ఆత్మ కిషన్ రెడ్డి అని ఆయన అన్నారు. ఏ ఒక్కరోజు కూడా తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర మంత్రిగా ఉండి ఒక్కరోజు కూడా పార్లమెంటులో మాట్లాడలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని ఏ రోజు కూడా డిమాండ్ చేయలేదని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు తీసుకురాలేదని తెలంగాణ ఆత్మగౌరవం కోసం అభివృద్ధి కోసం సంక్షేమం కోసం ఈ ఒక్క కార్యక్రమం కూడా బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణలో జరగలేదని అన్నారు. తెలంగాణకు వ్యతిరేకంగా కేంద్ర మంత్రి రాజ్యసభలో మాట్లాడితే దానికి వత్తాసు పలకడం అంటే తెలంగాణ సోయలేని దద్దమ్మలు ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉండడం ఆరుగురు ఎంపీలుగా ఉండడం అత్యంత దుర్మార్గమని ఆయన అన్నారు. ఈటెల రాజేందర్, రఘునందన్ రావు వెంటనే కేంద్ర మంత్రితో మాట్లాడి వాస్తవాలు తెలియజేసి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పించాలని లేకపోతే వారు కూడా కిషన్ రెడ్డి బండి సంజయ్ లాగే చూడబడతారని అన్నారు కిషన్ రెడ్డి తెలంగాణలో కాళేశ్వరం ద్వారా ఇప్పటికి కూడా పంట పొలాల్లో నీళ్లు పారుతున్నాయని కేంద్రమంత్రిగా ఈ సోయి కూడా లేకపోవడం అత్యంత సిగ్గుపడవలసినటువంటి అంశం అని ఆయన అన్నారు. విభజన చట్టంలో ఏడు మండలాల అంశమే లేదని కానీ కిషన్ రెడ్డి అబద్ధాలు మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా నరేంద్ర మోడీ ఏడు మండలాలను చంద్రబాబు నాయుడు కోసం ఆనాడు ఆర్డినెన్స్ ద్వారా కలిపిన విషయం కూడా తెలియకపోవటం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణలో ఉన్న బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు తెలంగాణ సోయతో పనిచేయాలని లేదంటే చరిత్రలో రాబోయే కాలంలో తెలంగాణ ప్రజలే వీరికి సరైన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు.



## ఆగివున్న లారీని ఢీకొన్న కారు

- ఇద్దరు అక్కడికక్కడే మృతి

**కరీంనగర్, ఏప్రిల్3 (జనంసాక్షి) :** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ –పెద్దపల్లి బైపాస్‌లో బొమ్మకల్ ఫ్లై ఓవవర్ వద్ద ఆగివున్న లారీని ఓ కారు పక్క నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. కాగా ఈ ప్రమాదంలో కారు ఒకవైపు భాగం మొత్తం నుజ్జునుజ్జ అయ్యింది. ఘటనాస్థలిని పరిశీలించిన పోలీసులు.. మృతులను సయ్యద్ అబ్దుల్ రెహమాన్ (19), సయ్యద్ అతియాబ్ హుస్సేన్ (21)గా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని ఎండీ అదునాన్ తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ఇక ఎండీ అబ్రార్ కారులో నుంచి దూకడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడని పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

## కవిత పార్టీ టీఆర్ఎస్సేనా?

- పాతపార్టీతో కొత్తగా వస్తామనడంలో ఆంతర్యం
- రాజకీయ వర్గాల్లో ఇప్పుడు ఈ విషయమై చర్చ




**హైదరాబాద్, ఏప్రిల్3 (జనంసాక్షి) :** తెలంగాణ రాజకీయాల్లో కవిత తెలవిగా అడుగులు వేస్తున్నట్లుగా ఉంది. టిఆర్ఎస్ పార్టీని పునరుద్దరించుకోవడం ద్వారా రాజకీయంగా సులువుగా ప్రజల్లోకి వెళ్లడానికి మార్గం సుగమం చేసుకుంటున్నారని ఆమె వ్యాఖ్యలను బట్టి అర్థం అవుతోంది. కెసిఆర్ వదులుకున్న టిఆర్ఎస్‌నే సొంతం చేసుకుని తెలంగాణ శక్తిగా ఎదగాలని చూస్తున్నట్లు అర్థం అవుతోంది. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఖాళీగా ఉందని.. దానిని ఎవరైనా వాడుకోవచ్చునని చెప్పారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేకంగా ఒక టీమ్ పని చేస్తోందన్నారు. పార్టీ ఆవిర్భావం రోజు.. అమరవీరుల స్తూపం వద్దకు వెళ్తామని పేర్కొన్నారు. తాను స్థాపించ బోయే పార్టీకి పాత పేరు.. కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం ప్రకటించారు. అలాగే టిఆర్ఎస్ పేరు ఖాళీగా ఉందని కూడా అన్నారు. దీనిని బట్టి కవతి పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి అవుతుందన్న ఊహాగానాలు వస్తున్నాయి. ఇకపోతే తమకు ప్రధాన శత్రువు అధికార కాంగ్రెస్ పార్టీనే అని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో విలేకర్లతో కల్వకుంట్ల కవిత ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తమ పార్టీ ప్రొ. జయశంకర్ సిద్దాంతాల ప్రకారమే నడుస్తుందన్నారు. తమ పార్టీకి బిహార్ సిద్దాంతకర్త ఎవరూ లేరన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని పేర్కొన్నారు. గుంపు మేస్త్రీ గుంట నక్కలు దోస్తులంటూ సీఎం రేవంత్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై కవిత పరోక్ష విమర్శలు చేశారు. సిద్ధిపేట అసెంబ్లీ నియోజకవర్గం మహిళా రిజర్వేషన్‌గా చేస్తే.. ఆ స్థానం నుంచి ఎన్నికల బరిలో దిగుతానన్నారు. గజ్వేల్ మహిళా రిజర్వేషన్ వచ్చినా పోటీ చేసే అంశాన్ని ఆలోచిస్తానని తెలిపారు. సీఎం రేవంత్.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసి ఆ పార్టీని ఓడించారని.. అలాగే ప్రస్తుతం కేరళలో ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీని ఓడిస్తారని వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ అంటున్నారని.. కానీ అసలు సిటీని చంపకుంటే చాలని కవిత చరకలంటించారు. మొత్తంగా కవిత రాజకీయ పార్టీ బహుశా టిఆర్ఎస్ అవుతుందని భావించాలి. అయితే ఈ పార్టీని పొందడం అంత సులువేనా అన్నది ముమ్ముందు చూడాలి. 26న పార్టీ పేరును, ఎజెండాను ప్రకటిస్తామని కవిత ఇప్పటికే తెలిపారు. ఒకవేళ టిఆర్ఎస్ పేరు దక్కితే బిఆర్ఎస్ ఉనికికి ప్రమాదం ఏర్పడినట్లే.


## జూబ్లీహిల్స్‌లో ట్రాఫిక్ క్రమబద్దీకరణ

- నగర ప్రజలకు పోలీసులు సూచనలు

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** నగరవాసులకు ట్రాఫిక్ పోలీసులు కీలక సూచన చేశారు. హైదరాబాద్‌లో అత్యంత రద్దీగా ఉండే జూబ్లీహిల్స్ కేబీఆర్ పార్క్ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి జీహెచ్ఎంసీ చేపట్టిన స్టీల్ ఫ్లై ఓవర్, అండర్‌పాస్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ట్రాఫిక్ నియమాల్లో తాత్కాలిక మార్పులు చేయడం జరుగుతోందని హైదరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయెల్ డెవిస్ తెలిపారు. ఈ నెల 5వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు (మొత్తం 3 గంటల పాటు) కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ – వే ట్రాఫిక్ నిబంధనలను ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. భవిష్యత్‌లో శాశ్వతంగా అమలు చేయబోయే ట్రాఫిక్ మళ్లింపులపై పట్టు సాధించేందుకే ఈ ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. పంజాగుట్ట నుండి వచ్చే వాహనాలు మాదాపూర్‌కు వెళ్లేందుకు గాను రోడ్ నెంబర్–2 లో డైవర్షన్ తీసుకోవాలి. అటు నుంచి ఇందిరానగర్, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్–5, రోడ్ నెంబర్–10 మీదుగా రోడ్ నెంబర్–45 కు చేరుకని మాదాపూర్ వైపు వెళ్లాల్సి ఉంటుంది. మాదాపూర్ రోడ్ నెంబర్–45 నుంచి పంజాగుట్ట వైపు వచ్చే వాహనాలను జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ మీదుగా కేబీఆర్ పార్క్ ముందు నుంచి వన్ వేలో భాగంగా రోడ్డు నెంబర్–2 వైపునకు మళ్లించనున్నారు. రోడ్ నెంబర్ –10, 12 నుండి వచ్చే వాహనాలన్నీ అగ్రసేన్ మహారాజ్ జంక్షన్ నుంచి జర్నలిస్ట్ కాలనీ, బాలకృష్ణ ఇంటి ముందు నుంచి జూబ్లీ చెక్ పోస్ట్ మీదుగా కేబీఆర్ పార్కు చేరుకునే విధంగా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేశారు.

## అమరావతికి ప్రత్యేక పిన్‌కోడ్

- తపాలాశాఖ సమాచారం



**అమరావతి, ఏప్రిల్3 (జనంసాక్షి) :** రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బిల్లు ఆమోదం పొందిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ సంతకంతో ఈ బిల్లు.. ఒకటి రెండు రోజుల్లో గెజిట్‌గా మారనుంది. ఈ క్రమంలో అమరావతి నూతన రాజధానికి త్వరలోనే సరికొత్త పిన్ కోడ్ ను తపాలా శాఖ విడుదల చేయనుంది. దీంతో ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అమరావతిగా భారత తపాలా శాఖ ద్వారా అధికారికంగా గుర్తింపు లభించనుంది. రాజధాని ప్రాంతంలో జనరల్ పోస్ట్ ఆఫీస్ నిర్మాణానికి ఇప్పటికే భూమిని సేకరించినట్లు వెల్లడించింది. ఈ జీపీఓ నిర్మాణం పూర్తయిన వెంటనే సర్కిల్ కార్యాలయ అనుమతితో కొత్త పిన్ కోడ్‌ను కేటాయించనున్నట్లు తెలిపింది. ఆధార్, పాస్‌పోర్ట్ సేవలతో పాటూ ప్రత్యేక పిన్ కోడ్ కోసం సూచనలను తాము పరిగణనలోకి తీసుకుంటామని పోస్టల్ శాఖ స్పష్టం చేసింది. అంతవరకు ప్రస్తుతం ఉన్న సబ్–ఆఫీసుల ద్వారా ఈ సేవలు కొనసాగుతాయని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన (సవరణ) బిల్లు – 2026 నేపథ్యంలో రైతుల సంక్షేమం, పాలనా సౌలభ్యం కోసం సాగించిన ఈ పోరాటంలో ఇది కీలక అడుగు అని వెల్లడించారు.

# చమురు రాజకీయాలు నిర్ణయాధికారం ఎవరిది?

ప్రస్తుతం భారతదేశం ఇరాన్ చమురు విషయంలో ఎదుర్కొంటున్న పరిస్థితి కడు దయనీయంగా ఉంది. ఒకప్పుడు గర్వంగా తలెత్తుకొని ప్రకటించిన మన విదేశాంగ విధానాలు, వాణిజ్య ఒప్పందాలం ఇప్పుడు మోదీ పాదల చెంత చేరి ఆయన ఆజ్ఞలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన దుస్థితి మోదీ వల్ల భారత దేశానికి దాపురించింది. గతంలోని మన వాణిజ్య స్వేచ్ఛాయుత నిర్ణయాలు వెనక్కి తీసుకోవాల్సి రావడం ఒక విధంగా బీజేపీ ప్రభుత్వం రాజకీయ బలహీనతలను బయటపెడుతోంది.




2018-19 సంవత్సరాల్లో భారతదేశం తన మొత్తం ముడి చమురు అవసరాల్లో సుమారు 10 నుంచి 12 శాతం వరకు ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. అప్పుడు ఇది దాదాపు 23 నుంచి 24 మిలియన్ టన్నుల వరకు ఉండేది. ఇరాన్ భారత్‌కు కేవలం చమురు సరఫరాదారు మాత్రమే కాదు, చెల్లింపుల్లో భారతీయ కరెన్సీ చెల్లింపు సౌలభ్యం, రాయితీలు వంటి ప్రయోజనాలు కూడా అనేకం ఇచ్చేది. అంటే, మార్కెట్ ధరలకంటే తక్కువ ధరలో చమురు లభించేది. ఇది భారత ఆర్థిక వ్యవస్థకు ఒక రకంగా రక్షణ కవచంలా పనిచేసింది. అయితే 2019లో అమెరికా ఆంక్షలు విధించడంతో, భారతదేశం ఒక్కసారిగా ఇరాన్ నుంచి దిగుమతులు నిలిపివేసింది. 2019-20లో ఇవి కేవలం 2 మిలియన్ టన్నులకు పడిపోయి, ఆ తరువాత పూర్తిగా ఆగిపోయాయి. ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు మోదీ ప్రభుత్వం "జాతీయ ప్రయోజనం" అనే కారణాన్ని చూపించింది. కానీ ఇప్పుడు అదే ప్రభుత్వం తిరిగి ట్రంపు దయతో ఇచ్చిన ఆజ్ఞ మేరకు ఇరాన్ వైపు మళ్లడం ఒక పరా ధీనమైన హీన ప్రశ్నను లేవనెత్తుతోంది ! అప్పటి నిర్ణయం సరైనదా? లేక ఇప్పటి మార్పే తప్పనిసరి అయిందా?

జనంసాక్షి

ఇదే సమయంలో రష్యా నుంచి చమురు దిగుమతులు పెరిగాయి. 2023లో భారతదేశం రోజుకు దాదాపు 1.5 నుంచి 2 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురు దిగుమతి చేసింది. ఇది మొత్తం దిగుమతుల్లో 30 శాతానికి పైగా పెరిగింది. కానీ 2024 చివరి నుంచి అమెరికా ఒత్తిడి పెరగడంతో ఈ దిగుమతులు కూడా తగ్గడం ప్రారంభమైంది. 2026 ప్రారంభంలో ఇవి దాదాపు సగానికి పడిపోయినట్లు అంచనాలు చెబుతున్నాయి. ఈ గణాంకాలు ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. భారతదేశం స్వతంత్ర చమురు విధానం అనుసరిస్తుందా? లేక అంతర్జాతీయ ఒత్తిళ్లకు లోనై ట్రంప్ ఆజ్ఞల మేరకు మార్పులు చేసుకుంటుందా? అనే సందేహం బలపడుతోంది.

ఇక అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితి చూస్తే మరింత ఆందోళన కలిగిస్తోంది. 2025 చివర్లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 70 డాలర్ల వద్ద ఉండగా, 2026లో ఇది 100 నుంచి 120 డాలర్ల మధ్యకి చేరింది. కొంతమంది విశ్లేషకులు యుద్ధం కొనసాగితే ఇది 150 డాలర్లను దాటే అవకాశం ఉందని చెబుతున్నారు. చరిత్రలో 2008లో 145 డాలర్ల గరిష్ట స్థాయి నమోదైంది. ఇప్పుడు అదే రికార్డు తిరగరాయబడే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. చమురు ధరలు పెరగడం అంటే కేవలం ఇంధన ఖర్చులు పెరగడం మాత్రమే కాదు. దాని ప్రభావం మొత్తం ఆర్థిక వ్యవస్థపై పడుతుంది. భారత్‌లో మొత్తం దిగుమతుల్లో చమురు వాటా సుమారు 25 శాతం ఉంటుంది. అంటే చమురు ధరలు పెరిగితే దిగుమతి బిల్లు పెరుగుతుంది, విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి పెరుగుతుంది, చివరికి రూపాయి విలువ మరింత తగ్గే అవకాశం ఉంటుంది.

ఇప్పటికే రూపాయి విలువ 95కి పతనం చెందిన ప్రభావం కనిపిస్తోంది. పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు మరింత పెరుగుతున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన గణాంకాల ప్రకారం, చమురు కంపెనీలు రోజుకు దాదాపు రూ.2,400 కోట్ల నష్టం ఎదుర్కొంటున్నాయని చెబుతున్నారు. ఒక నెలకు ఇది రూ.72,000 కోట్లకు చేరుతుంది. ఈ నష్టాన్ని ప్రభుత్వం భరిస్తుందా? లేక వినియోగదారులపై మోపుతుందా? అన్నది కీలక ప్రశ్న. చివరకు రొండోదే ఖరారు చేశారు. గత పది సంవత్సరాల్లో ప్రభుత్వం ఎక్సయిజ్ డ్యూటీలు, సెస్సుల రూపంలో దాదాపు రూ.25 లక్షల కోట్లకు పైగా వసూలు చేసింది. ఈ నేపథ్యంలో "ప్రజలపై భారం వేయడం లేదు" అనే వాదన ఎంతవరకు నిజమో ప్రజలు స్వయంగా అర్థం చేసుకుంటున్నారు. ఇంకా ఒక ముఖ్యమైన విషయం... 2022 తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తగ్గినప్పటికీ, భారతదేశంలో ధరలు అదే స్థాయిలో కొనసాగాయి. అంటే, మార్కెట్ లాభాలను వినియోగదారులకు అందించలేదు. ఇప్పుడు ధరలు పెరిగినప్పుడు మాత్రం వినియోగదారులపై ప్రభావం పడేలా పరిస్థితులు రూపొందుతున్నాయి. ఇరాన్ నుంచి మళ్లీ చమురు దిగుమతులు ప్రారంభించాలనే ప్రయత్నం కూడా అంత సులభంగా కనిపించడం లేదు. చెల్లింపుల విధానం, బ్యాంకింగ్ ఆంక్షలు, ఒప్పందాల స్పష్టత ఇవన్నీ సమస్యలుగా మారాయి. ఒక టాంకర్ భారతదేశానికి రావాల్సి ఉండగా, అది మార్గం మార్చుకోవడం ఈ అనిశ్చితికి ఉదాహరణ.

మొత్తంగా చూస్తే, భారతదేశం చమురు విధానం ప్రస్తుతం ఒక క్లిష్ట దశలో ఉంది. ఒకవైపు అంతర్జాతీయ ఒత్తిళ్లు, మరోవైపు దేశీయ ఆర్థిక అవసరాలు... ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించడం కష్టంగా మారింది. గతంలో తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు తిరిగి సవరించుకోవాల్సి రావడం, విధానాల్లో స్థిరత్వం లేకపోవడాన్ని సూచిస్తోంది. ఇది కేవలం ప్రభుత్వ వైఫల్యం మాత్రమే కాదు, భవిష్యత్తులో మరింత జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేసే పరిస్థితి. చమురు రాజకీయాలు ఎప్పటికీ కేవలం ఇంధన అంశం కాదు. అవి దేశ ఆర్థిక భద్రత, విదేశాంగ విధానం, ప్రజల జీవన ప్రమాణాలతో నేరుగా సంబంధం కలిగిన అంశం.



**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

# యూడీఎఫ్ ఓటమికి బీజేపీ విఫలయత్నం.!

కేరళ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఎల్డీఎఫ్ కి కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రతిపక్ష యూడీఎఫ్ కి మధ్య హోరా హోరీ పోరు సాగుతోంది. నాడు దశాబ్దాల ఆచారాన్ని తిరగరాస్తూ 2021లో వరుసగా రెండోసారి అధికారాన్ని చేజిక్కించుకున్న లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్డిఎఫ్)కు 2026 ఎన్నికల్లో గట్టి ఎదురుదెబ్బ తగలనుందా? తాజా సర్వే గణాంకాలు అవుననే అంటున్నాయి. ఇప్పటికే మల్టీసోర్స్ న్యూస్--సి ఓటర్ సంయుక్తంగా నిర్వహించిన భారీ ప్రీ పోల్/అభిప్రాయ సేకరణలో యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్ ) స్పష్టమైన ఆధిక్యం దిశగా దూసుకుపోతున్నట్లు వెల్లడించాయి. ఆషామాషీగా కాకుండా దాదాపు 90 వేల మంది అభిప్రాయాలను సేకరించి రూపొందించిన ఈ సర్వే కేరళ రాజకీయాల్లో పెను సంచలనానికి తెరలేపింది. కమ్యూనిష్టు ప్రాబల్యంతో గత ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవని ఎన్డీఏ, ఈసారి 0 నుంచి 5 స్థానాల వరకు తన బలాన్ని పెంచుకునే అవకాశం ఉందని సర్వే పేర్కొంది. 2021లో 99 స్థానాలతో విరాజిల్లిన ఎల్‌డీఎఫ్, ఇప్పుడు యూడీఎఫ్ మధ్య సీట్ల ఓట్ల షేర్ అయితే పెద్దగా తేడా అయితే లేదు. అయిదారు సీట్ల వ్యత్యాసం రెండింటి మధ్య ఉందని సర్వే నివేదికలు వెల్లడిస్తున్నాయి. అలాగే ఓటు షేర్ చూసినా రెండు శాతమే తేడా ఉంది. ఎన్నికలకు గడువు దగ్గర పడిన వేళ ఈ కొద్ది సమయంలో ఏమైనా జరగవచ్చు అన్నది కూడా ఉంది. అయితే కేరళలో కొత్తగా బీజేపీ ఒకవైపు రంగ ప్రవేశం చేసింది. యూడీఎఫ్ తరపున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారంతో క్రాస్ వోటింగ్ తప్పదని ఎటువైపు మళ్లుతుందోననే భయం రెండు కూటములను వెంటాడుతుంది. నిజానికి సిద్ధాంతాల పరంగా చూస్తే లెఫ్ట్ రైట్ వింగులుగా వామపక్షాలు బీజేపీ ఉంటాయి. రెండింటి ఫిలాసఫీ వేరు. ఈ రెండు పార్టీలూ ఎపుడూ కలిసింది లేదు, కానీ దేనిని అయినా రాజకీయ వ్యూహాలు కలిపేస్తాయనేది నిర్వివాదంశం.

నువ్వా నేనా అన్నట్లుగా రెండు కూటములు తలపడుతున్న కేరళ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అయితే ఏకంగా 14 నుంచి 16 శాతం ఓటు షేర్ ని అందుకుంటుందని సర్వే నివేదికలు చెబుతున్నాయి. ఇది చాలా కీలకంగా ఉంది ఎందుకంటే రెండు శాతం ఓటు షేర్ వ్యత్యాసంతోనే అధికార ప్రతిపక్ష కూటములు రాజకీయంగా భీకర పోరు సాగిస్తున్నాయి. 2021లో 25.38శాతం ఓట్ షేర్ ఎల్డీఫ్ చేయగా 0.25 శాతంతో యూడీఎఫ్ ఓటమికి గురి కావడం జరిగింది. ఇప్పుడు రెండు కూటముల మధ్య పోటీలో ఉన్న ఓటు షేర్ ఉంచి ఏ మాత్రం ఒక కూటమి నుంచి బీజేపీ తీసుకున్నా రెండవ పక్షం ఘన విజయం సాధిస్తుంది. కేరళలో కాంగ్రెస్ గెలిస్తే దేశవ్యాప్తంగా దీని ప్రభావం ఉంటుందని లెఫ్ట్ కూటమిని గెలిపించాలని బీజేపీ వ్యూహం పన్నిందనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు. కానీ శత్రువు శత్రువు మిత్రుడు అన్నట్లు దేనికైనా రాజకీయ ఎత్తుగడలు, వ్యూహాలు కలిపేస్తాయనేది కేరళ ఎన్నికల్లో స్పష్టంగా కనబడుతున్నది, కేరళలో లెఫ్ట్ కూటమి గెలిస్తే బీజేపీకి సంతోషమే, దానికి ప్రధానం కారణం కాంగ్రెస్ ను చతికిలపడ్డదనే ఫలితాన్ని చూపెట్టి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో లబ్ది పొందాలనే కుట్ర బలంగా దాగిఉంది. వాస్తవానికి లెఫ్ట్ పార్టీలకు అధికారం జాతీయ స్థాయిలో ఉన్న ఏకైక రాష్ట్రం కేరళ మాత్రమే. దాంతో వారు దేశవ్యాప్తంగా ప్రభావం చూపించలేరు. అదే కాంగ్రెస్ గెలిస్తే రాహుల్ గాంధీ నాయకత్వం మరింతగా పటిష్టం అవుతుంది. అందుకే కేంద్రంలోని బీజేపీకి ఎసరు వస్తుందనే చాపకిందనీరులాగా బీజేపీ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతూ కేరళలో లెఫ్ట్ పార్టీలు గెలవాలని బీజేపీ కోరుకుంటోంది.

కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ మేనిఫెస్టోను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ గురువారం కొచ్చిలో విడుదల చేశారు. కేఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, కాలేజీ చదువుతున్న బాలికలకు నెలకు రూ. 1,000 ఆర్థిక సాయం, సంక్షేమ పింఛన్లను నెలకు రూ. 3,000కు పెంచుతూ నిర్ణయం. ఆరోగ్య బీమా: మాజీ సీఎం 'ఊమెన్ చాందీ' పేరుతో ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమా, స్వయం ఉపాధి కోసం యువతకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు. వీటితో పాటు వయనాడ్‌లో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు, సముద్ర, విమానయాన రంగాల్లో ఐదు భారీ డ్రీమ్ ప్రాజెక్టులను మేనిఫెస్టోలో పొందుపరిచారు.. తెలంగాణ వృద్ధిరేటు 10.8 శాతంగా ఉందని, పన్నులు పెంచకుండానే అభివృద్ధి సాధ్యమని తాము నిరూపించామని సీఎం రేవంత్ భరోసా కల్పించారు. ఇక కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వంలో సీఎం పినరయి విజయన్ ప్రభుత్వం పై కాంగ్రెస్ నేతలు సంధించారు. బీజేపీయేతర ప్రభుత్వాలపై వివిధకారణాలతో ఈడీ ,సిబిఐ దాడులు చేస్తుంటే కేరళ సీఎం పై ఒక్క కేసు కూడా నమోదు కాకపోవడం బీజేపీ వ్యూహాత్మకంగా ఈ విధంగా చేస్తోందా అన్న డౌట్లు స్థానికులకు వస్తున్నాయి.

ఓట్లకోసం ఉచిత పథకాలు అమలుచేయడం ఆర్థిక వ్యవస్థకు, దేశ భవిష్యత్ కు ప్రమాదకరమని టికునాలు తీసి, నాడు ఎన్నికల కమిషన్‌కు పిర్యాదు చేసిన బీజేపీ కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించింది. ఆ పార్టీ అధ్యక్షుడు నితిన్ నవీన్.. సీనియర్ పార్టీ నాయకులతో కలిసి తిరువనంతపురంలో పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. కేరళలోని పేద కుటుంబాలకు ప్రతి సంవత్సరం రెండు ఉచిత ఎల్పీజీ సిలిండర్లు ఇస్తామని పేర్కొంది. ఒక సిలిండర్ ను ఓనం పండుగ సందర్భంగా.. అలాగే మరొకటి క్రిస్మస్ సందర్భంగా పంపిణీ చేస్తారు. అలాగే రాష్ట్రంలోని ప్రతి ఇంటికి నెలకు 20,000 లీటర్ల ఉచిత నీటిని అందిస్తామని కూడా బీజేపీ హామీ ఇస్తోంది. అంతేకాక దిగువ పేదరికం కుటుంబాలకు చెందిన వారికి ప్రతి నెలా రేషన్ సదుపాయం, అందరికీ ఆయుష్మాన్ భారత్ పీఎం- జేఏవై కవరేజీ వర్తింపు, రాష్ట్రంలో ఎయిమ్స్ క్యాంపస్, పెన్షన్ ను రూ. 3000 లకు పెంచడం, హై స్పీడ్ కారిడార్ తదితర వరాలు మేనిఫెస్టోలో ఉన్నాయి. అలాగే వికసిత్ కేరళ లో భాగంగా శబరిమల, గురువాయూర్ వంటి పుణ్యక్షేత్రాలను పరిరక్షించేందుకు దేవస్వం బోర్డులను పునర్వ్యవస్థీకరించనున్నట్లు బీజేపీ స్పష్టం చేసింది. ఇక ముల్లపెరియార్ డ్యామ్ విషయంలో తమిళనాడుకు నీటిని, కేరళకు భద్రతను కల్పిస్తామని కూడా మేనిఫెస్టో హామీ ఇస్తోంది. అర్హులైన మహిళలకు, వితంతువులకు, అలాగే 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు నెలకు రూ. 3,000 సంక్షేమ పింఛన్ కూడా ఇవ్వనున్నట్లు మేనిఫెస్టోలో ప్రకటించింది. అలాగే భక్ష్య ఆరోగ్య సురక్షా కార్డు కింద బీపీఎల్ కుటుంబాలకు ప్రతి నెలా రూ. 2,500 సాయం అందజేయనున్నారు. ఇక కొచ్చి మెట్రో రైలు మిగిలిన ఫేజ్ లను పూర్తి చేయడం, తిరువనంతపురం, కోజికోడ్ లో మెట్రో సర్వీసులు చేపట్టనున్నట్లు మేనిఫెస్టోలో బీజేపీ తెలిపింది. ఇప్పటి వరకు బోణి కొట్టని బీజేపీ కాంగ్రెస్ గెలిస్తే భవిష్యత్ అంధకారం అవుతుందని లెఫ్ట్,రైట్ కల్సి చీకటి ప్రయాణం చేస్తుందనే విమర్శ ఉంది.

పశ్చిమాసియా బగ్గుమంటుంటే ప్రధాని ఇరు దేశాల ముందు మిస్టర్ ఫర్ఫెక్ట్ గా ఉండేందుకు మౌనం పాటించడం వల్ల భారత్ ప్రయోజనాలు దెబ్బతిని, ఇబ్బడి ముబ్బడిగా నిత్యావసర వస్తువులపై ధరల ప్రభావం కన్పిస్తోంది. ప్రీ పోల్ సర్వే ఫలితాలను చూస్తే సీఎం విజయ్ పై వచ్చిన ఆరోపణల నుండి రక్షణ కోసం మోడీ ముందు మోకరిల్లుతున్నారనే భావం బలపడితే యూడీఎఫ్ గెలుపు నల్లేరుమీద నడకేనని స్థానికులు ధీమాతో ఉన్నారు. ఈసారి ఎన్నికల్లో అభ్యర్థుల ప్రాబల్యం ఫలితాలను శాసించనుంది. తిరువనంతపురంలో వి.మురళీధరన్, రాజీవ్ చంద్రశేఖర్ వంటి ఉద్దండులు బీజేపీ తరపున గట్టి పోటీ ఇస్తుండగా, ఎల్‌డీఎఫ్ మంత్రులు పి. రాజీవ్, కే.ఎన్. బాలగోపాల్ వంటి వారు తమ స్థానాల్లో స్వల్ప ఆధిక్యంతో పోరాడుతున్నారు. పాలక్కాడ్‌లో రమేష్ పిశారోడి, అదూర్‌లో సి.వి. శాంతాకుమార్ వంటి యూడీఎఫ్ అభ్యర్థులు కొత్త ఆశలు రేకెత్తిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతే ప్రధాన అస్త్రం? ప్రభుత్వ వ్యతిరేకత, యువతలో పెరిగిన అసంతృప్తి, ప్రాంతాలవారీగా మారిన ఓటింగ్ సరళి యూడీఎఫ్‌కు వరంగా మారినట్లు కనిపిస్తోంది. డిసెంబర్ నుంచి మార్చి వరకు మూడు విడతలుగా నిర్వహించిన ఈ సర్వే, కేరళలో ఈసారి 'పాలన మార్పు' ఖాయమని సంకేతాలిస్తోంది. అయితే, స్వల్ప మెజారిటీలతో ఫలితాలు తారుమారయ్యే అవకాశం ఉన్నందున, కేరళలో మొత్తం 140 అసెంబ్లీ స్థానాలున్న కేరళలో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ 71. సర్వే అంచనాల ప్రకారం.. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 69నుంచి81 స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. ప్రస్తుత అధికార పక్షం ఎల్‌డీఎఫ్ 57 నుంచి 69 స్థానాలకే పరిమితమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. 2026 పోరు కేరళ చరిత్రలోనే అత్యంత ఉత్కంఠభరితంగా మారనుంది.



**ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్,**
**విభాగాధిపతి, జర్నలిజం శాఖ,**
**కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్,**
**సెల్ - 9866255355**

# వామపక్షాల గెలుపునకు మార్గాలు

భారత రాజకీయ చరిత్రలో వామపక్షాలు, ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీలు (CPI, CPI(M)), కీలక పాత్ర పోషించాయి. స్వాతంత్ర్యానంతరం ఉద్యోగ ఉపాధ్యాయ, రైల్వే , బ్యాంక్?, ఎల్లయిసీ, పోస్టల్, కార్మిక, కర్షక హక్కుల కోసం పోరాడటమే కాకుండా, పశ్చిమ బెంగాల్, కేరళ, త్రిపుర వంటి రాష్ట్రాల్లో సుదీర్ఘకాలం పాలన సాగించాయి. అయితే, మారుతున్న ప్రపంచీకరణ మరియు దేశీయ రాజకీయ సమీకరణాల నేపథ్యంలో వామపక్షాల ప్రభావం తగ్గుతూ వస్తోంది. మళ్ళీ అధికారంలోకి రావాలంటే వారు తమ సిద్ధాంతాలను వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవాల్సిన అవసరం ఉంది.



**1. ప్రస్తుత స్థితి - విశ్లేషణ**

వామపక్షాలు ప్రస్తుతం కేరళకు మాత్రమే పరిమితమయ్యాయి. పశ్చిమ బెంగాల్, త్రిపుర వంటి కోటలను కోల్పోవడం వెనుక ఉన్న కారణాలను విశ్లేషించడం మొదటి మెట్టు.

**సంస్థాగత బలహీనత :** క్షేత్రస్థాయిలో యువతను ఆకర్షించడంలో వైఫల్యం.

జనంసాక్షి

**మతపరమైన రాజకీయాల ప్రభావం :** దేశంలో పెరుగుతున్న మతతత్వ రాజకీయాలు వామపక్షాల 'వర్గ పోరాటం' సిద్ధాంతాన్ని దెబ్బతీశాయి. రాం మనోహర్ లోహియా సోషలిస్టు పార్టీ 60 శాతం బహుజనులకు పార్టీ లో, ఎన్నికలలో అవకాశాలు ఇవ్వాలని ఖచ్చితంగా ఆచరించారు. తద్వారా ఉత్తరాది లో 1967 నుండి బహుజన వర్గాలు అధికారం లోకి వచ్చారు. వామ పక్షాల్లో అగ్రకులాల ఆధిపత్యం ఉండడం వల్ల , పెటీ బూర్జువా నాయకత్వమే. కార్మిక వర్గం పేరిట కొనసాగుతూ సామాజిక వాస్తవికతను వదిలేసి కులాన్ని, దాని తాలూకు డైనమిక్స్ ను గుర్తించ నిరాకరించారు. రాం మనోహర్ లోహియా సోషలిస్టు పార్టీ కులసమస్యను గుర్తించి 60 శాతం పైగా అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల 1967 నుండి ఉత్తరాదిలో అధికారంలో కి వస్తున్నారు.

2. వామ పక్షాలు అధికారంలోకి రావడానికి 10 కీలక సూచనలు

i. సిద్ధాంతాల పునరాలోచన. మార్క్స్ అనంతరం ఇండియన్ సోషలిజం , బహుళ పార్టీ వ్యవస్థ లో ఓటుతో అధికారం లోకి రావడం అవేవి ముందుకు వచ్చాయి. బుద్ధిజం, పూలే, అంబేద్కరిజం ఎదిగాయి. సుస్థిర పడ్డాయి. బలమైన ఓటు బ్యాంక్ గా మారాయి.

కార్ల్ మార్క్స్ సిద్ధాంతాలు 19వ శతాబ్ది కి సంబంధించినవి. , వాటిని 21వ శతాబ్దపు భారతదేశానికి అన్వయించాలి. మార్చుకోవాలి. కేవలం పారిశ్రామిక కార్మికులనే కాకుండా, ఐటి రంగం, గిగ్ ఎకానమీ (డెలివరీ బాయ్స్, ఫ్రీలాన్సర్లు) బీసీలు, వంటి సామాజిక వర్గాల సమస్యలను అజెండాలోకి తీసుకోవాలి.

ii. యువత, విద్యార్థుల భాగస్వామ్యం

నేటి యువత సాంకేతికత, ఉపాధి అవకాశాలను కోరుకుంటోంది. కేవలం గతాన్ని కాకుండా, డిజిటల్ ఎకానమీలో సోషలిజం ఎలా సాధ్యమో యువతకు వివరించాలి. సోషల్ మీడియా వేదికలను సమర్థవంతంగా వాడుకోవాలి. ట్రేడ్ యూనియన్ నాయకులను , బీసీ, ఎస్సీలను, మహిళల ను ఎన్నికల్లో నిలబెట్టాలి. ఆ శ్రేణులను రాజకీయాల్లోకి తేవాలి.

iii. దళిత, బహుజన, గిరిజన ఐక్యత

భారతదేశంలో వర్గంతో పాటు కులం ఒక కఠిన వాస్తవం. అంబేద్కరిజం మరియు మార్క్సిజం మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి, సామాజిక న్యాయం కోసం ఉమ్మడి పోరాటాలు చేయాలి.

iv. వ్యవసాయ సంక్షోభం - గ్రామీణ ఓటు బ్యాంక్

దేశంలో 60% జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. కనీస మద్దతు ధర (ఎంఎస్పీ), రుణ విముక్తి వంటి అంశాలపై నిరంతరం ఉద్యమించడం ద్వారా గ్రామీణ ప్రజలకు దగ్గరవ్వాలి.

v. ప్రాంతీయ పార్టీలతో పొత్తులు

ఒంటరి పోరాటం కంటే, భావజాలం కలిసే ప్రాంతీయ పార్టీలతో (ఉదాహరణకు: తమిళనాడులో డిఎంకేతో ఉన్నట్లు) వ్యూహాత్మక కూటములను ఏర్పాటు చేసుకోవాలి. ఇది ఓట్ల చీలికను నివారిస్తుంది.

vi. కేరళ నమూనా ప్రచారం

విద్య, ఆరోగ్యం, సామాజిక భద్రతలో కేరళ సాధించిన విజయాలను దేశవ్యాప్తంగా ప్రచారం చేయాలి. "అభివృద్ధి అంటే కేవలం భవనాలు కాదు, ప్రజల జీవన ప్రమాణాలు" అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

vii. మతతత్వానికి వ్యతిరేకంగా లౌకికవాదం

దేశ ఐక్యతను దెబ్బతీసే శక్తులకు వ్యతిరేకంగా వామపక్షాలు బలమైన గొంతుకగా మారాలి. రాజ్యాంగ విలువల పరిరక్షణే ప్రధాన అజెండాగా ఉండాలి.

viii. పర్యావరణ రాజకీయాలు

నేడు వాతావరణ మార్పులు పేదలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పర్యావరణ హితమైన అభివృద్ధిని ప్రోత్సహించడం ద్వారా మేధావులను, పర్యావరణ ప్రేమికులను ఆకర్షించవచ్చు.

ix. మహిళా సాధికారత

పార్టీ నాయకత్వంలో, నిర్ణయాధికారాల్లో మహిళలకు 33% కంటే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. మహిళా భద్రత, సమాన వేతనం వంటి అంశాలపై రాజీలేని పోరాటం చేయాలి.

x. మధ్యతరగతి వర్గాలను చేరుకోవడం

వామపక్షాలు అంటే కేవలం పేదల పార్టీ అనే ముద్రను మార్చుకోవాలి. మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న ద్రవ్యోల్బణం, విద్య, వైద్య ఖర్చుల భారంపై పరిష్కారాలను చూపాలి.

భారతదేశం వంటి వైవిధ్యభరితమైన దేశంలో వామపక్షాల ఉనికి ప్రజాస్వామ్యానికి చాలా అవసరం. వారు కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, ప్రజల నమ్మకాన్ని గెలుచుకునే ప్రత్యామ్నాయ పాలనా నమూనాను చూపించాలి. బహుజన సాధికారత కోసం, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు ప్రధాన ఎజెండా ఉండాలి. పార్టీ లో, ఎన్నికల్లో టికెట్లు ఇవ్వడం లో బహుజనులకు 60 శాతం రిజర్వేషన్ కల్పించాలి ప్రజల ప్రాథమిక అవసరాలైన కూడు, గూడు, గుడ్డతో పాటు స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడినప్పుడే వామపక్షాలు మళ్ళీ అధికారంలోకి రావడం సాధ్యమవుతుంది. పాఠ్య ప్రణాళికలో భాగంగా, కుల సమస్యను పరిష్కరిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ (బహుజన) వర్గాలను ఓటు బ్యాంకుగా ఆకర్షించడానికి మరియు వారిలో నాయకత్వాన్ని పెంపొందించడానికి అవసరమైన వ్యూహాలు ఇక్కడ ఉన్నాయి:

**1. బహుజన వర్గాలను ఆకర్షించే కార్యక్రమాలు**

**కులగణన కోసం పోరాటం:** జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు మరియు ఇతర సంక్షేమ ఫలాలను అందించడానికి కులగణనను ప్రధాన అజెండాగా మార్చుకోవాలి. దీనివల్ల ప్రతి కులం యొక్క వాస్తవిక స్థితిగతులు తెలుస్తాయి.

**కుల వృత్తుల ఆధునీకరణ :** బీసీ కులవృత్తులు, చేతివృత్తుల వారికి పనిముట్లు, ముడిసరుకు కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలి.

**విద్య, ఫీజు రీయింబర్స్‌మెంట్ :** బహుజన విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల మరియు స్కాలర్‌షిప్‌ల పెంపుపై నిరంతరం ఉద్యమించాలి.

**ప్రజాస్వామ్య రిజర్వేషన్లు :** చట్టసభలలో బీసీలకు 40-50 శాతం, బీసీ మహిళలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌ను బలంగా వినిపించాలి.

**సామాజిక భద్రత :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడటం, వారి రక్షణకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయాలి.

**2. బహుజన నాయకత్వాన్ని పెంపొందించే కృషి**

పార్టీ పదవుల్లో ప్రాతినిధ్యం: కేవలం ఓటు బ్యాంకుగానే కాకుండా, పార్టీలోని కీలక నిర్ణయాధికార పదవుల్లో (ఉదా: ప్రెసిడెంట్, కోఆర్డినేటర్) బహుజనులకు అవకాశం ఇవ్వాలి.

యువ నాయకత్వ శిక్షణ: యూనివర్సిటీ స్థాయి నుండి బహుజన విద్యార్థి సంఘాలను (ఉదా: BAPSA వంటివి) ప్రోత్సహించి, వారిని భవిష్యత్తు రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దాలి. ప్రాంతీయ మరియు ఉప-కులాల గుర్తింపు: పెద్ద కులాలకే కాకుండా, వెనుకబడిన ఉప-కులాల నాయకులను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలి.

**తత్వవేత్తల స్ఫూర్తి :** జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలను పార్టీ సిద్ధాంతాలలో విలీనం చేసి, ఆ విలువలతో నాయకులను తయారు చేయాలి.

**రాజకీయ శిక్షణా శిబిరాలు :** బహుజన వర్గాల కోసం ప్రత్యేక రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించి, చట్టాలు, రాజ్యాంగం, పరిపాలనపై అవగాహన కల్పించాలి.

**3. కుల సమస్య పరిష్కారానికి వ్యూహాలు**

**వర్గ, కుల పోరాటాల కలయిక :** కేవలం ఆర్థిక అసమానతలనే కాకుండా, సామాజిక వివక్షను కూడా ప్రధాన సమస్యగా గుర్తించి పోరాడాలి. లౌకిక, ప్రజాస్వామ్య కూటములు: భావజాలం కలిసే ఇతర ప్రాంతీయ పార్టీలతో కలిసి పనిచేస్తూ బహుజన ఓట్లు చీలిపోకుండా చూడాలి.

**స్థానిక సమస్యల పరిష్కారం:** భూ సమస్యలు, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనలో బహుజన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇస్తూ వారి నమ్మకాన్ని గెలుచుకోవాలి.



**బిఎస్ రాములు**
**సామాజిక తత్వవేత్త**
**ఫోన్: 8331966987**

# కేంద్ర ఆధిపత్యం ప్రాంతీయ పార్టీల మౌనం

## సమాఖ్య స్ఫూర్తికి విఘాతం!

భారత రాజ్యాంగం నిర్మాణం సమాఖ్య స్ఫూర్తిపై ఆధారపడి ఉంది. కేంద్ర, రాష్ట్రాలు పరస్పరం గౌరవంతో, బాధ్యతతో వ్యవహరించాల్సిన వ్యవస్థ ఇది. అయితే, ఇటీవలి కాలంలో కేంద్రాధిపత్యం పెరుగుతున్నదన్న విమర్శల మధ్య మరో ముఖ్య అంశం చర్చకు వస్తోంది. అదే ప్రాంతీయ పార్టీల ద్వంద వైఖరి. బయటకు కేంద్రాన్ని విమర్శిస్తూ, లోపల పార్లమెంట్లో కీలక బిల్లులకు మద్దతు తెలపడం వంటి ధోరణి గత దశాబ్దంలో అనేకసార్లు కనిపించింది.

2019లో పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) ఆమోదం సమయంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. అనేక ప్రాంతీయ పార్టీలు ప్రజల ముందుకు వచ్చి ఈ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. అయితే, పార్లమెంటులో ఆ బిల్లు ఆమోదం పొందే సమయంలో కొన్ని ప్రాంతీయ పార్టీలు ప్రత్యక్షంగా మద్దతు ఇవ్వడం, లేదా బలమైన వ్యతిరేకత చూపకపోవడాన్ని చూశాం. ఈ వ్యత్యాసం ప్రజల్లో అనుమానాలను కలిగించింది. అలాగే 2020లో తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాల సందర్భంలో కూడా ఇదే ధోరణి కనిపించింది. రైతు సంఘాలు దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించగా, పలు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు రైతుల పక్షాన నిలబడినట్లు ప్రకటించాయి. కానీ పార్లమెంటులో బిల్లులు ఆమోదం పొందే సమయంలో కొన్ని పార్టీలు గైర్హాజరు కావడం, లేదా తటస్థంగా వ్యవహరించడం విమర్శలకు దారితీసింది.

జీఎస్టీ అమలు సమయంలో కూడా ఇలాంటి పరిస్థితి కనిపించింది. రాష్ట్రాల ఆర్థిక స్వయం ప్రతిపత్తిపై ప్రభావం ఉంటుందని కొన్ని పార్టీలు బహిరంగా విమర్శించాయి. కానీ చివరకు ఆ బిల్లుకు మద్దతు ఇచ్చి ఆమోదానికి సహకరించాయి. ఇది "సిద్ధాంతం ఒకటి ఆచరణలో మరొకటి" అనే భావనను బలపరిచింది. ఇక కార్మిక సంస్కరణల బిల్లులు విషయంలో కూడా ఇదే విధమైన దృశ్యం కనబడింది. కార్మిక హక్కులపై ప్రభావం ఉంటుందని బయట విమర్శించిన పార్టీలు, పార్లమెంటులో మాత్రం బలమైన ప్రతిఘటన చూపలేకపోయాయి. కొన్ని సందర్భాల్లో ప్రత్యక్ష మద్దతు కూడా లభించింది. ఈ ఉదాహరణలు ఒక పెద్ద ప్రశ్నను లేవనెత్తుతున్నాయి.. ఇది రాజకీయ వ్యూహమా? లేక పరిస్థితులకు అనుగుణంగా తీసుకున్న తాత్కాలిక నిర్ణయమా? అయితే, కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తేనే రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు సులభంగా లభిస్తాయని ప్రాంతీయ పార్టీలు తరచుగా ఈ వాదనను ముందుకు తెస్తున్నాయి. ఇది కొంతవరకు వాస్తవం కావచ్చు. కానీ అదే సమయంలో ఈ ధోరణి రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని బలహీనపరుస్తోంది. కేంద్రంలో బలమైన రాజకీయ శక్తి ఉండటం కూడా ఈ పరిణామానికి దోహదం చేస్తోంది. ఒకే పార్టీ ఆధిపత్యం పెరిగినప్పుడు, ప్రాంతీయ పార్టీలపై ఒత్తిడి పెరగడం సహజం. ఈ నేపథ్యంలో వారు రాజకీయంగా సర్దుబాటు మార్గాన్ని ఎంచుకోవడం కనిపిస్తోంది. కానీ దీని వల్ల ప్రజాస్వామ్యంలో పారదర్శకత దెబ్బతింటోంది. ప్రజలు ఒక పార్టీని, దాని వైఖరి, సిద్ధాంతం ఆధారంగా నమ్ముతారు. కానీ బయట ఒకటి, లోపల మరొకటి అనే విధంగా వ్యవహరిస్తే ప్రజల్లో ఆ విశ్వాసం క్రమంగా క్షీణిస్తుంది. ఇది కేవలం రాజకీయ పార్టీలకే కాదు.. మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదకరం. సమాఖ్య స్ఫూర్తి బలంగా నిలవాలంటే రాష్ట్రాలు తమ హక్కులను గట్టిగా వినిపించాలి. అవసరమైనప్పుడు కేంద్రాన్ని ప్రశ్నించాలి. అదే సమయంలో కేంద్రం కూడా రాష్ట్రాలను భాగస్వాములుగా గౌరవించాలి. కానీ సమతుల్యత కోల్పోయి.. ఒకవైపు కేంద్రాధిపత్యం, మరోవైపు రాష్ట్రాల మౌనం వల్ల వ్యవస్థ మరింత బలహీనపడుతుంది. మొత్తానికి.. ప్రాంతీయ పార్టీలకు ఇది ఒక కీలక పరీక్ష. వారు ప్రజల ముందూ, పార్లమెంట్లోనూ ఒకే వైఖరిని ప్రదర్శిస్తారా? సిద్ధాంతపరమైన స్థిరత్వాన్ని కాపాడుకుంటారా? అన్నదే వారి విశ్వసనీయతను నిర్ణయిస్తుంది. మాటల్లో వ్యతిరేకత, చర్యల్లో మద్దతు.. ఇది తాత్కాలిక రాజకీయ లాభం కావచ్చు, కానీ దీర్ఘకాలంలో ప్రజాస్వామ్యానికి తీరని నష్టమే."

**మేకల క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి**
**తెలంగాణ జర్నలిస్టుల ఫోరం**
**సెల్ : 9948556978**

## గబ్బిలాల పేటలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు



**జవహర్‌నగర్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** గబ్బిలాల పేటలోని ప్రేయర్ పవర్ చర్చి లో గుడ్ ఫ్రైడే వేడుకలను పాస్టర్ గోలకొండ సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు ప్రభువు సిలువపై చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం విశ్వాసులు పాల్గొన్న సిలువ ర్యాలీ నిర్వహించడం జరిగింది. సంఘ యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక నాటక ప్రదర్శనలు చేసి సందేశాత్మకంగా కార్యక్రమాన్ని అలరించారు. ఈ సందర్భంగా పాస్టర్ గోలకొండ సురేష్ మాట్లాడుతూ, యేసుక్రీస్తు మానవాళి పాప విమోచన కోసం తన ప్రాణాన్ని అర్పించిన రోజు గుడ్ ఫ్రైడే అని తెలిపారు. ప్రేమ, క్షమ, త్యాగం అనే విలువలను క్రీస్తు తన జీవితంతో మనకు చూపించాడని అన్నారు. ప్రతి ఒక్కరూ ద్వేషం, హింసలను విడిచిపెట్టి స్నేహభావంతో, సహనంతో జీవించాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు క్రైస్తవ బోధనలు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శాగ వెంకటేశ్, కొన్నే శ్రీనివాస్ పాల్గొని విశ్వాసులతో కలిసి ప్రార్థనలు చేశారు.స్థానికులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే



**హయత్‌నగర్, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** భూమి, భుక్తి, వెట్టి చాకిరి నిర్మూలన కోసం అణగారిన ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన అగ్నికణిక, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని, జయంతి సందర్భంగా మహనీయుడిని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తన త్యాగంతో తెలంగాణ ప్రజల్లో తిరుగుబాటు జ్యోతి రగిలించి, దోపిడీ పాలనకు వ్యతిరేకంగా పోరాడే ధైర్యాన్ని నూరిపోశారు. ఆయన చూపించిన మార్గం, పోరాట స్ఫూర్తి నేటికీ ప్రతి ఒక్కరికి ఆదర్శం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, బీసీ సంఘం నాయకులు, విగ్రహావిష్కరణ నిర్వహణ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఆత్మ గర్జన సభను జయప్రదం చేయండి



**హయత్ నగర్, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** బీసీ రాజ్యాధికార వేదిక అధ్యక్షుడు ఐతగోని రాఘవేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఎల్బీనగర్ పరిధి లోని చింతలకుంట ప్రళవి గార్డెన్స్ లో బీసీ ఆత్మ గర్జన సభ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రళవి గార్డెన్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ బిసి రాజ్యాధికారమే ధ్యేయంగా ఈ సభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సుమారు 8 దశాబ్దాలుగా బీసీలు రిజర్వేషన్ కోసం, సబ్ ప్లాన్ కోసం, కార్పొరేషన్ల కోసం విధుల కోసం రోడ్లెక్కిన సమస్యలు పరిష్కారం కాలేదు. ఇకపై పొలిటికల్ పవర్ కోసం బిసి రాజ్యాధికార వేదిక పనిచేస్తుందని, బీసీలకు రాజకీయ అధికారం రావాలనే ఉద్దేశంతో శనివారం చింతలకుంట ప్రళవి గార్డెన్స్ లో బీసీ ఆత్మ గౌరవ సభ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సభలో బిసి యువత, మహిళలు, మేధావులు, కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, ఎర్రమాద వెంకన్న నేత, బీసీ రాష్ట్ర నాయకులు కే వి గౌడ్, గజ్జె శ్రీనివాస్ గౌడ్, డా. కాసోజు విద్యారాని, బూతే దేవన్న, కేతావత్ రాజు, మారుపంగ వెంకన్న, సుర్వి రమేష్ గౌడ్, సుర్వి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి (దక్షిణ)గా అదనపు బాధ్యతలు చేపట్టిన అజయ్ శర్మ..

- రాష్ట్ర అధికారులతో భేటీ..



**గోదావరిఖని, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** ఎన్టిపిసి దక్షిణ ప్రాంతంలో ఒక ముఖ్యమైన నాయకత్వ పరిణామం చోటుచేసుకుంది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇంజనీరింగ్, క్వాలిటీ అండ్ ఇన్‌స్పెక్షన్) అజయ్ శర్మ తక్షణమే రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (దక్షిణ)గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఎన్టిపిసిలో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న అనుభవజ్ఞుడైన శర్మ, 1989లో ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం నుండి మెకానికల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రులై, ఫైనాన్స్‌లో ఎంబీఏ చేసిన ఆయన, ఎన్టిపిసి ఓ ఎస్ బాయిలర్ హెడ్‌గా దాద్రి, సి సి-ఈ సి ఓతో సహా పలు ప్రధాన ఎన్ టి పి సి స్టేషన్లలో ఆపరేషన్స్, మెయింటెనెన్స్, ప్రాజెక్ట్ లీడర్‌షిప్‌లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇటీవల ఆయన కహల్‌గావ్‌లో హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్‌గా పనిచేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం, శర్మ తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఇంధన శాఖ) అయిన నవీన్ మిట్టల్ ను కలిశారు. ఈ సందర్భంగా ఫ్లెక్సిబుల్ ఆపరేషన్, బాయిలర్ ట్యూబ్ వైఫల్యాలకు సంబంధించిన సాంకేతిక సమస్యలను పరిష్కరించడంలో ఎన్ టి పి సి పూర్తి మద్దతు, సహకారం అందిస్తుందని శర్మ హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలోని కీలక భాగస్వాములతో తన ప్రాథమిక సంప్రదింపులలో భాగంగా, ఆయన అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (పర్సనల్) అయిన దేవేంద్ర సింగ్ చౌహాన్, ఆర్‌ఆర్‌ను కూడా కలిశారు. శర్మ తన బలమైన సాంకేతిక నైపుణ్యం, నాయకత్వ సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందినవారు. ఆయన నియామకం దక్షిణ ప్రాంతంలో ఎన్‌టిపిసి యొక్క కార్యాచరణ పనితీరును మరియు భాగస్వాముల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.

# గాడి తప్పిన విద్యా వ్యవస్థ

- ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు...
- తప్పు చేసిన వారిపై చర్యలు లేవు
- గుత్తేదారులుగా... మారిన అధికారులు
- కొల్చారం మండల వనరుల కేంద్రం మరమ్మత్తు పనుల్లో మాయాజాలం
- సివిల్ వర్క్ ల కోసం ఉపాధ్యాయుడి డిప్యూటేషన్

**యధా రాజా... తధా ప్రజా... ఉన్నతాధికారులు చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేస్తే అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయి. కానీ మెదక్ జిల్లాలో తప్పు చేసిన వారిని వెనుకేసుకొస్తున్న ఉన్నతాధికారి తీరుతో జిల్లాలో విద్యా వ్యవస్థ గాడి తప్పుతుంది... జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడి ఒకచోట ఉపాధ్యాయులు పాఠశాలలకు ఎగనామం పెట్టి కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తి సివిల్ వర్క్స్ చేయిస్తుండగా, మరోచోట ఉపాధ్యాయులే విద్యార్థులను మాస్ కాఫీయింగ్ కు ప్రోత్సహిస్తున్నారు. మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారుల పనితీరుపై జనం సాక్షి ప్రత్యేక కథనం...**



మెదక్ జిల్లా బ్యూరో/ కొల్చారం/ కౌడిపల్లి, ఏప్రిల్ 3 (జనం సాక్షి) : జిల్లాలోని కొల్చారం మండల వనరుల కేంద్రం మరమ్మతు పనులను అధికారులే బినామీ పేర్లతో గుత్తేదారులుగా మారారు... ఇంకేముంది కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు కూలీలుగా... వీరికి సూపర్వైజర్‌గా ఆరు నెలల్లో పదవీ విరమణ పొందే ఒక ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు వ్యవహరిస్తున్నారు. మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం లోని మండల వనరుల కేంద్రం మరమ్మత్తుల కోసం మండల పరిషత్ కార్యాలయం నుండి 15 వ ఫైనాన్స్ రూ.2 లక్షలు నిధులు కేటాయించారు. ఈ నిధులను మండల ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా విద్యాధికారి బినామీగా ఉన్న ఒక వ్యక్తి పేర హ్యాబిటేషన్ ఇచ్చారు. సదరు గుత్తేదారు ఎక్కడ కూడా పనులు జరుగుతున్న చోట కనిపించిన దాఖలాలు లేవు. మండల వనరుల కేంద్రంలో పనిచేస్తున్న సిఆర్పిలే కూలీలుగా మారారు. రంగంపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశంను ఎలాంటి ఉత్తర్వులు లేకుండా నోటి మాట ద్వారా డిప్యూటేషన్ పై మండల వనరుల కేంద్రంలో జరుగుతున్న మరమ్మత్తు పనులు ఆజమాయిషికి నియమించారు. దీంతో అతను 15 రోజులుగా పాఠశాలకు వెళ్లకుండా మండల వనరుల కేంద్రంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను పర్యవేక్షిస్తున్నారు. మండల వనరుల కేంద్రంలోని సీఆర్పీలు ఇటుకలు మోయడం సిమెంటు కలపడం నీరు పట్టడం లాంటి పనులు చేస్తున్నారు. ఉద్యోగులను కూలీలుగా మార్చిన మండల కాంప్లెక్స్ లోని ఇతర ఉన్నతాధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

**మరమత్ పనులకు ఉపాధ్యాయుల నుంచి డబ్బులు వసూల్**

మరమ్మతుల కోసం కోసం మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయుల వద్ద నుండి సిమెంట్ బస్తాలు, కంకర, ఇసుక కోసం డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మండలంలోని ఒక సీనియర్ ప్రధానోపాధ్యాయునికి అతని పనితీరుపై షోకాజ్ నోటీసులు జారీ చేసి సిమెంటు బస్తాలు ఇచ్చేలా చూడడంతో పాటు రాంపూర్‌కు చెందిన ఒక ఉపాధ్యాయుని ద్వారా కంకర, డస్ట్ తెప్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంలో ఎవరైనా ఉపాధ్యాయులు ఉద్యోగులు అడ్డు చెపితే వారిని రకరకాలుగా ఒక అధికారి వేధిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**అనుమతులు తీసుకున్న ఇసుక మాయం**

సాధారణంగా ప్రభుత్వ పరంగా జరిగే మరమత్తు పనుల కోసం ఇసుక కోసం సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు తాసిల్దార్ కు నివేదిక ఇస్తారు. వారి నివేదిక ఆధారంగా తహసిల్దార్ ఇసుక రవాణాకు అనుమతులు ఇస్తారు. కానీ ఇక్కడ నేరుగా మండల విద్యాధికారి ఇసుక రవాణా కోసం దరఖాస్తు చేశారు. అట్టి ఇసుక మండల వనరుల కేంద్రానికి రాకుండానే మాయమైనట్లు తెలిసింది.

**కూలీ పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు**

ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహించాల్సిన ప్రధానోపాధ్యాయుడు మండల వనరుల కేంద్రంలో కూలి పనులు చేస్తుండడం గురువారం కొల్చారం మండల కేంద్రంలో చర్చనీయాంశమైంది. రంగంపేట ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న వెంకటేశం గత కొన్ని రోజులుగా మండల వనరుల కేంద్రంలో జరుగుతున్న సివిల్ పనుల్లో పాల్గొంటున్నట్లు తెలిసింది. కాలువలు తవ్వడం, సిమెంట్ కలపడం, పనులను పర్యవేక్షించడం వంటి పనులు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు బోధన చేయాల్సిన ఉపాధ్యాయుడు ఇలా కూలి పనుల్లో కనిపించడంతో ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలకు




వచ్చిన ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల విధులను పక్కనపెట్టి సివిల్ పనులు చేయిస్తున్న వారిపై, అలాగే సంబంధిత ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**పట్టుబడిన ఉపాధ్యాయులపై చర్యలేవి..?**

ఇటీవల పోతంశెట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పరీక్ష రోజు వివిధ పాఠశాలలకు చెందిన హిందీ ఉపాధ్యాయులు మాస్ కాపీయింగ్ కోసం సమాధానాలు రాస్తూ విలేకరులకు పట్టుబడినా ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**కౌడిపల్లి గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల తొలగింపు**

జిల్లాలోని కౌడిపల్లి గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల పదో తరగతి విద్యా ర్థులు స్థానిక బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లోని పరీక్ష కేంద్రాల్లో వార్షిక పరీక్షలు రాస్తున్నారు. ఈ నెల 14వ తేదీన జరిగిన తెలుగు పరీక్షకు సంబంధించి గురు కుల పాఠశాల టీజీటీ సైన్స్ ఉపాధ్యాయుడు ఎస్. ఉపేందర్, తాత్కాలిక ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సీహెచ్. రమేశ్, ఆర్.రవి, ఫిజికల్ డైరెక్టర్ కె. రామకృష్ణలు రహ స్యంగా కొన్ని ప్రశ్నలను సెల్‌ఫోన్ల ద్వారా బయటకు తెప్పించారు. వాటికి సమాధానాలు రూపొందించి ఫోన్ల ద్వారా చేరవేశారు. దీనిపై అదే రోజు జిల్లా కేంద్రానికి ఫిర్యాదు వెళ్లడంతో విచారణ నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి విజయ గురుకుల పాఠశాలను సందర్శించి సీసీ ఫుటేజీని పరిశీలించారు. తాత్కాలిక టీచర్లు రమేశ్, రామకృష్ణల ఫోన్ల నుంచి ఆ సమాధానాలు వెళ్లి నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 22న గురుకులాల ప్రాంతీయ సమన్వయకర్త (ఆర్సీవో) గంగా రామ్ నాయక్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఉపేంద రాన్ను హైదరాబాద్కు సరెండర్ చేయగా.. రమేశ్, రవి, రామకృష్ణలను విధుల నుంచి తొలగించారు. పోతంశెట్టిపల్లి పాఠశాలలో మాస్ కాపీయింగ్ ను ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలను... మరియు కాంట్రాక్టర్ అవతారం ఎత్తిన ఉపాధ్యాయుని పై చర్యల గురించి జిల్లా విద్యాధికారి విజయను వివరణ కోరగా, పూర్తి వివరాలు తెలుసుకుని సంబందీకులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**శామీర్‌పేట్, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీలో నూతన నియామకాలు నియమించారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా వేముల మహేష్ గౌడ్ ,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులుగా ఇటిక్యాల కృష్ణ రెడ్డి, ఏనుగు జితేందర్ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా ఉదండపురం సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోట కూర వజ్రెష్ యాదవ్ ,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ,టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లను మర్యాద పూర్వకంగా కలిసి జిల్లా కాంగ్రెస్ కమిటీలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా నియమితులైన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి అభి నందనలు తెలిపారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయ్యాలని నాయకులు పిలుపునిచ్చారు.అదేవిధంగా జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీలో నియమితులైన పలువురిని శాలువాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి ,సాయిపెట్ శ్రీనివాస్,తుంగతుర్తి రవి ,బొమ్మక్ శ్రీనివాస్ ,సంతోష్ గౌడ్ ,రామస్వామి ముదిరాజ్ ,అలియా బాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్ ,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎస్టి సెల్ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తుంకి బిక్షపతి ,శివ శంకర్, నాయకులు బత్తుల రాజు గౌడ్ ,బద్రి హేమంత్ కుమార్ ,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 10న ఖాళీగా ఉన్న వాణిజ్య దుకాణాలకు వేలం

- జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ సురేందర్ ప్రకటన



**శంకర్‌పల్లి, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శంకర్పల్లి మండలంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలలో ఖాళీగా ఉన్న వాణిజ్య దుకాణాలకు బహిరంగ వేలం తేదీ 10-04-2026 ఉదయం 9:30 నుండి 11 గంటల వరకు చేవెళ్ల ఆర్డిఓ కార్యాలయం నందు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.మొత్తం దుకాణాలు 79 వీటి యొక్క విస్తీర్ణం 60 చ . అ నుండి 180 చ.అ ఉండగా ఇందుకుగాను ప్రభుత్వము కనీస ధర చ.అ 2200 / రూపాయలు ప్రభుత్వం నిర్ణయించగా వేలం పాటలో పాల్గొనేవారు ఏదేని ప్రభుత్వ రంగ బ్యాంకులో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పేరు మీదుగా 36,000 / రూపాయలు చలానా తీయాల్సి ఉంటుంది. ఏమైనా సందేహాలు ఉంటే గృహ నిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్ ఫోన్ నెంబర్స్ 9063191168,8712032727 లేదా చేవెళ్ల ఆర్డీవో 8008013151 సంప్రదించగలరని తెలియజేశారు.

# ఉప్పల్ కారిడార్ పేరుపై రాజకీయ రగడ

- బీజేపీ దిష్టిబొమ్మ దహనం, బీఆర్ఎస్ కౌంటర్

**ఉప్పల్, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పేరుపై రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బీజేపీ నాయకులు రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ సమీపంలో దిష్టిబొమ్మ దహనం చేశారు.రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప్పల్--నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి తమ నాయకుడు ప్రభాకర్ కృషే ప్రధాన కారణమని పేర్కొన్నారు. ప్రజలకు డబ్బు పంచి గెలిచిన విజయం నిజమైన గెలుపు కాదని విమర్శిస్తూ, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ విసిరారు. చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.అలాగే, ఈ కారిడార్‌కు సంబంధం లేని వ్యక్తుల పేర్లు పెట్టడాన్ని ఖండిస్తూ, భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇక ఇదే అంశంపై బీఆర్ఎస్ నేతలు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పందిస్తూ - ఇది కేవలం పేరు వివాదం కాదని, ప్రజల భావోద్వేగాలతో రాజకీయాలు చేయడం సరికాదని అన్నారు. దివంగత నేత బండారి రాజిరెడ్డి సేవలను గుర్తిస్తూ ఆయన పేరును ఎలివేటెడ్ కారిడార్‌కు పెట్టడం సముచితమని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా, టీటీడీ బోర్డు సభ్యుడిగా ఆయన చేసిన సేవలను స్మరించారు.ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. వాజపేయి వంటి జాతీయ నాయకుడి పేరును జాతీయ రహదారులకు పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎప్పుడూ అక్రమాలకు పాల్పడలేదని, నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని స్పష్టం చేశారు. కాప్రా ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన సందర్భంగా సుమారు 150 కోట్ల రూపాయల సీఆర్ఎంపీ నిధులతో రోడ్ల అభివృద్ధి పనులు



మంజూరు చేసినట్లు వెల్లడించారు.“అభివృద్ధికి రాజకీయ రంగు వేయొద్దు... ప్రజల భావోద్వేగాలతో ఆటలాడొద్దు” అంటూ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. ప్రజల కోసం పనిచేయడమే తమ ధ్యేయమని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కొనసాగిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ భూముల కబ్జాపై ఎమ్మెల్యే మౌనం ఎందుకు..?

- మౌనంగా ఉంటే అవినీతిని పరోక్షంగా ఒప్పుకున్నట్లే ..
- సర్వే నెంబర్ 181లో సుమారు 7 ఎకరాల 7 గుంటలు కబ్జా
- ఎమ్మెల్యే భార్య పేరున రిజిస్ట్రేషన్ చేసి విక్రయించారు
- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్
- కందకం స్థలంలో ఇండ్లు నిర్మించలేదా...
- అధికారులను అడ్డుపెట్టుకొని కబ్జాలకు పాల్పడింది నిజం కాదా
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ఆరోపణ



**సదాశివపేట, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** ప్రభుత్వ భూముల కబ్జాపై స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మౌనం వీడి సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తూ ఆయన మౌనం వీడి చేసిన కబ్జాలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.గతంలో తాను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌పై లేవనెత్తిన ప్రశ్నలకు ఇప్పటివరకు సమాధానం రాకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రజా ప్రతినిధి అయిన ఎమ్మెల్యేపై వచ్చిన ఆరోపణలకు స్పందించకపోవడం అంటే అవినీతిని పరోక్షంగా ఒప్పుకున్నట్లే అని వ్యాఖ్యానించారు. సదాశివపేట పట్టణ పరిధిలోని సీలింగ్ భూములకు సంబంధించిన సర్వే నెంబర్ 181లో సుమారు 7 ఎకరాల 7 గుంట భూమిని తన భార్య చింతా అరుణ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి విక్రయించారని ఆరోపించారు. అదేవిధంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, ఎమ్మెల్యే సోదరుడు చింత గోపాల్ ప్రభుత్వానికి సంబంధించిన కందకం స్థలంలో ఇండ్ల నిర్మాణం చేపట్టడం, గురునగర్ కాలనీలో మాస్టర్ మైండ్ పేరుతో నిర్మించిన భవనంలో నిబంధనలు ఉల్లంఘించి సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేయడం వంటి అంశాలను ప్రస్తావించారు.
ఈ నిర్మాణాల్లో మూడు వైపులా రహదారులు ఉన్నప్పటికీ, వాటిని ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టింది మీరు కాదా అని ప్రశ్నించారు. అధికారులను భయపెట్టి మభ్యపెట్టి ఈ పనులు జరిపించుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే తన సోదరుడు కావడంతో అధికార యంత్రాంగం కూడా సహకరించిందని విమర్శించారు. అదనంగా, టీఎన్‌జీవో భవన్‌ను లీజుకు తీసుకుని దానిపై నిర్మాణం చేసి, కింద కమర్షియల్ షాపులు విక్రయించి సంవత్సరాలుగా పన్నులు చెల్లించకుండా అద్దెలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇది ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే చర్య కాదా అని ప్రశ్నించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అధికారులను బెదిరించి కబ్జాలకు పాల్పడింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే పలుమార్లు ఎమ్మెల్యేను వివరణ కోరినప్పటికీ స్పందించలేదని, ఇప్పటికైనా ప్రజల ముందు నిజాలు చెప్పాలని మునిపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులుగా పారదర్శకంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదు అంటూ ప్రజలను మభ్య పెట్టడం మానుకోవాలని, స్థానిక ప్రజాప్రతినిధిగా పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి, కౌన్సిలర్ లు కొవ్వూరి శంకర్ గౌడ్, షాజీ , వాజీద్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు,నాయకులు గూడు రవి,విష్ణువర్ధన్ రెడ్డి, బిట్ల ప్రేమ్ కుమార్, సాబేర్ ,తుకారాం,మధు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంలిఅని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 99వ జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ వెనుకబడిన తరగతుల సహాయ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, సంఘ నాయకులు యాదగిరి,తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూలి దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని తెలిపారు. అణచివేతలకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. కొమురయ్య చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. ప్రజల హక్కులు, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహనీయులను కులం, వర్గం అనే పరిమితుల్లో చూడకుండా వారి ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ.సీ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీదర్‌కు అక్రమంగా 95 టన్నుల ఇసుక తరలింపు..!

- 3 భారీ ఇసుక లారీలను అడ్డుకున్న హద్నూర్ పోలీసులు
- కేసు నమోదు చేసి రెవెన్యూ శాఖకు అప్పగింత



**న్యాల్‌కల్, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ నుండి జహీరాబాద్ పట్టణానికి నిబంధనల మేరకు ఇసుకను తరలించేందుకు అనుమతులు పొందిన ఇసుక లారీల యజమానులు.. అందుకు భిన్నంగా కరీంనగర్ నుండి జహీరాబాద్ కు బదులుగా కర్ణాటకలోని బీదర్ పట్టణానికి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా స్థానిక పోలీసులు మాట వేసి అడ్డుకున్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, హద్నూర్ ఎస్సై సుజిత్, పోలీస్ సిబ్బందితో కలిసి ఓ ప్రవేట్ వాహనంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను మాటు వేసి పట్టుకున్నారు. అల్లాదుర్గం – మెటల్ కుంట రోడ్డు, జహీరాబాద్ – బీదర్ రోడ్డు, గంగువార్ ప్రధాన కూడలి మార్గాన 3 భారీ ఇసుక లారీలు 30/35 టన్నులతో కూడిన ఇసుక లారీలు (టీ ఎస్15 యూఈ 3143, ఏపీ 24 టీ సి 3579, టీజీ 12 టి 3639) నెంబర్లు గల ఇసుక లారీలు బీదర్ మార్గాన తరలిస్తుండగా ఓ లారీని కర్ణాటక సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద, మరో రెండు లారీలను గంగువార్ శివారులోని ముల్తాని బాబా దర్గావద్ద అడ్డుకున్నారు. పత్రాలను పరిశీలించగా.. కరీంనగర్ నుండి జహీరాబాద్ పట్టణానికి తరలించాల్సిన ఇసుక లారీలను కర్ణాటకలోని బీదర్ కు తరలించడం చట్ట విరుద్ధమని ఈ మేరకు కేసు నమోదు చేసి స్థానిక రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ బిల్లులు రావు..ప్యాచ్‌వర్క్ వేయరు


- ప్యాచ్ వర్క్ ఎస్టిమేషన్‌లో లేదు ఉన్న వరకే పనులు చేశాం
- ఏడాది గడుస్తున్నా బిల్లులు చెల్లించలేదని కాంట్రాక్టర్ సమాధానం



**రేవల్లి, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామంలో గల ఎస్సీ కాలనీకి 10 లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మంజూరు చేయడమైనది. కాలనీలో గల మూడు ప్రధాన వీధులలో సిసి రోడ్లను కంప్రెషన్ల సహాయంతో రోడ్డు మధ్యలో పగలగొట్టి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేశారు. పనులు పూర్తయి సంవత్సర కాలం గడుస్తున్న కానీ ప్యాచ్ వర్క్ చేయకుండా వదిలేశారు. కాలనీ వాసులు ప్యాచ్ వర్క్ ఎందుకు చేయడం లేదని పనులు చేసిన కాంట్రాక్టర్‌ను అడగగా, ఎస్టిమేషన్ లో ప్యాచ్ వర్క్ లేదని ఎస్టిమేషన్ ఉన్నంతవరకే పనులు చేశామని, చేసిన పనులకు ఏడాది కాలం గడుస్తున్న ఇప్పటివరకు బిల్లులు కూడా ప్రభుత్వం చెల్లించలేదని చెబుతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం వడ్డీలకు తెచ్చి పనులు చేశామని, డబ్బులకు వడ్డీ కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని కాంట్రాక్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో సిసి రోడ్లు ఉన్న ప్యాచ్ వర్క్ చేయకపోవడంతో వర్షాకాలంలో రోడ్లు బురదమయంగా మారిపోయాయని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రభుత్వం, అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని చేసిన పనికి బిల్లులు చెల్లించి ప్యాచ్ వర్క్ కు నిధులు మంజూరు చేయాలని ఎస్సీ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి వాకిటి శ్రీహరి
- మోదంపల్లిలో బయోఫ్లోక్ ఫిష్ ట్యాంక్స్ ప్రారంభం
- బాలానగర్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు మంత్రి తుమ్మల ఆమోదం
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** రాష్ట్రంలో మత్స్య రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిట శ్రీహరి అన్నారు. ఈ మేరకు బాలానగర్ మండలం మొదంపల్లి గ్రామంలో అత్యాధునిక బయోఫ్లోక్ ఫిష్ ట్యాంకులను అందుబాటులోకి తీసుకువచ్చామని ప్రకటించారు. శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డితో కలిసి ఆయన బయోప్రోక్ ఫిష్ ట్యాంకులను ప్రారంభించి మాట్లాడారు. సాంప్రదాయ పద్ధతులకు భిన్నంగా, తక్కువ విస్తీర్ణంలో అధిక దిగుబడిని ఇచ్చే బయోఫ్లోక్ సాంకేతికత మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని, ఈ పథకాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తామని మంత్రి ఈ సందర్భంగా రైతులకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో మత్స్య రంగం అభివృద్ధి చెందుతుందని, మత్స్యకారులకు ఆధునిక సాంకేతికతతో కొత్త అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే ధ్యేయమని, గ్రామీణ యువత పట్టణాలకు వలస వెళ్లకుండా, ఇలాంటి సరికొత్త సాంకేతికతను అందిపుచ్చుకుని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మొదంపల్లిలో ప్రారంభమైన ఈ ఫిష్ ట్యాంకుల ప్రాజెక్ట్ నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాలకు దిక్సూచిగా మారుతుందని, ఆధునిక వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అభిప్రాయపడ్డారు. మండల పరిధిలోని మొక్కజొన్న రైతులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. మద్దతు ధర లేక రైతులు దళారుల చేతిలో నష్టపోతున్నారని వివరించగా, మంత్రి శ్రీహరి వెంటనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో ఫోన్‌లో సంభాషించారు. బాలానగర్‌లో తక్షణమే మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరగా, మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించి ఆమోదం తెలిపారు. దీంతో మండలంలోని వేలాది మంది రైతులకు మద్దతు ధర లభించనుండటంతో సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. తమ విన్నపానికి నిమిషాల వ్యవధిలో పరిష్కారం చూపిన మంత్రులకు, ఎమ్మెల్యేకు మండల రైతాంగం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ రథోత్సవంపై రాజకీయ రగడ

- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం



**తూప్రాన్, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** తూప్రాన్ సీతారామచంద్రస్వామి రథోత్సవ కార్యక్రమం బిఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య తీవ్ర వాగ్వాదం. పోలీసులు జోక్యంతో ప్రశాంతంగా జరిగింది. రాముల వారి రథం పై మున్సిపల్ చైర్ పర్సన్ కూర్చోవద్దంటూ తూప్రాన్ ఆలయ కమిటీ, కాంగ్రెస్ నాయకుల వాగ్వాదం. జరగడంతో పోలీసులు జోక్యంతో రథోత్సవ కార్యక్రమం జరిగింది. తూప్రాన్ మున్సిపల్ లో రామాలయం వద్ద తిరిగే రథశీ ఉత్సవం పై తలెత్తిన వివాదం తీవ్ర స్థాయికి చేరింది. మున్సిపల్ బిఆర్ఎస్ చైర్పర్సన్ రజిని రవీందర్ గౌడ్,ఆలయ కమిటీ, కాంగ్రెస్ వర్గీయుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. రామనవమి వేడుకలలో భాగంగా నిర్వహించే రథోత్సవం పై ఆలయ కమిటీ, బిఆర్ఎస్ మున్సిపల్ చైర్ పర్సన్‌ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. రథం పై బిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్ పర్సన్ కూర్చోవద్దు అంటు తలెత్తిన గొడవ,పరిస్థితిని చక్కదిద్దేందుకు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా పోలీసులు మొహరించి బిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా నాయకులను ఇంటి నుండి బయటకు రాకుండా ఉదయం నుంచి హౌస్ అరెస్ట్ లు చేశారు. దీంతో ఇరు పార్టీలకు చెందిన నాయకులతో రాముని దేవాలయం వద్ద తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ మాట్లాడి రాములవారి రథశీపై తలెత్తిన వివాదం కారణంగా ఎవరు కూడా రథంపై కూర్చోకూడదని అంగీకారం కుదరడంతో వివాదం సద్దుమణిగింది. రథోత్సవ కార్యక్రమం 8 గంటల జరగాల్సిన రథోత్సవం 11 గంటలకు జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సమతా కాశిరెడ్డి కౌన్సిలర్లు రాథోడ్, రాములు తదితరులు పాల్గొన్నారు. రథోత్సవ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చి దర్శించుకున్నారు. రథానికి వేద పండితులు ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవ కార్యక్రమం కనుల పండుగగా జరిగింది.

## గవర్నర్‌ను కలిసిన ఎంపీ డీకే అరుణ



**ఊర్కొండ, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ను బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ మర్యాదపూర్వకంగా శుక్రవారం రోజు లోక్ భవన్లో కలవడం జరిగింది.మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో ఏప్రిల్ 9 తేదీ నుండి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాని ఆహ్వానించగా గవర్నర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి సంసద్ ఖేల్ పార్లమెంట్ కోఆర్డినేటర్ బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి,మహబూబ్నగర్ కార్పొరేటర్ కిరణ్ కుమార్, నారాయణపేట ఇన్చార్జి బాలెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



**దోమ, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** మండల పరిధిలోని మోత్కూరు గ్రామనీకి చెందిన బోయిని రాములు కు 60,000 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సహకారంతో మాజీ వైస్ ఎంపీపీ గుర్మిట్కల మల్లేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సంపల్లి మల్లేశం,మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్ రావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి శశిధర్ రెడ్డి,వార్డు సభ్యులు సుధాకర్ రెడ్డి,సుస్మిత రమేష్, గునీగారి అంజిలయ్య,ఊరడి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో జోగులాంబ గద్వాల జిల్లా అద్భుత ప్రగతి

- 21వ స్థానం నుంచి మూడవ స్థానానికి చేరువ
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఇటీవలి కాలంలో స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్లడంతో జిల్లా ఎస్ఐఆర్ నివేదికలో విశేషమైన పురోగతిని సాధించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవస్థలో ఉన్న లోపాలను సమగ్రంగా గుర్తించి, వాటిని వేగంగా సరిదిద్దే దిశగా జిల్లా అధికార యంత్రాంగం తీసుకున్న నిర్ణయాల కారణంగా ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో జిల్లా 21వ స్థానం నుంచి మూడవ స్థానానికి చేరుకున్నట్లు చెప్పారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేస్తున్న సూపర్వైజర్లు, బూత్ లెవెల్ అధికారులపై పర్యవేక్షణ పెంచడంతో ఎస్ఐఆర్ 63 శాతం నుండి 74 శాతంకు పెరిగి భారీ మెరుగుదల నమోదు చేసిందన్నారు. ఫలితంగా జిల్లా 27 ఫిబ్రవరి 2026 నాటికి రాష్ట్రస్థాయిలో 21వ స్థానంలో ఉండగా, 31.03.2026 నాటికి 3వ స్థానానికి చేరుకుందన్నారు. ఇది తక్కువ సమయంలో సాధించిన విశేష విజయంగా కలెక్టర్ పేర్కొన్నారు. నిరంతర సమీక్షలు, సమయపాలనతో కూడిన కార్యాచరణ ఈ విజయానికి కీలకంగా నిలిచాయన్నారు. ప్రత్యేకంగా బూత్ స్థాయి అధికారులతో సమావేశాలు, మండల స్థాయి సమీక్షా సమావేశాలు నిర్వహించడంతో పాటు, రాజకీయ ప్రతినిధులు మరియు సంబంధిత వర్గాలను భాగస్వామ్యం చేయడం ద్వారా సమన్వయాన్ని పెంచి, పారదర్శకతతో ముందుకెళ్లామన్నారు. తన దిశా నిర్దేశంలో మొత్తం పరిపాలనా బృందం సమష్టిగా కృషి చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ప్రస్తుత దృఢ నాయకత్వం, క్రమశిక్షణ, సమష్టి కృషి, సమన్వయం భవిష్యత్తులోనూ కొనసాగుతుందన్నారు. రాబోయే ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకుని, ఇదే విధమైన కట్టుదిట్టమైన కార్యాచరణ కొనసాగించాలని, త్వరలోనే మన జిల్లా ఎస్ఐఆర్ నివేదికలో మొదటి స్థానానికి చేరుకునేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులకు, సిబ్బందికి పిలుపునిచ్చారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ ముసుగులో అక్రమ ఇసుక దందా..

- పగలు ఫీల్డ్ అసిస్టెంట్ రాత్రి ఇసుకాసురుడు
- టాస్క్ ఫోర్స్ పోలీసులకు దొరికిన ఫీల్డ్ అసిస్టెంట్ ట్రాక్టర్....



**చిలప్‌చేడ్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** పగలు ప్రజాసేవ వృత్తిలో ఉన్నానంటూ ప్రగల్భాలు పలుకుతూ రాత్రి అయితే చాలు ఇష్టానుసారంగా ఇసుక బకాసురునిగా బండపోతుగల్ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్ అవతారం ఎత్తాడు. అక్రమ దందానే తన వృత్తిగా మార్చుకొని అధికారుల కనుసన్నల్లో ఇసుక కోడుతూ మూడు పువ్వులు ఆరు కాయలుగా అక్రమ ఇసుక దందా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. ఎట్టకేలకు విషయాన్ని తెలుసుకున్న పోలీసు జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం గురువారం రాత్రి చిలప్ చేడ్ మండలం బండపోతుగల్ గ్రామ శివారులో గల మంజీరా నది పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను వారు పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్లను చిలప్ చేడ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. జిల్లా ఉన్నతాధికారుల సూచనల మేరకు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తుల ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నర్సింలు తెలిపారు.

# సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య సేవలు అమోఘం



- ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 3(జనంసాక్షి):** తెలంగాణ రైతు సంఘ పోరాటంలో విప్లవ వీర కిశోరం దొడ్డి కొమురయ్య సేవలు అమోఘమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. శుక్రవారం. వరంగల్ జిల్లా కలెక్టరేట్లో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొము రయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి లతో కలిసి కొమురయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమంలో దొడ్డి కొమురయ్య కీలకపాత్ర పోషించారని ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవి, జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమశాఖాధికారి పుష్పలత, బిసి సంఘ ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్.. ప్రాణాలతో చెలగాటం!

- లాభార్జనే ధ్యేయంగా యాజమాన్యం..

**కొత్తగూడ ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని ఐటిడిఏ ఏటూరునాగారం ఏర్పాటు చేసిన హెచ్‌పీ పెట్రోల్ బంక్ నిర్వాహకుల నిర్లక్ష్యం స్థానిక వాహనదారుల ప్రాణాల మీదకు తెస్తుందా......!అంటే అవును అనే సమాధానం వినిపిస్తుంది.కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా బంక్ యాజమాన్యం తీరు వల్ల సామాన్య ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే వారంతపు సంత (అంగడి) రోజున ఇక్కడ పరిస్థితి అత్యంత దారుణంగా, అగమ్యగోచరంగా మారుతోంది. శుక్రవారం ఈ పెట్రోల్ బంక్ పరిసరాల్లో వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. బంక్ లోపలికి వెళ్లాలన్నా, తిరిగి బయటకు రావాలన్నా గంటల కొద్దీ వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. దీనికి ప్రధాన కారణం బంక్ ఆవరణను, ముందు భాగాన్ని ఆక్రమించి ఇష్టారాజ్యంగా వెలుస్తున్న కూరగాయల దుకాణాలే....సంత రోజున బంక్ ముందు దుకాణాలు పెట్టుకునే చిరు వ్యాపారులు ఆక్రమించడంతో భద్రతా ప్రమాణాలు పాటించాల్సిన పెట్రోల్ బంక్ ప్రాంగణాన్ని ఇలా మార్కెట్ యార్డ్‌లా మార్చేసి సొమ్ము చేసుకోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**పెట్రోల్ బంక్...?ప్రమాదం అంచున ప్రజలు**

విపరీతమైన రద్దీ కారణంగా అటుగా వెళ్లే వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా రోడ్డు, అగ్ని ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. పెట్రోల్ బంక్ లాంటి అత్యంత సున్నితమైన ప్రాంతంలో ఇలాంటి రద్దీ ఉంచడం పెను ప్రమాదానికి దారి తీసేలా ఉంది. అధికారులు వెంటనే స్పందించి పెట్రోల్ బంక్ ముందు అడ్డంకిగా ఉన్న సంతను సమీపంలోని ఖాళీ ప్రదేశానికి తరలించాలి. నిబంధనలు ఉల్లంఘించి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న బంక్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి.?ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి, ప్రాణనష్టం సంభవించక ముందే ఐటీడీఏ పీవో, సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కొత్తగూడ మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# 4న మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ పరోక్ష ఎన్నికకు పూర్తి ఏర్పాట్లు

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య

**మంచిర్యాల, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 4వ తేదీన జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ల పరోక్ష ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు మనోజ్ తో కలిసి క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి బి-ఫామ్ జారీకి సంబంధించి ఫామ్-ఎ (అధికార ప్రతినిధి అధికరణ పత్రాలు)ను స్వీకరించారు. ఎన్నికల హాల్‌ను పరిశీలించి, బారికేడింగ్, భద్రతా ఏర్పాట్లు, సదుపాయాలను తనిఖీ చేసి ఎ.సి.పి. , ఎస్.ఐ. లతో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ప్రత్యక్ష ప్రసారం ఏర్పాట్లు చేయాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి కృషి

- ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్03,(జనంసాక్షి)** ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈనెల 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన సందర్భంగా, ఆయన, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రాష్ట్ర ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ లతో కలిసి బాసరలో ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా బాసరకు చేరుకున్న ప్రభుత్వ సలహాదారు, తదితరులకు కలెక్టర్ అభిలాష అభినవ్ పూల ముక్కలు అందించి స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, ముఖ్యమంత్రి ఆలయంలో పూజలు నిర్వహించే ప్రాంతం, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసే ప్రాంతాలు పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఆలయ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బాసర ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో ఉందని అన్నారు. బాసర తో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాలు అన్ని అభివృద్ధిపరిస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల అరవ తేదీన ముఖ్యమంత్రి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని చెప్పారు. దేశం నలుమూలల నుంచి బాసరకు ఎంతో మంది భక్తులు వస్తారని, ఆ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా, దర్శనాలు సౌకర్యవంతంగా పూర్తయ్యేలా తగిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులంతా సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలకు పాకిన గంజాయి వాసన!

- నిఘా వైఫల్యమేనా... లేక నిర్లక్ష్యమేనా?



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 03 (జనం సాక్షి) :** మండలంలోని గ్రామాల్లో గంజాయి వ్యాపారం నెమ్మదిగా పాదాలు మోపిందనే అనుమానాలు గుసగుసల దశను దాటి ప్రజల ఆందోళనగా మారుతున్నాయి. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన ఈ మత్తు ద్రవ్యాల దందా, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని యువతను వలలో వేస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని పలు నిర్మానుష ప్రాంతాలు, పంట పొలాల అంచులు,గుట్టలు, ఖాళీ భవనాలు గంజాయి విక్రయాలకు అడ్డాలుగా మారినట్టు స్థానికులు చెబుతున్నారు.ఈ వ్యవహారం బహిరంగంగా కాకుండా గుట్టుచప్పుడు కాకుండా సాగుతుండగా, మధ్యవర్తుల ద్వారా యువతను ఆకర్షిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల గ్రామాల్లో యువత ప్రవర్తనలో మార్పులు గమనిస్తున్నామని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చదువుపై ఆసక్తి తగ్గడం,అనవసరంగా గుంపులుగా తిరగడం, అనుమానాస్పదంగా డబ్బు ఖర్చు చేయడం వంటి పరిణామాలు గంజాయి వాడకానికి సంకేతాలుగా భావిస్తున్నారు.ఈ పరిస్థితి భవిష్యత్ తరాలను ప్రమాదంలోకి నెట్టేలా ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.

**నిఘా వ్యవస్థ ఎక్కడ?**

ఇంత పెద్ద ఎత్తున గంజాయి దందా సాగుతోందని ఆరోపణలు వస్తున్నప్పటికీ, పోలీసులు,ఎక్సైజ్ శాఖ అధికారులు సరైన నిఘా పెట్టలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో తనిఖీలు,గస్తీ పెంచాల్సిన అవసరం ఉన్నప్పటికీ,అవి కేవలం కాగితాలకే పరిమితమయ్యాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గంజాయి అంత సులభంగా గ్రామాలకు చేరుతుంటే అధికారులకు తెలియదా? లేక తెలిసీ చూడనట్టే వదిలేస్తున్నారా?అన్న ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. గంజాయి దందా పోలీసులకు,ఎక్సైజ్ శాఖ అధికారులకు కనిపించడం లేదా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. అనుమానాలు వచ్చినప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ఈ దందాకు కళ్లెం వేయాల్సిన అధికారులు నిఘా వైఫల్యంతోనే వ్యాపారం జోరుగా సాగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు అప్రమత్తమై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో పెరుగుతున్న మత్తు ద్రవ్యాల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రత్యేక దళాలు ఏర్పాటు చేయాలని, అనుమానాస్పద ప్రాంతాల్లో నిరంతర తనిఖీలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. యువతను రక్షించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. పల్లెల్లో గంజాయి వాసన వ్యాపిస్తుండగా నిఘా వ్యవస్థ మౌనం వహించడం ఆందోళన కలిగించే విషయం. ఇప్పటికైనా అధికారులు మేల్కొని కఠిన చర్యలు తీసుకుంటారా... లేక ఈ దందా మరింత బలపడే వరకూ చూస్తారా అన్నది ప్రశ్నగా మిగిలింది.

# నెరవేరిన దశాబ్దాల కల

- సిఆర్‌పల్లి నుంచి పరకాలకు ఆర్టీసీ బస్ సర్వీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**చిట్యాల, ఏప్రిల్ 03( జనం సాక్షి):** ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని చింతకుంట రామయ్య పల్లి లో గ్రామ సర్పంచ్ మటిక, సుజాత-రవీందర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సు ప్రారంభించారు. బస్సు, సి ఆర్ పల్లి , కైలాపురం, చిట్యాల నుండి పరకాల కు చేరుకుంటుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు ప్రవేశపెట్టి ఆదర్శంగా నిలిచిందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల మేనేజర్ రాంప్రసాద్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుట్ల తిరుపతి, నాయకులు కామిడీ రత్నాకర్ రెడ్డి, పులి తిరుపతిరెడ్డి, ఎన్ సంపత్ రావు, బుర్ర శ్రీనివాస్, గడ్డం కొమురయ్య, అల్ల కొండ కుమార్, కట్కూరి నరేందర్ ,గంగాధరి రవీందర్, పుల్లూరి సతీష్, నైన్ పాక సర్పంచ్ నక్క భాస్కర్, ఏ ఆర్ పల్లి సర్పంచ్ కొడారి అశోక్, గోపగాని కొమురయ్య, రాయ కొమురు , శ్రీకాంత్ సాంబయ్య, రవీందర్, వల్లకొండ సమ్మిరెడ్డి, పర్లపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ మెడికల్ వింగ్ చైర్మన్‌గా డాక్టర్ శ్రావణ్ కుమార్

**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డాక్టర్స్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ హన్మకొండ జిల్లా చైర్మన్‌గా డాక్టర్ పి. శ్రావణ్ కుమార్ నియమితులయ్యారు. రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎం.రాజీవ్ ఈ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రవణ్ కుమార్ శుక్రవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో వైద్య విభాగం ద్వారా పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని డాక్టర్ శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, డాక్టర్లు పాల్గొన్నారు.

## హనుమకొండ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు



**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** హనుమకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఇద్దరు అనధికారికంగా డాక్యుమెంట్ రైటర్స్ ను పెట్టుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించడం జరిగిందిఆఫీసులో రిజిస్ట్రేషన్ చేయని 70 పత్రాలు స్వాధీన ఏసీబీ అధికారులు. స్వాధీనపరచుకోవడం జరిగింది. ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు అనధికారిక డాక్యుమెంట్ రైటర్లతో అక్రమ లావాదేవీలు జరిపినట్లు, సంవత్సర కాలంలో 42 లక్షల రూపాయలు డాక్యుమెంటు రైటర్ల నుంచి తీసుకున్నట్లు గుర్తించారు. వాట్సప్ చాట్ ద్వారా లావాదేవీల వ్యవహారంలో బట్టబయలయింది అనధికారిక డాక్యుమెంట్ రైటర్లు ఇచ్చిన వాటినే రిజిస్టర్ రిజిస్ట్రేషన్ చేసిన ఎస్ఆర్వోలు సబ్ రిజిస్ట్రర్లు జమాల్పూర్ రామ్ నర్సింహారావు, దేవులూరి ఆనంద్ ఆస్తులపై ఏసీబీ సోదాలు చేపట్టడం జరుగుతున్నది..ఇద్దరి ఇళ్లలో లక్షల కొద్ది నగదు తో పాటు భారీగా ఆస్తిపత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఇంటిలో రిజిస్ట్రేషన్ చేయని 254 పాత్రలను సైతం ఏసీబీ అధికారులు స్వాధీనపరచుకున్నారు.

## చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్తు

- ఎసిపి కిరణ్ కుమార్



**రామకృష్ణాపూర్, ఏప్రిల్03(జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీలో నేడు జరగబోయే చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్తు కల్పిస్తున్నట్లు బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన బ్రీతింగ్ సమావేశంలో పోలీస్ సిబంధికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నిక నేపథ్యంలో జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకొని పోలీస్ సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. నిర్దేశించిన ప్రదేశం నుండి విధుల సమయంలో అనుమతి లేకుండా బయటకు వెళ్లకూడదన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు, నాయకులు సహకరించాలని కోరారు. అలాగే పట్టణంలో 163 సెక్షన్ అమలులో ఉంటుందని, రామకృష్ణాపూర్ నుండి మంచిర్యాల, మంచిర్యాల నుండి రామకృష్ణాపూర్ కు వెళ్ళే వాహనదారులు అమరవాది, రాజీవ్ నగర్ మీదుగా వెళ్ళాలని సూచించారు. సుమారు 500 మంది బందోబస్తులో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సిఐ పర్స రమేష్, ఎస్సై శ్రీధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జోరుగా ఇసుక, మొరం రవాణా



**సారంగాపూర్, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం లో జోరుగా అక్రమ ఇసుక మొరం రవాణా జరుగుతుంది. ఇటీవల ఇసుక సీజ్ చేసినప్పటికీ మార్పు రాలేదు. మండలంలోని యాకర్పల్లి,వంజర్ గ్రామ శివారు వాగు నుండి ఇసుక దోపిడి దారులు పెద్ద మొత్తంలో ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సెలవు ఉండడంతో ఇసుక మాఫియా, మొరం తీసుకొని స్వర్ణ పరిహాక వాగులో నుండి తీసుకువెళ్లి డంపు చేస్తున్నారు. వీరి ఆగడాలను అడ్డుకట్ట చేయలేక పోవడం అధికారుల నిర్లక్ష్య ధోరణికి తావిస్తుంది. వెంటనే దీనిపై చర్య తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

# ఆధ్యాత్మిక కాంతులీనుతున్న తేజావత్ తండా..

- పర్యాటక క్షేత్రంగా సేవాలాల్ మహారాజ్ కొలువు..
- ఆలయం వైపు పరుగులు పెడుతున్న అభివృద్ధి..
- పూర్తి కావస్తున్న సీసీ రోడ్డు, విద్యుత్ పనులు..



**మహబూబాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 3 (జనం సాక్షి):** ప్రకృతి రమణీయత, ఆధ్యాత్మిక నిశ్శబ్దం, భక్తి పారవశ్యం.. ఈ మూడింటి కలయికే తేజావత్ తండా గుట్టపై వెలిసిన సద్గురు సేవాలాల్ మహారాజ్ క్షేత్రం. ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ (మాధవపురం) పరిధిలోని ఈ ప్రాంతం ఇప్పుడు ఒక అద్భుత ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా రూపాంతరం చెందుతోంది. లంబాడీల ఆరాధ్య దైవం, అహింసా మార్గదర్శి సద్గురు సేవాలాల్ మహారాజ్ స్వయంభువుగా ఇక్కడ వెలవడం ఈ ప్రాంతానికే గర్వకారణంగా మారింది.

**అడవి తల్లినే గుడిగా.. గుట్టనే కోవెలగా!**

తేజావత్ తండా సమీపంలోని గుట్టలు ఒకప్పుడు కేవలం పచ్చని ప్రకృతికి నిలయాలు. కానీ, అక్కడ సేవాలాల్ మహారాజ్ పాదముద్రలు, ఆధ్యాత్మిక ప్రకంపనలు ఉన్నాయని గుర్తించిన భక్తులు ఆ కొండపై దైవ ప్రార్థనలు ప్రారంభించారు. చూస్తుండగానే ఆ గుట్ట "జై సేవాలాల్" నామస్మరణతో మారుమోగిపోయింది. కొండపై వెలిసిన ఆ మహానుభావుడి విగ్రహం భక్తులకు కల్పవల్లిగా మారింది. కేవలం తండా వాసులకే కాకుండా, చుట్టుపక్కల మండలాల ప్రజలకు కూడా ఈ క్షేత్రం ఇప్పుడు ప్రధాన ఆకర్షణగా మారింది.

**అభివృద్ధి పథంలో.. సర్పంచ్చొరవ ఎమ్మెల్యే సహకారం**

ఏ పుణ్యక్షేత్రమైనా భక్తులకు కనీస సౌకర్యాలు ఉన్నప్పుడే దాని వైభవం నలుదిశలా వ్యాపిస్తుంది. ఈ విషయాన్ని గుర్తించిన స్థానిక సర్పంచ్ ఇస్లావత్ ఈశ్వరి శంకర్ నాయక్, ఆలయ అభివృద్ధిని తన భుజస్కందాలపై వేసుకున్నారు.

కష్టతరమైన ప్రయాణానికి సీసీ రోడ్డు విముక్తి కలిగించింది.. ఒకప్పుడు గుట్టపైకి వెళ్లాలంటే రాళ్లు, రప్పల మధ్య ఎంతో ఇబ్బంది పడాల్సి వచ్చేది. సర్పంచ్ ఈశ్వరి శంకర్ నాయక్ ప్రత్యేక చొరవతో, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సహకారంతో ఆలయానికి వెళ్లేందుకు సుమారు లక్షల వ్యయంతో నూతనంగా సీసీ రోడ్డును మంజూరు చేయించి నిర్మించారు. దీంతో వృద్ధులు, పిల్లలు సైతం సులభంగా సేవాలాల్ మహారాజ్ దర్శనానికి వెళ్లే అవకాశం కలిగింది.

**చీకట్లు బాపుతూ విద్యుత్ కాంతులు**

గుట్టపై రాత్రి వేళల్లో భక్తులు భయపడకుండా ఉండేందుకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వీలుగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఇప్పుడు ధగధగ మెరిసిపోతున్న విద్యుత్ దీపాల మధ్య సేవాలాల్ మహారాజ్ ఆలయం రాత్రి వేళల్లో ఒక అద్భుత దృశ్యంలా మరి కొన్ని రోజుల్లో కనిపించబోతుంది..



**విశ్వ గురువు..మన సంస్కృతి**

సద్గురు సేవాలాల్ మహారాజ్ కేవలం ఒక తెగకు చెందిన దైవం కాదు.. ఆయన విశ్వగురువు. అడవిని ప్రేమించాలని, జీవహింస చేయరాదని, సత్యం పలకాలని ఆయన బోధించిన సూత్రాలు నేటి సమాజానికి ఎంతో అవసరం. తేజావత్ తండాలో వెలిసిన ఈ ఆలయం ఆ మహనీయుని సిద్ధాంతాలను ప్రచారం చేసే ఒక గొప్ప వేదికగా మారుతోంది. ఇక్కడ జరిగే భోగ్ బండార్ కార్యక్రమాలు, లంబాడీ సంస్కృతి ఉట్టిపడేలా సాగే నృత్యాలు పర్యాటకులను మంత్రముగ్ధులను చేసేలా ప్రతి ఏడాది వేడుకలు ఉంటాయని గ్రామ పెద్దలు నిర్ణయించారు.. ఈ ఆలయం ఒక ?పర్యాటక కేంద్రంగా రూపాంతరం ?మహబూబాబాద్ జిల్లాలోనే ఈ క్షేత్రాన్ని ఒక ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పూర్తి సహకారం అందిస్తామని చెప్పినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు.. గుట్టపై మరిన్ని మౌలిక సదుపాయాలు, భక్తుల కోసం విశ్రాంతి గదులు, తాగునీటి వసతి కల్పించేందుకు సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. "జై సేవాలాల్" అని నామకరణం చేసిన కొన్ని రోజుల్లోనే అభివృద్ధి పనులు పరుగులు పెట్టడం చూస్తుంటే, త్వరలోనే ఈ ప్రాంతం రాష్ట్ర పర్యాటక మ్యాప్‌లో చోటు సంపాదించుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. అభివృద్ధి పనుల వేగాన్ని చూసి తండా వాసులు మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు సర్పంచ్ ఈశ్వరి శంకర్ నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్ ని అభినందనలతో ముంచెత్తుతున్నారు. మా దైవానికి మంచి దారి వేసి, వెలుగులు నింపిన నాయకులకు ఆ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయి అని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | శనివారం 04 ఏప్రిల్ 2026

## తాత్కాలిక ఆనందం కోసం ప్రాణాలు పణంగా పెట్టొద్దు..

- రోడ్డుపై పడ్డ యువకుడు
- గోదావరిఖని పోలీసుల సహాయం..



**గోదావరిఖని, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** ఒక యువకుడు పవర్ హౌస్ కాలని గ్రంధాలయం ప్రాంతం లో తన స్కూటి నడిపే పరిస్థితిలేక అదుపు తప్పి రోడ్డు ప్రక్కన క్రింద పడిపోయి మొహం పై రక్తగాయాలు అయ్యాయి. రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి యువకున్ని గమనించారు. అతనిని లేపి వాటర్ అందించారు. అతని వివరాలు అడిగి తెలుసుకున్నారు. యువకుని స్నేహితునికి ఫోన్ చేసి పిలిపించారు. అతనిని అప్పగించి హాస్పిటల్ కి తీసుకువెళ్ళమని సూచించామని సిఐ ఇంద్రసేన పేర్కొన్నారు. తాత్కాలిక ఆనందాల కోసం యువత ప్రమాదాలకు గురికావద్దు అని, ప్రాణాలు కోల్పోయి, గాయాల పాలై తల్లితండ్రులకు, కుటుంబ సభ్యులకు మానసిక క్షోభకి గురి చేయవద్దని, భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సీఐ సూచించారు.

## ప్రముఖ రచయిత్రి "స్వర్ణ కిలారి"కి గూడూరి సీతారాం పురస్కారం



**సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** ఏప్రిల్ 5న ప్రముఖ రచయిత్రి స్వర్ణ కిలారికి గూడూరి సీతారాం పురస్కారాన్ని అందిస్తున్నట్లు మానేరు రచయితల సంఘం కార్యదర్శి ఆడెపు లక్ష్మణ్, గూడూరి ఫౌండేషన్ ఎలగొండ రవి లుతెలిపారు. మారసం అధ్యక్షులు, ప్రసిద్ధ తెలంగాణ కథా రచయిత గూడూరి సీతారాం యాదిలో గూడూరి ఫౌండేషన్ – మారసం కథా పురస్కారం నెలకొల్పిన విషయం తెలిసిందే. 2024 పురస్కారానికి రచయిత్రి, అనువాదకులు స్వర్ణ కిలారి "నల్ల బంగారం" కథల పుస్తకం ఎంపికయ్యింది. ఏప్రిల్ 5, 2026 ఆదివారం రోజున డా సినారే విజ్ఞాన మందిరం, జిల్లా గ్రంథాలయంలో జరిగే సభలో పురస్కారం ప్రదానం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, డా,నలిమేల భాస్కర్, జుకంటి జగన్నాథం లు పాల్గొంటారన్నారు. గెంట్యాల భూమేష్ సభకు అధ్యక్షత వహించగా గూడూరి సీతారాం కుమారులు గూడూరి వేణు, మారసం వ్యవస్థాపకులు డా పత్తిపాక మోహన్ లు పాల్గొంటారు. తెలంగాణ జీవితాలు, బొగ్గు బాయి బతుకులను స్వర్ణ కిలారి "నల్లబంగారం" కథలుగా వ్రాశారు. గతంలో ఈ పురస్కారాలు వరుసగా పూడూరి రాజిరెడ్డి, డా సూర్య ధనంజయ్, పిన్నమశెట్టి కిషన్ లు అందుకున్నట్లు వివరించారు.

## ఎన్‌టీపీసీలో ఉత్సాహంగా ప్రారంభమైన ఎస్ఆర్ఎస్ఎం 2025-26




**గోదావరిఖని, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** దక్షిణ ప్రాంత క్రీడా పోటీలు (ఎస్ఆర్ఎస్ఎం) 2025 – 26, మార్చి 30వ తేదీన ఎన్‌టిపిసి రామగుండం అండ్ తెలంగాణలో అత్యంత ఉత్సాహంతో, చురుకైన భాగస్వామ్యంతో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి, ఈడీ (ఆర్ అండ్ టి) చందన్ కుమార్ సమంతతో పాటు, సీనియర్ అధికారులు, ప్రముఖులు, యూనియన్లు, సంఘాల ప్రతినిధులు, డిఎంఎస్ సభ్యులు, వివిధ స్టేషన్ల నుండి పాల్గొన్నవారు హాజరయ్యారు. ఈ క్రీడా పోటీలు ఎస్ఆర్హెచ్‌క్యూ, సింహాద్రి, ఎన్‌టిఇసిఎల్ వల్లూరు, కుడ్గి, రామగుండం, తెలంగాణ నుండి జట్లను ఒకచోట చేర్చి, ఐక్యత, జట్టు స్ఫూర్తి, మరియు ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందిస్తాయి. ఈ సంవత్సరం జరిగే ఈ కార్యక్రమంలో మూడు ప్రధాన క్రీడాంశాలు ఉన్నాయి. వాలీబాల్ (పురుషులు), బాస్కెట్‌బాల్ (మహిళలు), స్విమ్మింగ్ (పురుషులు అండ్ మహిళలు). ముఖ్య అతిథికి, ప్రముఖులకు ఘన స్వాగతంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం ఎన్‌టిపిసి గీతం, పుష్పగుచ్ఛాల ప్రదానం, శ్రేష్ఠత, విజయానికి ప్రతీకలైన ట్రోఫీలు, కప్పుల ఆవిష్కరణ జరిగాయి. ఈ ప్రాంతం నలుమూలల నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని ప్రదర్శిస్తూ, జట్లను లాంఛనంగా పరిచయం చేశారు. తన ప్రసంగంలో, క్రమశిక్షణ, దృఢత్వం మరియు స్నేహభావాన్ని పెంపొందించడంలో క్రీడల ప్రాముఖ్యతను ముఖ్య అతిథి నొక్కి చెప్పారు. అనంతరం క్రీడాస్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, టపాసుల ప్రదర్శన, బెలూన్ల విడుదల, క్రీడా ప్రమాణం మరియు టార్చ్ ఊరేగింపు వంటి ఉత్సవ కార్యక్రమాలతో స్పోర్ట్స్ మీట్‌ను అధికారికంగా ప్రారంభించినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిర్వహించినందుకు ప్రముఖులకు, పాల్గొన్నవారికి మరియు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, తెలంగాణ ఓ అండ్ ఎం జీఎం ముకుల్ రాయ్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# ముత్తారంలో ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

- శ్రీపాద రావు సేవలను స్మరిచ్చుకుంటూ అనేక సేవా కార్యక్రమం కొనసాగిస్తాం...
- టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు





**ముత్తారం, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ శ్రీపాద రావు 27వ వర్ధంతి పురస్కరించుకొని మంత్రి వ్యక్తిగత సహచరుడు మహేందర్ నాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ముత్తారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం అధ్యక్షతన శ్రీపాద ట్రస్ట్ ద్వారా హైదరాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి సహకారంతో జరిగిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జూనియర్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరంలో పుష్పగిరి కంటి వైద్య బృందంతో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా పెద్దపెల్లి కలెక్టర్ కోయా శ్రీహర్ష శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ టిపిసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు కలసి పాల్గొని ప్రారంభించారు. మొదటి రోజులో భాగంగా ముత్తారం,కేషన్ పల్లి,ధర్యాపూర్, హరిపురం,పోతారం,మైదంబండ, మచ్చుపేట,లక్కారం గ్రామాలకు సంబంధిన ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు ప్రజలకు వైద్య సేవలను అందించారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్,టిపిసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు కలసి కళాశాల ప్రత్యేక గదిలో ఏర్పాటు చేసిన వైద్య పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిళ్ళ శ్రీపాదరావు అని పేర్కొన్నారు. న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి,సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని తెలిపారు. నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాదరావు అని కొనియాడారు. అలాగే మహనీయుల జయంతి,వర్ధంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యాంశాల నుంచి వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన పాఠాలను నేర్చుకోవచ్చని అన్నారు. శ్రీపాదరావు చూపిన మార్గంలోనే వారి కుటుంబ సభ్యులు అనేక సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప కార్యక్రమమని కలెక్టర్ తెలిపారు. అనంతరం టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు మాట్లాడుతూ శ్రీపాద రావు సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని మంథని నియోజకవర్గ పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించేందుకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకున్న ప్రజలకు ఈ నెల13 వ తేదీన శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు చేతుల మీదుగా శ్రీ వెంకటలక్ష్మి గార్డెన్స్ లో కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ డిసిపి భూక్యా రాంరెడ్డి,ఏసిపి మాడత రమేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్,ముత్తారం మాజీ జడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు,కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు,వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, మహిళ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాథం శ్రీనివాస్, బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు బియ్యని శివకుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు తాళ్ళపెల్లి కుమార్,చంద్రమౌళి,ఎంపీడివో సురేష్,మండల వైద్యాధికారి అమరేందర్ రావు,గ్రామ సర్పంచ్లు మెంగని సమత తిరుపతి,అన్నపూర్ణ ఉపేందర్, పెగడ తిరుమల కుమార్,రాపెల్లి రాజయ్య,ముత్తారం,బేగంపేట్, గద్దల పల్లి వైద్య సిబ్బంది,సిహెచ్ ఓ లలిత, పిహెచ్ఎన్ గ్రేసీమని,సూపవైజర్ రమాదేవి,హెచ్ ఏ శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్, ఎంఎల్ హెచ్ పి దీప్తి,లావణ్య, ఏఎన్ఎంలు దుర్గ,కళావతి,సునీత,రమాదేవి, స్రవంతి,శృతి,ల్యాబ్ అసిస్టెంట్ రహేమాన్, ఎం ఎల్ హెచ్పిలు స్రవంతి, అనూష, స్రవంతి, శశికళ, జ్యోతి,లీలా, సునీత, బి.స్వప్న, రాజేశ్వరి,మాధవి,తిరుమల, స్వరూప, రూప, దేవేందర్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## హైన దాడిలో మూడు లేగదూడలు, రెండు మేకలు మృతి

- ఘటన స్థలాన్ని పరిశీలించి హైన దాడిగా గుర్తించిన ఫారెస్ట్ అధికారి శేఖర్..
- పశువుల మృతికి ఆర్థిక సాయం కోసం మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి..
- పేద రైతును ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలన్న తోటి రైతులు..



**చిగురుమామిడి, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన గండికోట పెద్దశ్రీనివాస్ అనే రైతు వ్యవసాయ పొలం వద్ద షెడ్డులో ఉన్న మూడు లేగదుడలపై,2మేకలపై హైనా దాడి చేసి హతమార్చినట్లు శుక్రవారం భాధిత రైతు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు. లేగ దూడలపై హైన దాడి చేసిన సమాచారాన్ని ఫారెస్ట్ అధికారులకు తెలపడంతో వెంటనే స్పందించిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన లేగ దూడలను,మేకలను పరిశీలించారు. ఘటన స్థలంలో ఉన్న అడుగులను హైనవిగా గుర్తించారు. రైతులు వ్యవసాయ పొలాల వద్ద లేగ దూడలను ఇనుపకంచె ఏర్పాటు చేసుకొని అందులో జాగ్రత్తగా వేసుకోవాలని రైతులకు వివరించారు. అడవి మృగాల దాడిలో మృతి చెందిన పశువుల ఆర్థిక సహాయం కోసం రైతులు మీ సేవలోనే దరఖాస్తు చేసుకోవాలని ఫారెస్ట్ అధికారి శేఖర్ తెలిపారు. 6నెలల లేగదూడలు ఒక్కొక్కటి 15వేల రూపాయల చొప్పున దాదాపు 50వేలు,రెండు మేకలకు 16వేల వరకు నష్టపోయానని రైతు శ్రీనివాస్ తెలిపారు. ఇటీవలే రెండు లక్షల యాభై వేల రూపాయల అప్పు చేసి మూడు ఆవులను కొనుగోలు చేశాడని,ఆవుల లేగ దూడలపై హైన దాడి చేసి చంపడంతో రైతు శ్రీనివాస్ పరిస్థితి మరి దారుణంగా ఉందన్నారు. బాధిత పేద రైతు గండికోట శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా అన్ని రకాలుగా ఆదుకోవాలని పాలకేంద్రం డైరెక్టర్ పెసరి శ్రీనివాస్,ట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నునేగొప్పుల ఐలయ్య,గండికోట చిన్నశ్రీనివాస్,గండికోట వెంకటేష్, గండికోట అంజి, తదితరులు కోరుతున్నారు.

## జనం పాట కల్చరల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**నిజామాబాద్ సిటీ, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** కళాకారుల అభ్యున్నతికి కృషి చేస్తానని జనం పాట కల్చరల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాంపూర్ సాయి అన్నారు. శుక్రవారం నగరంలోని కంటేశ్వర్ లో జనం పాట కల్చరల్ అసోసియేషన్ 2026–2027 నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గాన్ని శాలువ పూల మాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాంపూర్ సాయి మాట్లాడుతూ.. జనం నుంచి వచ్చిందే జనం పాట అన్నారు, ప్రజా సమస్యలపై, తెలంగాణ ఉద్యమం సమయంలో సైతం ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఇకనుంచి జిల్లా కళాకారుల అభ్యున్నతి కోసం పోరాడుతామన్నారు. మాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా, రాష్ట్రస్థాయి వరకు ఉన్న కళాకారులను గుర్తించి, సమాజంలో కళకు ఉన్న ప్రాముఖ్యతను మరింత విస్తరించేలా చేస్తామన్నారు. గ్రామ గ్రామాన, మండల, నియోజకవర్గస్థాయిలో ప్రదర్శనలు, కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. 21 మంది కళాకారులతో రెండు సంవత్సరాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. గౌరవ అధ్యక్షులుగా పస్క నర్సన్న, అధ్యక్షులుగా రాంపూర్ సాయి, ఉపాధ్యక్షులు రాజేందర్ చిన్న, ప్రశాంత్ రెడ్డి, సవిత లు, ప్రధాన కార్యదర్శిగా నల్ల మహేందర్, కోశాధికారి గోరకంటి రాజు, కార్యనిర్వహక కార్యదర్శి కర్క రమేష్,సహాయ కార్యదర్శులుగా ఏ.చిట్టిబాబు, డప్పు సంతోష్,సలహాదారులు ఆర్టీసీ మల్లన్న, కోకిల నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా నవీన్, సోనీ, డప్పు మహేష్, గణేష్, గోపాల్, ఆలెపు నరేష్, స్రవంతి, పద్మ, సతీష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## రోల్డ్ గోల్డ్ చైన్ స్నాచింగ్ ఇద్దరు నిందితుల అరెస్ట్

- రెండు గంటల్లోనే కేసు ఛేదించిన పోలీసులు



**చౌటుప్పల్, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** మహిళ మెడలో నుంచి రోల్డ్ గోల్డ్ చైన్‌ను బంగారం అనుకొని లాక్కెళ్లిన ఇద్దరు యువకులను చౌటుప్పల్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని మల్కాపురం గ్రామానికి చెందిన సిద్దగోని నర్సమ్మ (48), తన అక్క అలివేలుతో కలిసి గురువారం ఉదయం 8:30 గంటల ప్రాంతంలో పని నిమిత్తం థర్మకోల్ కంపెనీకి కాలినడకన బయలుదేరారు. వారు స్థానిక దర్గా సమీపానికి చేరుకోగానే, వెనుక నుండి బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు నర్సమ్మ మెడలో ఉన్న చైన్‌ను బంగారం అనుకొని బలవంతంగా లాక్కొని పరారయ్యారు. బాధితురాలు వెంటనే చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఆదేశాల మేరకు, చౌటుప్పల్ డీఎస్పీ పి. మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ జి. మన్మథ కుమార్, ఎస్సై కనకటి యాదగిరి, సిబ్బంది మల్లాం సందీప్, ఎం. భరద్వాజ్, ఉడుగు సైదులు బృందంగా ఏర్పడి గాలింపు చేపట్టారు. కేవలం రెండు గంటల వ్యవధిలోనే నిందితులు మల్కాపురం సమీపంలోని ఆందోల్ మైసమ్మ గుడి వద్ద ఇబ్రహీంపట్నంకు చెందిన మహ్మద్ సయ్యద్ (25), బోడ చరణ్ (18) లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి సుమారు వెయ్యి రూపాయల విలువైన రోల్డ్ గోల్డ్ చైన్, ఒక నోకియా కీప్యాడ్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నాళాలు కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపడితే ఉపేక్షించం..


- నగర మేయర్ మహంకాళి స్వామి..



**గోదావరిఖని, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** నాలాలు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తే ఊరుకునేది లేదని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి హెచ్చరించారు. హెచ్చరించడమే కాకుండా 35 వ డివిజన్ వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఐ బి కాలనీ లో పర్యటించిన ఆయన ప్రదాన కాలువ కల్వర్ట్ ప్రక్కన అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని జె సి బి యంత్రం తో కూల్చివేయించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నాలాలలో పూడిక తీత కార్యక్రమం నిరంతరంగా కొనసాగడానికి బఫర్ జోన్ అవసరమని అన్నారు. బఫర్ జోన్ ఆక్రమించి కట్టుకుంటే కూల్చివేయక తప్పదని అన్నారు. బఫర్ జోన్ లో సానిటేషన్ ట్రాక్టర్ వెళ్ళడానికి వీలుగా సి సి రోడ్డు కూడా నిర్మిస్తామని అన్నారు. గతంలో కాలువల్లో పూడిక తీత అంటే లక్షల రూపాయలు వెచ్చించి టెండర్ పిలిచి తూతూ మంత్రంగా పనులు చేసేవారని ప్రస్తుతం నగర పాలక సంస్థ పై ఆర్థిక భారం పడకుండా మున్సిపల్ యంత్రాలతో , మున్సిపల్ సిబ్బందితోనే పని చేయిస్తున్నామని అన్నారు. కాలువల్లో చెత్త వేయకుండా మునిసిపల్ వాహనానికి ఇవ్వాలని చేతులు జోడించి వేడుకుంటున్నానని అన్నారు. కాలువల్లో చెత్త వేయడం వలన పరిశుభ్రం చేయడానికి డబ్బు వృధా కావడంతో పాటు మురుగు నీరు సాఫీగా పర్వహించకుండా నిలిచిపోయి దుర్వాసన , దోమలతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ జంగపెల్లి రమాదేవి శ్రీనివాస్ తో పాటు పలువురు కార్పొరేటర్లు కంకణాల మౌనిక రాజు , వడ్లూరి రవి, దాసరి సాంబమూర్తి, ధూళి కట్ట సతీష్ పలువురు నాయకులు వేగోలపు శ్రీనివాస్ , పీచర శ్రీనివాస రావు , కాలనీ వాసులు శ్రమదానం చేశారు. పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి కాలువ ప్రక్కన పెరిగిన పిచ్చి చెట్లు , తుప్పలను తొలగించే పనిలో పాలు పంచుకున్నారు. నగర పాలక సంస్థ అధికారులు కూడా చేయి కలిపారు దీంతో ఐ బి కాలనీ కల్వర్ట్ కు ఇరువైపులా పొదలు తొలగి పోయి శుభ్ర పడడంతో పాటు పారిశుద్ధ్య సిబ్బంది , యంత్రాలు కాలువ లో సులువుగా పూడిక తొలగించడానికి అనుకూలంగా మార్గం ఏర్పడింది. శ్రమ దానంలో పంచుకున్న అందరినీ మేయర్ అభినందించారు. ఐ బి కాలనీ ప్రవేశంలో మూలన పేరుకుపోయిన శిధిలాలు చెత్త ను తొలగించారు. నీటి సరఫరా వాల్వ్ కోసం తవ్విన గుంత లపై ప్రమాదాలు జరగకుండా మూతలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుటనే చెత్త ఉండడం గమనించి శుభ్రం చేయడానికి చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు సూచించారు. కాలనీ ప్రవేశం లోనే మూల మలుపు వద్ద వృధా గా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని ఆదేశించారు. మెడికల్ కళాశాల రోడ్డులో చైన్ జెసిబి యంత్రంతో పూడిక తీయడంతో మురుగు నీరు సాఫీగా ప్రవహిస్తున్నది. పూర్తి స్థాయిలో పని పవర్తయ్యేంతవరకు కొనసాగించాలని మేయర్ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అధికారులు డి .ఇ.షాభాజ్ , ఎఇ మీర్, టిపిఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, టిపిబిఓ శ్రావణ్ , ఎలెక్ట్రికల్ ఎఇ రాంజీ , సానిటరి ఇన్స్పెక్టర్ నాగ భూషణం , జవాన్ బండారి రవి తదితరులు పాల్గొన్నారు.

## మార్చురీ వద్ద మంచినీళ్లు కరువు

- కలెక్టర్ స్పందించేనా...




**నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఉన్న మార్చురీ వద్ద పరిస్థితి మాత్రం అధ్వాన్నంగా ఉంది. చనిపోయిన వారి కోసం వచ్చిన బంధువులకు కుటుంబ సభ్యులకు కనీసం త్రాగడనికి కూడా మంచి నీళ్ళు అందుబాటులో లేవు,అలాగే చెట్ల నీడ నే వారికి ఉపశమనం కల్పిస్తుంది ఎంత పెద్ద మహా నగరం గా ఏర్పడుతున్న మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఇలాంటి దుర్భర మైన పరిస్థితి ఏర్పడటం తో సమాన్యులకు మాత్రం నరకయాతన గా ఉంది ప్రభుత్వ ఆసుపత్రిలో ని మార్చురీ. మరి జిల్లా కేంద్రంలో ఉన్న కలెక్టర్ అలాగే ఆసుపత్రిలో ఉన్నత అధికారులు దృష్టి సారించి సమస్య ని పరిష్కారం చేయాలని కోరుతున్నారు. అసలే ఎండాకాలం బాధతో వచ్చిన వారికి గుక్కెడు నీళ్లు ఇవ్వండి అని పలువురు కోరుతున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
4 ఏప్రిల్ 2026

# ట్రంప్ మళ్లీ టారిఫ్ బాంబు

**ఫార్మా ఔషధాలపై 100% సుంకాలు**

- పేటెంట్ మందులపై భారీ టారిఫ్.. అమెరికా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్
- ఒప్పందం చేసుకోని కంపెనీలకు 20% - 00% వరకు పన్ను
- భారత ఫార్మా స్టాక్స్ అమ్మకాల ఒత్తిడి.. జనరిక్ మందులకు మినహాయింపు



**న్యూఢిల్లీ/వాషింగ్టన్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి టారిఫ్ యుద్ధం ప్రకటించారు. విదేశాల నుంచి దిగుమతయ్యే పేటెంట్ పొందిన ఔషధాలపై 100 శాతం వరకు సుంకాలు విధించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ఆయన సంతకం చేశారు. ఔషధాలు, ఔషధ ముడి పదార్థాల దిగుమతుల వల్ల అమెరికా జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లుతోందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైట్ హౌస్ వెల్లడించింది.
'మోస్ట్ ఫేవర్డ్' ఒప్పందాలు చేసుకున్న ఫార్మా కంపెనీలు అమెరికాలో ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేస్తే వాటి పేటెంట్ ఔషధాలకు ఎలాంటి సుంకాలు ఉండవు. అయితే, అమెరికా ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోని కంపెనీలు అలాంటి ఉత్పత్తులు చేపడితే మాత్రం సుంకాలు వర్తిస్తాయి. తొలుత 20 శాతం సుంకం విధించి, వచ్చే నాలుగేళ్లలో దాన్ని 100 శాతానికి పెంచనున్నారు. అయితే, జనరిక్, బయోసిమిలర్, అత్యవసర మందులకు ఈ సుంకాల నుంచి మినహాయింపు ఇచ్చారు.

**భారత ఫార్మా కంపెనీలపై ప్రభావం**

భారతీయ ఫార్మా కంపెనీలు అత్యధికంగా జనరిక్ మందులను అమెరికాకు ఎగుమతి చేస్తుంటాయి. ప్రస్తుతం జనరిక్ మందులపై సుంకాలు లేవు కాబట్టి, తక్షణం భారీ నష్టం ఉండదు. అయితే, భవిష్యత్తులో జనరిక్ మందులను కూడా సమీక్షిస్తామని వైట్ హౌస్ సంకేతాలు ఇచ్చింది. డాక్టర్ రెడ్డీస్, సన్ ఫార్మా, బయోకాన్ వంటి కంపెనీలు జనరిక్‌తో పాటు పేటెంట్ మందులు కూడా అమెరికాలో విక్రయిస్తున్నా యి. కాబట్టి వీటిపై సుంకాల భారం పడే అవకాశం ఉంది. టారిఫ్ అమలుకు ముందు చర్చలు జరపడానికి పెద్ద కంపెనీలకు 120 రోజులు, మిగతా సంస్థలకు 180 రోజుల గడువు ఇచ్చారు. ఇప్పటికే 13 కంపెనీలు అమెరికా సర్కారుతో ఒప్పందాలపై సంతకాలు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో గురువారం దేశీయ ఫార్మా స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బయోకాన్ 5 శాతం, గ్లెన్‌మార్క్, అరబిందో ఫార్మా, సన్ ఫార్మా వంటి స్టాక్స్ 4 శాతం మేర నష్టపోయాయి. నిఫ్టీ ఫార్మా ఇండెక్స్ 3.8 శాతం క్షీణించింది.
ఫార్మాతోపాటు స్టీల్, అల్యూమినియం, రాగి ఉత్పత్తుల దిగుమతులపై కూడా టారిఫ్ విధానంలో మార్పులు చేశారు. ఈ లోహాలపై కస్టమ్స్ విలువ ఆధారంగా సుంకాలు వసూలు చేసే విధానాన్ని వచ్చే సోమవారం నుంచి అమలు చేయనున్నారు. ఈ టారిఫ్ నిర్ణయాలు అమెరికా–చైనా, అమెరికా–యూరప్ మధ్య వాణిజ్య ఉద్రిక్తతలను మరింత పెంచ నున్నాయి. భారత ఫార్మా రంగం మాత్రం ప్రస్తుతానికి జనరిక్ మందుల ఎగుమతులతో సురక్షితంగా ఉన్నప్పటికీ, భవిష్యత్తులో సవాళ్లు ఎదుర్కొనాల్సి ఉంటుందని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## సెయిల్ చైర్మన్, ఎండీ అమరేందు ప్రకాష్ రాజీనామా

**కృష్ణ కుమార్ సింగ్‌కు తాత్కాలిక చైర్మన్, ఎండీ బాధ్యతలు**

**న్యూఢిల్లీ, (జనంసాక్షి) :** ప్రభుత్వ రంగ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అమరేందు ప్రకాష్ తన పదవికి రాజీనామా చేశారు. ఏప్రిల్ 2 నుంచి ఈ రాజీనామా అమల్లోకి వచ్చినట్లు సెయిల్ సంస్థ అధికారికంగా తెలిపింది. కంపెనీ డైరెక్టర్‌గా ఉన్న కృష్ణ కుమార్ సింగ్‌కు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యతలను తాత్కాలికంగా అప్పగించారు. ఏప్రిల్ 2 నుంచి జూలై 1 వరకు లేదా కొత్త రెగ్యులర్ నియామకం జరిగే వరకు ఆయన ఈ బాధ్యతలు నిర్వహిస్తారని సెయిల్ ప్రకటించింది. అనుభవం ఉన్న నాయకుడి నాయ కత్వం అమరేందు ప్రకాష్ రాజీనామా తర్వాత సెయిల్‌లో కీలక మార్పు చోటుచేసుకుంది. కృష్ణ కుమార్ సింగ్ ఇప్పటికే డైరెక్టర్‌గా పనిచేస్తున్న నేపథ్యంలో, తాత్కాలిక బాధ్యతలు అప్పగించడం సంస్థ సాఫీగా కొనసాగడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. సెయిల్ భారతదేశపు అతిపెద్ద పబ్లిక్ సెక్టర్ స్టీల్ తయారీ సంస్థ. ఈ నియామకం సంస్థ ఆపరేషన్స్, భవిష్యత్ ప్రణాళికలపై ఎలాంటి ప్రభావం చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది. కృష్ణ కుమార్ సింగ్ అనుభవం ఉన్న నాయకుడు కావడం వల్ల సెయిల్ సాఫీగా సాగుతుందని వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## జియోకు షాక్.. ఎయిర్‌టెల్‌కు ఎక్కువ యూజర్లు!

**న్యూఢిల్లీ:** భారతీ ఎయిర్‌టెల్ వరుసగా మూడో నెలలోనూ కొత్త చందాదారులను ఆకర్షించడంలో ముందుంది. ఫిబ్రవరి నెలలో ఎయిర్‌టెల్ 48.5 లక్షల కొత్త మొబైల్ చందాదారులను తన నెట్‌వర్క్‌లో చేర్చుకుంది. వైర్‌లైన్ విభాగంలో కూడా మంచి వృద్ధి సాధించడంతో మొత్తం 50.88 లక్షల కొత్త కస్టమర్లను ఆకర్షించింది. అదే సమయంలో రిలయన్స్ జియో నికరంగా 17.41 లక్షల చందాదారులను మాత్రమే చేర్చుకుంది. దీంలో మొబైల్ విభాగంలో 16.24 లక్షలు ఉన్నాయి. ఎయిర్‌టెల్ మూడు నెలలుగా ఈ రేసులో ముందుండటం టెలికాం రంగంలో దాని బలాన్ని మరోసారి నిరూపించింది. ఎయిర్‌టెల్ యొక్క ఈ విజయం ప్రధానంగా మంచి నెట్‌వర్క్ కవరేజ్, ఆకర్షణీయమైన ఆఫర్లు, 5+ విస్తరణ వంటి అంశాల వల్ల సాధ్యమైందని విశ్లేషకులు అంటున్నారు.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 380 | ₹ 45.60 |
| వరంగల్ | ₹ 382 | ₹45.84 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**

| | 24 క్యారెట్లు | 22 క్యారెట్లు |
|---|---|---|
| హైదరాబాద్ | ₹1,48,970 | ₹1,36,550 |
| చెన్నై | ₹1,53,270 | ₹1,40,500 |

**వెండి ధరలు (కేజీ)** హైదరాబాద్ ₹2,65,000

# ఇరాన్ ఆయుధ సంపద సగం కూడా ధ్వంసం కాలే

- అమెరికా ఇంటెలిజెన్స్ సంచలన రిపోర్టు
- హార్ముజ్ జలసంధిలో షార్ట్ రేంజ్ క్రూయిజ్ మిస్సైళ్లు, సర్ఫేస్ డ్రోన్లు
- ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో మారిటైం ఆస్తులు ఇంకా టార్గెట్ కాలేదు




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** ఫిబ్రవరి 28న అమెరికా–ఇజ్రాయెల్ దళాలు ఇరాన్‌పై దాడులు ప్రారంభించి 35 రోజులు గడిచినా, ఇరాన్ ఆయుధ సంపదలో సగం కూడా ధ్వంసం కాలేదని అమెరికా ఇంటెలిజెన్స్ విభాగం సంచలన రిపోర్టు వెల్లడించింది. సీఎన్ఎన్ ప్రచురించిన ఈ రహస్య నివేదికలో ఇరాన్ మిస్సైల్ లాంచర్లు, కమికేజ్ డ్రోన్లలో సగం ఆయుధ సామగ్రి ఇంకా సుస్థిరంగానే ఉన్నట్లు తేలింది. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ ద్వారా ఇరాన్ ఆయుధ డిపోలను టార్గెట్ చేసినప్పటికీ, ఇరాన్ వద్ద ఇంకా భారీ సంఖ్యలో మిస్సై ల్ నిల్వలు ఉన్నట్లు అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. మూడు విభాగాలు వెల్లడించిన ఈ రహస్య సమాచారం ప్రకారం, ఇరాన్ తీరం వెంట షార్ట్ రేంజ్ క్రూయిజ్ మిస్సైళ్లు, చిన్న నౌకలు, సర్ఫేస్ డ్రోన్లు వందల సంఖ్యలో ఉన్నట్లు అంచనా వేశారు. హార్ముజ్ జలసంధిలో వాటిని మోహరించినట్లు సమాచారం. ఇప్పటి వరకు ఇజ్రాయెల్–అమెరికా దాడులు లాంగ్ రేంజ్ సిస్టమ్స్‌పైనే దృష్టి సారించాయి. ఇరాన్ మారిటైం ఆస్తులను ఇంకా టార్గెట్ చేయలేదు. ఇరాన్ లాంచ్ కెపాసిటీ 70 శాతం నిర్వీర్యమైనట్లు తెలిసినా, బాలిస్టిక్ మిస్సైల్ లాంచర్లు ఇంకా చాలా ఉన్నట్లు మిలిటరీ రిపోర్టులు సూచిస్తున్నాయి. ఇజ్రాయెల్ తన దాడుల్లో ఇరాన్ వద్ద ఉన్న 470 బాలిస్టిక్ క్షిపణి లాంచర్లలో 60 శాతం ధ్వంసం చేసినట్లు పేర్కొన్నప్ప టికీ, దీనిపై ఇంకా పూర్తి స్పష్టత రాలేదు. ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ ఇరాన్ ఆయుధ సామర్థ్యాలను ఎక్కువగా ధ్వంసం చేసినట్లు చెబుతుండగా, అమెరికా ఇంటెలి జెన్స్ మాత్రం సగం కూడా ధ్వంసం కాలేదని వెల్లడించడం అయోమయాన్ని సృష్టిస్తోంది. ఇరాన్ వద్ద ఇంకా ఆయుధ నిల్వలు భారీగానే ఉన్నా, శిథిలాల కింద ఉన్న వాటిని ప్రస్తుతం వాడే స్థాయిలో లేవని రిపోర్టు తెలిపింది. ఈ నివేదిక ఇరాన్–ఇజ్రాయెల్–అమెరికా మధ్య యుద్ధం ఇంకా దీర్ఘకాలం కొనసాగే అవకాశాన్ని సూచిస్తోంది. హార్ముజ్ జలసంధి ద్వారా చమురు రవాణా మరింత సంక్లిష్టమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్‌తో సహా పలు దేశాలు చమురు ధరలు, సరఫరా గొలుసు అంతరాయాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# చైనా స్పేస్ స్టార్టప్ రాకెట్ ప్రయోగం విఫలం

- ఎలాన్ మస్క్ స్పేస్‌ఎక్స్‌కు మరో ఎదురుదెబ్బ
- ఒకేసారి 36 శాటిలైట్లను మోసుకెళ్లే సామర్థ్యం ఉన్న రాకెట్
- కియాన్‌ఫాన్ శాటిలైట్ నెట్‌వర్క్‌కు తీవ్ర నష్టం



**బీజింగ్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** ఎలాన్ మస్క్ సారథ్యంలోని స్పేస్‌ఎక్స్‌తో పోటీ పడాలని చైనా ప్రయత్నిస్తున్న సమయంలో చైనా స్టార్టప్ సంస్థ స్పేస్ పయనీర్‌కు చెందిన టియాన్‌లాంగ్–3 రాకెట్ గాల్లోకి లేచిన కొన్ని సెకన్లలోనే పేలిపోయింది. గోబీ ఎడారిలో శుక్రవారం మధ్యాహ్నం 12.17 గంటల సమయంలో ఈ ప్రయోగం జరిగింది. ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చైనా స్టార్టప్ స్పేస్ పయనీర్ రూపొందించిన టియాన్ లాంగ్–3 రాకెట్ ఫాల్కన్–9 రాకెట్‌తో పోటీ పడేలా రూపొందిం చారు. ఒక రాకెట్‌ను కనీసం 10 ప్రయోగాలకు వినియోగించుకునేలా డిజైన్ చేశారు. ఒకేసారి 36 శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగల సామర్థ్యం ఉంది. శాటిలైట్ ఇంటర్నెట్ సేవల కోసం భారీ సంఖ్యలో కియాన్‌ఫాన్ ఉపగ్రహాలను ప్రయోగించాలని చైనా లక్ష్యం. ఇప్పటికే 108 కియాన్‌ఫాన్ శాటిలైట్లను కక్ష్యలోకి పంపింది. వచ్చే ఏడాది చివరి నాటికి 1,300 శాటిలైట్లు, 2030 నాటికి 15 వేల శాటిలైట్లను ప్రయోగించాలని లక్ష్యం.
ఘటనపై స్పేస్ పయనీర్ సంస్థ తమ పెట్టుబడిదారులకు క్షమాపణలు తెలిపింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటామని పేర్కొంది. ఘటనకు గల కారణాలను విశ్లేషిస్తున్నట్లు వెల్లడించింది.

**చైనా స్పేస్ ప్రయత్నాలకు ఎదురుదెబ్బ**

ఈ విఫలం చైనా స్పేస్ ప్రోగ్రామ్‌కు తీవ్ర ఎదురుదెబ్బగా మారింది. స్పేస్‌ఎక్స్ ఫాల్కన్–9 రాకెట్ సాయంతో స్టార్‌లింక్ ఇప్పటికే వేల సంఖ్యలో బ్రాడ్‌బాండ్ శాటిలైట్లను విజయవంతంగా ప్రయోగించింది. చైనా కూడా సమానంగా పోటీ పడాలని టియాన్‌లాంగ్–3ను అభివృద్ధి చేసింది. అయితే తొలి ప్రయోగమే విఫలమవడం చైనా స్పేస్ స్టార్టప్‌లకు పెద్ద సవాలుగా మారింది. ఈ ఘటనతో చైనా తన స్పేస్ ప్రయత్నాలను మరింత జాగ్రత్తగా, బలోపేతం చేసుకోవాల్సి ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఎలాన్ మస్క్ స్పేస్‌ఎక్స్ ఆధిపత్యం కొనసాగుతూనే ఉంది.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మాజీ చైర్మన్ అటాను చక్రబర్తీ రాజీనామా

- ప్రతిష్టపై ప్రభావం ఉన్నప్పటికీ న్యాయపరమైన చర్యలు లేవు

**ముంబై, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మాజీ పార్ట్‌టైమ్ చైర్మన్ అటాను చక్రబర్తీపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తోంది. గత నెలలో నైతికత, విలువలు ఉద్దేశించి అత్యంత అసాధారణంగా రాజీనామా చేసిన చక్రబర్తీపై బ్యాంక్ ఎలాంటి న్యాయపరమైన చర్యలు తీసుకోబోవడం లేదని, నష్టపరిహారం కూడా కోరడం లేదని రిపోర్టు చేసింది. బ్యాంక్ అంతర్గత సమీక్షపై దృష్టి సారించనుందని, లిటిగేషన్ మార్గం ఎంచుకోవడం లేదని సమాచారం. అయితే బ్యాంక్ బోర్డు ఆదేశాల మేరకు ఎక్స్‌టర్నల్ లా ఫర్మ్ స్వతంత్రంగా గవర్నెన్స్ ప్రాసెస్‌లు, అకౌంటబిలిటీ, ఇంటర్నల్ కంట్రోల్స్‌ను పరిశీలిస్తున్నాయి. గవర్నెన్స్ మెకానిజం, ఓవర్‌సైట్ ఫ్రేమ్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. చక్రబర్తీ రాజీనామా తర్వాత బ్యాంక్ ప్రతిష్టపై కొంత ప్రభావం ఉన్నప్పటికీ, ప్రస్తుతం న్యాయపరమైన చర్యలు లేవని రిపోర్టులు సూచిస్తున్నాయి. లైవ్‌మింట్ ఈ రిపోర్టు ధృవీకరణ కోసం బ్యాంక్ అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తోంది. బ్యాంక్ ఏదైనా అధికారిక సమాచారం ఇస్తే ఈ వార్తను అప్‌డేట్ చేస్తాం. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ గవర్నెన్స్ వ్యవస్థను మరింత బలపరచడానికి ఈ అంతర్గత సమీక్ష కీలకమవుతుందని బ్యాంక్ వర్గాలు భావిస్తున్నాయి. చక్రబర్తీ రాజీనామా ఘటన బ్యాంక్ ఆంతరిక వ్యవస్థలను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది.

# నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం నష్టాల్లో కదలాడుతున్నాయి. ఈరోజు ఉదయం 9:29 గంటల సమయానికి నిఫ్టీ 431 పాయింట్లు నష్టపోయి 22,247 వద్దకు చేరుకుంది. సెన్సెక్స్ 1,411 పాయింట్లు దిగజారి 71,741 వద్ద ట్రేడవుతోంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ ఉద్రిక్తతలు, చమురు ధరలలో భారీ పెరుగుదల, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు మార్కెట్‌పై ఒత్తిడి తెచ్చాయి. ఇన్వెస్టర్లు అమ్మకాల ఒత్తిడికి లోనవుతున్నారు. బ్యాంకింగ్, ఆటో, ఎనర్జీ రంగాల స్టాక్స్‌లో ఎక్కువ నష్టాలు నమోదవుతున్నాయి. మార్కెట్ ఓపెనింగ్ సమయంలోనే సూచీలు భారీ నష్టాల్లో ప్రారంభమయ్యాయి. యుద్ధం కారణంగా ఏర్పడిన అనిశ్చితి, రూపాయి విలువలో క్షీణత, FIIల అమ్మకాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఇంట్రాడేలో మరింత నష్టాలు నమోదవుతున్నాయి. ప్రస్తుతం మార్కెట్ ట్రెండ్ ప్రతికూలంగా ఉంది. యుద్ధం త్వరగా ముగిసి, చమురు ధరలు స్థిరపడితే మాత్రమే మార్కెట్ కోలుకోవడానికి అవకాశం ఉంటుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇన్వెస్టర్లు జాగ్రత్తగా ఉండాలని, హెచ్చుతగ్గులను గమనించి నిర్ణయాలు తీసుకోవాలని సలహా ఇవ్వబడుతోంది.

## పవర్ గ్రిడ్ సీఎండీగా బుర్రా వంశీ రామ మోహన్

**డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) నుంచి సీఎండీ పదవి వరకు ప్రయాణం**

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** మహారత్న కంపెనీ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (పీజీసీఐఎల్)కు కొత్త చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా బుర్రా వంశీ రామ మోహన్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఈ సంస్థలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్)గా పనిచేసిన రామ మోహన్, సంస్థ అంచెలంచెలుగా ఎదిగి టాప్ పదవికి ఎదిగారు. 1993లో పవర్ గ్రిడ్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా చేరిన రామ మోహన్, సంస్థలోని వివిధ స్థాయిల్లో ముఖ్యమైన బాధ్యతలు నిర్వహించి, చివరికి సీఎండీగా ఎదిగారు. హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ), హార్వర్డ్ మేనేజ్‌మెంట్ మెంటర్ (హెచ్ఎంఎం), గురుగ్రామ్‌లోని మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (ఎండీఐ) వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల నుంచి మేనేజ్‌మెంట్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమాలు పూర్తి చేశారు. పవర్ సెక్టర్‌లో దశాబ్దాల అనుభవం ఉన్న రామ మోహన్ నాయకత్వంలో పవర్ గ్రిడ్ మరింత బలోపేతం కానుందని సంస్థ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా విద్యుత్ సంక్రమణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా, విస్తరించడంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఈ నియామకంతో పవర్ గ్రిడ్‌లో కొత్త ఊపిరి వీస్తుందని, రామ మోహన్ అనుభవం, నైపుణ్యం సంస్థ అభివృద్ధికి ఉపయోగపడతాయని పరిశ్రమ వర్గాలు అంటున్నారు.

## మాల్దా హోస్టేజ్ ఘటనలో 'మాస్టర్‌మైండ్' మొఫక్కరుల్ ఇస్లామ్ అరెస్టు

**జ్యుడీషియల్ అధికారులను ఘెరావ్ చేసిన కుట్రదారుడు**

**కోల్‌కతా/మాల్దా, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా జిల్లాలో జ్యుడీషియల్ అధికారులను హోస్టేజ్‌గా చేసి ఘెరావ్ చేసిన సంచలన ఘటనకు 'మాస్టర్‌మైండ్'గా గుర్తించబడిన మొఫక్కరుల్ ఇస్లామ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. బాగ్‌డోగ్రాలో ఈ అరెస్టు జరిగింది. మాల్దా జిల్లాలో జ్యుడీషియల్ అధికారులపై హోస్టేజ్ ఘటన జరిగిన తర్వాత పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో మొఫక్కరుల్ ఇస్లామ్ కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. సోషల్ మీడియా, స్థానిక నెట్‌వర్క్‌ల ద్వారా కుట్రను రూపొందించి, జ్యుడీషియల్ అధికారులను ఘెరావ్ చేయడానికి ప్రణాళికలు వేసినట్లు పోలీసులు తెలిపారు. మొఫక్కరుల్ ఇస్లామ్ స్థానికులతో సంబంధాలు ఏర్పరచుకుని, వారిని ఉసికొల్పి ఈ ఘటనకు దారి తీసినట్లు దర్యాప్తు అధికారులు వెల్లడించారు. ఘటనలో పాల్గొన్న ఇతరులను కూడా గుర్తించి అరెస్టు చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఈ అరెస్టుతో మాల్దా హోస్టేజ్ ఘటనపై దర్యాప్తు మరింత వేగం పుంజుకుంది. పోలీసులు మొఫక్కరుల్ ఇస్లామ్‌ను బాగ్‌డోగ్రా నుంచి అరెస్టు చేసి, మాల్దాకు తరలించారు. ఇతర నిందితులను గుర్తించడానికి విస్తృత దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. జ్యుడీషియల్ అధికారుల భద్రతపై మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ సంఘటన గుర్తు చేస్తోంది.

## బురఖా ధరించి జ్యువలరీ షాపులో దోపిడీ

- గన్ చూపించి బంగారు నగలు అపహరన.. సీసీటీవీ ఫుటేజ్ వైరల్

**లక్నో/అయోధ్య, (జనంసాక్షి) :** బురఖా ధరించిన ఒక మహిళ జ్యువలరీ షాపులోకి వచ్చి బంగారు ఆభరణాలను కొనుగోలు చేస్తానని పేరుతో పరిశీలించి, అకస్మాత్తుగా గన్ చూపించి నగలు అపహరించి పారిపోయింది. ఈ సంఘటన ఉత్తరప్రదేశ్ అయోధ్య జిల్లాలో గురువారం మధ్యాహ్నం జరిగింది. ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్ సోషల్ మీడియాలో వైరల్ అవడంతో సంచలనం సృష్టించింది. రుదౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని అగర్వాల్ కాంప్లెక్స్‌లో ఉన్న జ్యువలరీ షాపులోకి బురఖా ధరించిన మహిళ వచ్చింది. కొన్ని బంగారు నగలను పరిశీలించి, ఉన్నట్టుండి తుపాకీ చూపి ంచి ట్రేలో ఉన్న నగలు తీసుకుని పారిపోయింది. షాపు యజమాని షాక్ అయి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించి నిందితురాలిని గుర్తించినట్లు తెలిపారు. ఆమెను త్వరలో అరెస్టు చేస్తామని అధికారులు ప్రకటించారు. నిందితురాలు ఉపయోగించిన తుపాకీ నకిలీ కావచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ దోపిడీ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవడంతో నెటిజన్లు తీవ్ర స్పందన వ్యక్తం చేస్తున్నారు. బురఖా ధరించి దోపిడీకి పాల్పడటం భద్రతా వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. పోలీసులు నిందితురాలి గుర్తింపు, దోపిడీలో ఉపయోగించిన వాహనం, సహాయకులు ఉన్నారా అనే అంశాలపై దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన అయోధ్యలో భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది.

## నేపాల్‌లో క్రిప్టో మోసం.. చైనా యువకుడు అరెస్టు

**కాఠ్మండు, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** నేపాల్‌లో కోట్ల రూపాయల విలువైన క్రిప్టోకరెన్సీ మోసం కేసులో ఒక చైనా యువకుడు అరెస్టు చేయబడ్డాడు. జూయి–యెంగ్ అనే ఈ చైనా యువకుడు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా స్థానిక నేపాల్ ప్రజలను సంప్రదించి, ఆకర్షణీయమైన ఆఫర్లు చూపించి వారి నమ్మకం సంపాదించి మోసం చేశాడని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. నేపాల్ పోలీసులు ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నారు. జూ యి–యెంగ్ సోషల్ మీడియా ద్వారా స్థానికులతో సంబంధాలు పెట్టుకుని, క్రిప్టోకరెన్సీలో భారీ లాభాలు ఇస్తామని ఆకర్షించి, డబ్బు మోసం చేశాడని అధికారులు తెలిపారు. ఈ మోసం ద్వారా కోట్ల రూపాయలు సంపాదించినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. పోలీసులు జూ యి–యెంగ్‌ను అరెస్టు చేసి, మరిన్ని వివరాల కోసం దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇతర సహాయకులు ఉన్నారా, ఎంత మంది బాధితులు ఉన్నారు అనే అంశాలపై దృష్టి సారించారు. ఈ ఘటన నేపాల్‌లో క్రిప్టో మోసాలు పెరుగుతున్నట్లు మరోసారి హెచ్చరికగా మారింది. స్థానికులు సోషల్ మీడియా ఆఫర్లపై నమ్మకం పెట్టకుండా, ఎలాంటి ఆర్థిక లావాదేవీలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సలహా ఇచ్చారు. ఈ కేసు నేపాల్‌లో క్రిప్టోకరెన్సీ మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది.

### ఇరాన్ చమురు ట్యాంకర్ గమ్యం...

# భారత్‌కు బదులు చైనా వైపు

- 'పింగ్ షున్' నౌక వడినార్‌కు రాకుండా డోగియింగ్‌కు మళ్లింది
- 6 లక్షల బ్యారెళ్ల చమురు లోడ్‌తో ఖర్గ్ ద్వీపం నుంచి బయలుదేరిన నౌక
- చమురు ధరలు తగ్గాలని అమెరికా 30 రోజులు ఆంక్షలు సడలించిన నేపథ్యం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** భారత్‌కు రావాల్సిన ఇరాన్ ముడి చమురు ట్యాంకర్ 'పింగ్ షున్' తన గమ్యస్థానాన్ని మార్చుకొని చైనా వైపు వెళుతున్నట్లు షిప్ ట్రాకింగ్ వెబ్‌సైట్ కెప్లర్ వెల్లడించింది. ఈ నెల 4న గుజరాత్‌లోని వడినార్ నౌకాశ్రయానికి చేరుకోవాల్సిన ఈ ట్యాంకర్ ప్రస్తుతం చైనాలోని డోగియింగ్ వైపు మళ్లినట్లు సంకేతాలు చూపిస్తున్నాయి. మార్చి 4న ఖర్గ్ ద్వీపం వద్ద ట్యాంకర్‌లోకి చమురు లోడింగ్ చేశారు. దాదాపు 6 లక్షల బ్యారెళ్ల చమురు ఉండొచ్చని కెప్లర్ అంచనా వేసింది. ఈ సమయంలో ఇరాన్ చమురు నౌక అనూహ్యంగా చైనా వైపు మళ్లడం గమనార్హం. గతంలో భారత్ ఇరాన్ చమురుకు ప్రధాన కొనుగోలుదారుగా ఉండేది. ఒకానొక సమయంలో మొత్తం చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా సుమారు 11.5 శాతంగా ఉండేది. 2018లో భారత్ రోజుకు సుమారు 5.18 లక్షల బ్యారెళ్ల ఇరాన్ చమురును దిగుమతి చేసుకోగా, మే 2019 నాటికి అది రోజుకు 2.68 లక్షల బ్యారెళ్లకు తగ్గింది. ఆ తర్వాత అమెరికా ఆంక్షల కారణంగా ఇరాన్ నుంచి చమురు దిగుమతులు పూర్తిగా తగ్గిపోయాయి. ప్రస్తుత సంక్షోభం నేపథ్యంలో చమురు ధరలు తగ్గాలన్న ఉద్దేశంతో ఇరాన్ చమురు కొనుగోళ్లపై అమెరికా ఆంక్షలను తాత్కాలికంగా (30 రోజుల పాటు) ఎత్తివేసింది. దీంతో 2019 తర్వాత మొదటిసారి ఇరాన్ నౌక భారత్ వైపు బయలుదేరిన ట్లు కెప్లర్ ఇటీవల తెలిపింది. అయితే, ఆ నౌక ఇప్పుడు చైనా వైపు మళ్లడం ఆందోళన కలిగిస్తోంది.
నౌక తన గమ్యస్థానానికి వెళ్లే దారులను మార్చుకొని ఉండే అవకాశం కూడా ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఇరాన్–చైనా మధ్య చమురు వాణిజ్యం ఎక్కువగా జరుగుతోంది. భారత్ ఇరాన్ చమురును దిగుమతి చేసుకోవడం ఇప్పటికీ అమెరికా ఆంక్షల వల్ల సంక్లిష్టంగా ఉంది.
ఈ పరిణామాలు పశ్చిమాసియా యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో చమురు సరఫరా గొలుసులో మార్పులను సూచిస్తున్నాయి. భారత్ చమురు దిగుమతుల వైవిధ్యీకరణపై ఇప్పటికే దృష్టి సారించింది. అయితే, ఇరాన్ చమురు ట్యాంకర్ గమ్యం మార్పు రాబోయే రోజుల్లో చమురు మార్కెట్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు

### అమలులో 'లితానీ' ప్రణాళిక

- దక్షిణ లెబనాన్‌లో బఫర్ జోన్ సృష్టి లక్ష్యం
- లితానీ నది వరకు భూభాగం ఆక్రమణకు పావులు
- 1,100 మంది మృతి - లక్షలాది మంది నిరాశ్రయులు
- లెబనాన్ అధ్యక్షుడు తీవ్ర ఆందోళన
- 10-15% భూభాగం కోల్పోయే ప్రమాదం



**బీరుట్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** గాజాలో 55 శాతం భూభాగాన్ని అధీనంలోకి తీసుకున్న ఇజ్రాయెల్ ఇప్పుడు దక్షిణ లెబనాన్‌పై దృష్టి సారించింది. గాజా తరహాలో లెబనాన్‌లోనూ 'బఫర్ జోన్' సృష్టించే దిశగా ఇజ్రాయెల్ పావులు కదుపుతోందని లెబనాన్ ఆరోపిస్తోంది. ఇజ్రాయెల్ ఉత్తర సరిహద్దు నుంచి దక్షిణ లెబనాన్‌లోని లితానీ నది మధ్య భూభాగాన్ని పూర్తిగా నియంత్రణలోకి తెచ్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇరాన్ యుద్ధంపై ప్రపంచ దృష్టి ఉన్న సమయంలో ఇజ్రాయెల్ వ్యూహాత్మకంగా లెబనాన్‌పై భీకర దాడులు చేస్తోంది. రాజధాని బీరుట్ సహా పలు ప్రాంతాలపై విరుచుకుపడుతోంది. ఈ దాడుల్లో ఇప్పటివరకు 1,100 మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షల సంఖ్యలో ప్రజలు తమ స్వస్థలాలను వీడి పారిపోతున్నారు.

**'లితానీ' ప్రణాళిక ఏమిటి?**

లితానీ నది పూర్తిగా లెబనాన్ దేశంలోనే ప్రవహిస్తుంది. ఇది ఇజ్రాయెల్ ఉత్తర సరిహద్దుకు సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. దక్షిణ లెబనాన్‌ను మిగిలిన లెబనాన్ నుంచి వేరు చేసే సహజ సరిహద్దుగా ఈ నది కనిపిస్తుంది. ఈ ప్రాంతంలో హెజ్బొల్లా మిలిటెంట్లు, వారి ఆయుధాలు ఉండకూడదని ఇజ్రాయెల్ అంటోంది. అందుకే హెజ్బొల్లా స్థావరాలు, లితానీపై వంతెనలు, గ్రామాల్లోని ఇళ్లను ధ్వంసం చేసి భద్రతా జోన్ ఏర్పాటు చేయాలని భావిస్తోంది.
లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ ఈ దాడులను తీవ్రంగా ఖండించారు. దక్షిణ లెబనాన్‌ను దేశం నుంచి వేరు చేసి శాశ్వత ఆక్రమణ చేయడానికి ఇజ్రాయెల్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ ప్రణాళిక అమలైతే లెబనాన్ 10 నుంచి 15 శాతం భూభాగం కోల్పోయే ప్రమాదం ఉందని తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. 2023 అక్టోబర్ 7న హమాస్ దాడి తర్వాత ఇజ్రాయెల్ ఉత్తర సరిహద్దుపై హెజ్బొల్లా దాడులు చేసే అవకాశం ఉందని భయపడుతోంది. హెజ్బొల్లాను లితానీ నది అవతలకు పరిమితం చేస్తే ఉత్తర ఇజ్రాయెల్ ప్రజలు సురక్షితంగా ఉంటారని భావిస్తోంది. హెజ్బొల్లా దాడుల వల్ల ఉత్తర ఇజ్రాయెల్‌లోని 60,000 నుంచి 80,000 మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి వెళ్లిపోయారు. వీరంతా సురక్షితంగా తమ స్వస్థలాలకు చేరాలంటే లితానీ నదే కొత్త సరిహద్దు కావాలని ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ ప్రకటించారు. గాజాలోని కీలక నగరాలను ధ్వంసం చేసినట్లే దక్షిణ లెబనాన్ గ్రామాలను నేలమట్టం చేస్తోంది. లితానీ నదిపై ఉన్న 7 వంతెనలను ఇటీవల కూల్చివేసింది. ఇజ్రాయెల్, హెజ్బొల్లా మధ్య నలిగిపోతున్న లెబనాన్ ప్రభుత్వం చర్చలకు సిద్ధమని ప్రకటించింది. అయితే ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తూనే ఉంది. హెజ్బొల్లా కార్యకలాపాలను చట్టవిరుద్ధం అని ప్రకటించినా, దాడులు ఆపడం లేదు. ఈ పరిస్థితి లెబనాన్‌ను తీవ్ర సంక్షోభంలోకి నెట్టేస్తోంది.

# డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా బంద్ విజయవంతం

- సంపూర్ణ మద్దతు ప్రకటించిన అన్ని వర్గాల ప్రజలు
- ఆందోళనలో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హుజురాబాద్, (జనంసాక్షి) :** హుజురాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లి-- గణేష్ నగర్ ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పాటు చేయతల పెట్టిన డంపింగ్ యార్డ్ కు రద్దు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ హుజురాబాద్ లో విజయవంతం అయ్యింది. గత 12 రోజులుగా హుజురాబాద్ పట్టణంలో డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి స్పందన రాకపోవడంతో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ ప్రాంత ప్రజల, రైతుల ప్రయోజనం కోసం డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్ బంద్ కు పిలుపునివ్వగా వర్తక వ్యాపార సంఘాలు, హోటల్లు, టిఫిన్ సెంటర్లు, పెట్రోల్ బంక్ లు, నాయిబ్రాహ్మణ సంఘాలు, ఆటో కార్మికులు స్వచ్ఛందంగా బంద్ కు మద్దతు ఇచ్చాయి. అన్ని వర్గాల ప్రజలు బంద్‌కు సహకరించడంతో హుజురాబాద్ పట్టణం అంతా బోసిపోయింది. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రజలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి బంద్ ను సంపూర్ణంగా జరిగే విధంగా ప్రయత్నించారు. హుజురాబాద్ బంద్ కు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఇది ప్రజల కోసం రాజకీయాలకతీతంగా జరుగుతున్న బంద్ అని వివరించారు. పట్టణంలో వందలాది బైకులపై ఎమ్మెల్యే, అనుచరులు పట్టణమంతా ర్యాలీ నిర్వహించారు. చౌరస్తాల వద్ద నినాదాలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ టౌన్ సిఐటీ కరుణాకర్ ఇతర సిబ్బందితో కలిసి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలతో కలిసి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరసన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజల నుండి వచ్చే నిరసనను గుర్తించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# బొమ్మకల్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరికీ స్వల్ప గాయాలు.. ఇద్దరు యువకులు మృతి
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్ బ్యూరో, (జనంసాక్షి) :** కరీంనగర్ లోని బొమ్మకల్ శివారులో గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గురువారం రాత్రి సుమారు 10:15 గంటల ప్రాంతంలో తీగలవంతెన వైపు నుండి అతివేగంతో వస్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు (నెం. టిఎస్ 02 ఇ 3223), బొమ్మకల్ శివారులోని సమీర్ దాబా ముందు పార్క్ చేసి ఉన్న లారీని (వా.నెం. బిఆర్ 21జిడి 2168) వెనుక నుండి బలంగా ఢీకొట్టిందని, కారు అతివేగంగా ఉండటంతో లారీ కిందకు దూసుకుపోయిందని, కారులో ప్రయాణిస్తున్న నలుగురు యువకులలో ఇద్దరు సయ్యద్ అబ్దుల్ రెహమాన్ (19), సయ్యద్ అతియాబ్ హుస్సేన్ (డ్రైవర్) (21), కరీంనగర్ కు చెందిన వారు మృతి చెందారు. మిగత ఇద్దరు మహమ్మద్ అద్నాన్ (18) తలకు తీవ్ర గాయాలు, మహమ్మద్ అబ్రార్ (20) స్వల్ప గాయాలతో కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని రూరల్ ఏసీపీ తెలిపారు.

**సి.పి. పర్యవేక్షణ**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారం స్వయంగా ఘటనా స్థలాన్ని సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును స్థానిక రూరల్ ఏసీపీ విజయ కుమార్, రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి లను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో పరిస్థితి ప్రశాంతంగా ఉందని, అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని రూరల్ పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రూరల్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# కరీంనగర్‌లో ఏప్రిల్ 4న అథ్లెటిక్స్ ఎంపికలు

**కరీంనగర్ టౌన్(జనంసాక్షి):** జిల్లా స్థాయి ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్ ఎంపికలు ఏప్రిల్ 4న స్థానిక రీజినల్ స్పోర్ట్స్ స్కూల్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్ తెలిపారు. ఖ-20 బాలబాలికలు, మెన్ ఉమెన్ విభాగాల్లో ఎంపికలు జరుగుతాయి. ఎంపికైన క్రీడాకారులు ఏప్రిల్ 11,12 తేదీలలో హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. పాల్గొనదలచిన వారు ఏప్రిల్ 4న మధ్యాహ్నం 3 గంటలకు జనన ధృవీకరణ పత్రం లేదా 10వ తరగతి మెమోతో హాజరు కావాలని సూచించారు.

# పెళ్లి చేసుకుంటానని నమ్మించి వేధింపులు

## యువతికి ఫిర్యాదు

**ఉప్పల్, (జనంసాక్షి):** పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసి వేధింపులకు గురిచేసిన ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రామంతాపూర్‌కు చెందిన 22 ఏళ్ల యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువతి తెలిపిన వివరాల ప్రకారం, సాయిచరణ్ అనే వ్యక్తి పెళ్లి చేస్తానని నమ్మించి కొంతకాలంగా తనను మోసం చేస్తూ వస్తున్నాడని ఆరోపించింది. పెళ్లి విషయాన్ని ప్రస్తావించగానే అతడు తప్పించుకోవడంతో పాటు మానసికంగా వేధింపులకు గురిచేశాడని పేర్కొంది. ఈ వ్యవహారంపై బాధితురాలు ఉప్పల్ పోలీసులను ఆశ్రయించగా, వారు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# నారాయణపూర్ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర (జనంసాక్షి) :** మండలంలోని నారాయణపూర్ గ్రామంలో పదిహేను రోజులలో పర్యటించి గ్రామస్తుల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ముంపు బాధితుల సమస్యను పరిష్కరిస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శుక్రవారం మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలోని ప్రజా కార్యాలయంలో నారాయణపూర్ రిజర్వాయర్ కింద ఇండ్లు కోల్పోయి పరిహారం మంజూరైన లబ్ధిదారులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నారాయణపూర్ గ్రామస్తులను దశలవారీగా ఆదుకోవడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి గ్రామస్తులు ఆందోళనకు గురి కావద్దని సూచించారు. రిజర్వాయర్ క్రింద ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామడుగు మల్లేశం,బాబు మల్లేశం,బుర్ర కిరణ్, గడ్డం కార్తిక్,రాగుల మల్లయ్య, నరాల శ్రీనివాస్,లోకిని తిరుపతి,బాబు నవిన్ పాల్గొన్నారు.

# తుమ్మిడికుంటను సందర్శించిన సీఎం



**హైదరాబాద్, (జనంసాక్షి) :** మాదాపూర్‌లోని తుమ్మిడికుంట చెరువు పునరుద్ధర ణ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. హైటెక్స్ లో జరుగుతున్న టెక్స్టైల్ సదస్సులో పాల్గొని తిరిగి వస్తున్న క్రమంలో తుమ్మిడికుంటను సం దర్శించారు. చెరువు చుట్టు తిరిగి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఆక్రమణల కారణంగా తుమ్మిడి కుంట చెరువు 14 ఎకరాలకు కుంచించుకుపోయింది. చెరువుల పునరుద్ధరణలో భాగంగా ఆక్రమ ణలను తొలగించి 28.05 ఎకరాలకు విస్తరించారు. తుమ్మిడి కుంట పునరుద్ధరణ కోసం 20 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.

# కనీవినీ ఎరుగని రీతిలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**చొప్పదండి ఎమ్మెల్యే, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** 5న ఆదివారం కరీంనగర్లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు 119 జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం తరపున జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కనీవినీ ఎరగని రీతిలో ఘనంగా జరుపుకుందామని చొప్పదండి ఎమ్మెల్యే, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈనెల 5వ తేదీన జరగనున్న మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, దళిత సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మీడియాతో మాట్లాడుతూ.. 5న కరీంనగర్ సివిల్ హాస్పిటల్ పక్కన జగ్జీవన్ రావు విగ్రహం వద్ద నిర్వహించే వేడుకలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు, వివిధ గ్రామాల నుంచి దళితులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించాలని పేర్కొన్నారు. ఈసారి గతం 14న భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, ప్రతినిధులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఏప్రిల్ నెలాఖరు నాటికి అయ్య చెరువు రీ- మోడలింగ్ పనుల్లో 50 శాతం పూర్తి చేయాలి



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని ముత్తారం ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులు సమయానికి నాణ్యతతో పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో కోటి రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను, మంథని పట్టణం లోని అయ్య గారి చెరువు రీ మోడలింగ్ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో అభివృద్ధి పనులు సమయానికి, నాణ్యతతో పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ముత్తారం మండలంలోని దర్యాపూర్ మోడల్ స్కూల్ లో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1 కోటి నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనుల ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి పై సమగ్రంగా ఆరా తీసి, ఇప్పటికే ఆమోదించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదనపు పనుల కోసం మరిన్ని నిధులు అవసరమైతే వెంటనే అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని, అంచనాలు అందిన వెంటనే అవసరమైన అదనపు నిధులను మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం మంథని మున్సిపాలిటీ పరిధిలోని అయ్యగారి చెరువు రీ-మోడలింగ్ పనులను కలెక్టర్ పరిశీలించారు. చెరువు పునర్నిర్మాణ పనులను వచ్చే సోమవారం నుంచి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి ప్రతిపాదిత పనుల్లో కనీసం 50 శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనులు వేగవంతంగా, నాణ్యతతో కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎదుగుదలకు పేదరికం అడ్డు కాదు

## నిరూపించిన మారుమూల తాండ యువతి



**నిజామాబాద్ (జనంసాక్షి):** కష్టపడి చదివితే సాధించలేనిది ఏమీ లేదని ఎదుగుదలకు పేదరికం అడ్డు కాదని నిరూపించింది నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం కొండాపూర్ గ్రామం సర్పంచ్ తండా కి చెందిన యువతి మాలవత్ సుగుణ. పట్టుదలతో చదివి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్లర్క్ ఉద్యోగాన్ని సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. పేద కుటుంబంలో జన్మించిన ఆమె, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే చదువును కొనసాగించి ఈ స్థాయికి చేరుకోవడం గమనార్హం. సుగుణ చిన్ననాటి నుంచే ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, తన లక్ష్యంపై దృష్టి పెట్టి కృషి చేసింది. పోటీ పరీక్షల్లో విజయం సాధించి బ్యాంకింగ్ రంగంలో అడుగుపెట్టడం ఆమె పట్టుదలకు నిదర్శనం. ఈ విజయంతో ఆమె తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు గర్వకారణంగా నిలిచింది. అదనంగా,ఆమెకు సొంత జిల్లా అయిన నిజామాబాద్‌లోనే పోస్టింగ్ రావడం మరింత సంతోషకరం. స్థానిక ప్రజలు,బంధుమిత్రులు ఆమె విజయాన్ని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మాలవత్ సుగుణ సాధించిన ఈ విజయం సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇస్తోంది పరిస్థితులు ఎలా ఉన్నా, కష్టపడి ప్రయత్నిస్తే విజయాన్ని సాధించవచ్చని ఆమె మరోసారి నిరూపించారు.

# అభిమానుల కోసం ఐపీఎల్ ఫ్యాన్ పార్క్




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** ఐపీఎల్ క్రికెట్ అంటే ఇష్టపడని అభిమానులు ఉండరు. పట్టణాలలోని స్టేడియంలోకి వెళ్లి చూసి ఆనందించే అవకాశం తక్కువ మందికే ఉంటుంది. కానీ దేశవ్యాప్తంగా స్టేడియంలోకి వెళ్లి చూడాలని నిరాశ చెందే అభిమానుల కోసం దేశవ్యాప్తంగా 50 నగరాలలో ఈ ఐపిఎల్ ఫ్యాన్ పార్కులు ఏర్పాటు చేసినట్లు బీసీసీఐ ఆపరేషన్ మేనేజర్ వికాస్ పండిట్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ గురించి వివరించారు. జిల్లా కేంద్రంలో ఈ ఫ్యాన్ పార్క్ ఏర్పాటు చేయడం ఇది నాలుగవ సారి అని ఆయన తెలిపారు. ఎటువంటి రుసుము చెల్లించకుండా ప్రత్యక్ష అనుభూతిని పొందవచ్చు అని తెలిపారు. ఈ ఫ్యాన్ పార్కులో ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని కేవలం 100 రూపాయలకు తక్కువ ఛార్జీలు విధించబడతాయని తెలిపారు. ఇట్టి ఫ్యాన్ పార్క్ లో శని ఆదివారాలలో జరిగే ఐపీఎల్ మ్యాచ్లు బిగ్ స్క్రీన్ పైన లైవ్ మ్యాచ్‌లు చూపించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ వెంకట్ రెడ్డి,ఈవెంట్ మేనేజర్ దీపక్ దాస్, అజ్మత్ షేఖ్, తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఇంట్లో చోరీ బంగారం,వెండి, నగదు అపహరణ



**యాచారం, (జనంసాక్షి):** నందివనపర్తిలో కానిస్టేబుల్ వెంకటేష్ ఇంట్లో దొంగతనం జరిగింది. ఫంక్షన్ కోసం కుటుంబ సభ్యులు ఊరు వెళ్లి వచ్చేసరికి ఇంట్లో ఉన్న రూ.65 వేల నగదు, రెండున్నర తులాల బంగారం, 20 తులాల వెండిని గుర్తుతెలియని దుండగులు అపహరించుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు క్లూస్ టీమ్‌తో సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు.

# హెల్మెట్‌తో తాటి చెట్టు ఎక్కిన గౌడన్న

**భద్రతపై ప్రత్యేక సందేశం ఇచ్చిన గీత కార్మిక**



**ముస్తాబాద్ (జనంసాక్షి):** భద్రతపై చైతన్యం కలిగించే ఒక విశేష ఘటన చోటుచేసుకుంది. గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కేటప్పుడు హెల్మెట్ ధరించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. సాధారణంగా తాటి చెట్లు ఎక్కడం ప్రమాదకరమైన పని కావడంతో, తన భద్రత కోసం ఆయన హెల్మెట్ ఉపయోగించడం స్థానికుల దృష్టిని ఆకర్షించింది. హెల్మెట్ వల్ల లాభాలు తేనెటీగలకు భద్రత , తాటి చెట్టు మీదకి కింద పడ్డ తలకు దెబ్బ తగలకుండా భద్రత ఉంటుంది. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో కొందరు హెల్మెట్ ధరించడం భారంగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. ప్రాణ భద్రత కోసం తాటి చెట్టు ఎక్కేటప్పుడు కూడా హెల్మెట్ ధరించడం ద్వారా, భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదనే సందేశాన్ని ప్రజలకు అందిస్తున్నారు. ఈ ఘటనను చూసిన ప్రతి ఒక్కరు జాగ్రత్త ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రమాదాలు ఎప్పుడు, ఎక్కడ జరుగుతాయో తెలియదు కాబట్టి చిన్న జాగ్రత్త కూడా ప్రాణాలను కాపాడగలదని ఈ ఘటన స్పష్టం చేస్తోంది. ప్రజలు తమ భద్రత కోసం హెల్మెట్ వంటి రక్షణ పరికరాలను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు . ఈ చర్య సమాజానికి ఒక మంచి సందేశంగా నిలుస్తోంది.

# కార్మికుల మౌలిక సమస్యలు పరిష్కరిస్తామని యజమాన్యం హామీ

- జీడికే-11వ గనిపై నిరసన దీక్ష తాత్కాలిక వాయిదా
- కార్మిక సంఘాలకు అభినందనలు..
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి




**గోదావరిఖని, (జనంసాక్షి):** సింగరేణి జీడికే-11వ గనిలో స్థానిక సమస్యలపై గత రెండు నెలలుగా పోరాటం చేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్టు గని అధికార ఘనం ఉండడంతో నిరసన దీక్షకు సిఐటియు పూనుకున్నది. నిరసన దీక్ష ప్రకటన, కరపత్రాలు పంపిణీ, ఆపై దీక్ష కు ఏర్పాట్లు చేయడం, కార్మికుల మద్దతు ఉండడంతో, ఇతర కార్మిక సంఘాలు మద్దతు తెలపడం తో దిగి వచ్చిన అధికారులు, నిన్నటి నుంచి ప్రారంభం అయిన పనులు, సిఐటియు పిలుపు, సాధ్యమైనన్ని సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం అని జీడీకే.11 ఇంక్లైన్ యాజమాన్యం ఇచ్చిన హామీతో దీక్ష తాత్కాలిక వాయిదా విషయమన్నారు. సిఐటియు కృషికి కార్మికులు, అన్ని యూనియన్ల మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దీక్షకి తోడుగా వచ్చిన కార్మికులకు ఇతర సంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలిపిన సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ఎస్‌సి ఈయు (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి ... కార్యక్రమంలో ఎస్‌సిఈయు ఆర్జీ-1 బ్రాంచ్ గౌరవ అధ్యక్షులు అరెపల్లి రాజమౌళి, ఆర్జివన్ బ్రాంచ్ అధ్యక్షులు వంగల శివరామ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి జెల్ల గజేందర్, పిట్ కార్యదర్శి జంగపల్లి మల్లేశ్, ముల్కాల శ్రీకాంత్, జిఎంటి శివ, రాజేందర్ రెడ్డి, జన్నె మహేందర్ రాజుతో పాటు ఎఐటియుసి పిట్ కార్యదర్శి నాయని శంకర్, ఐఎన్‌టియు సి పిట్ కార్యదర్శి గాదె సంపత్, ఎస్‌సిఐటియు పిట్ కార్యదర్శి జంగపల్లి మల్లేశ్, టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శి వంశీ, హెచ్‌ఎంఎస్ పిట్ కార్యదర్శి గాలి కిరణ్ , బి ఎం ఎస్ పిట్ కార్యదర్శి కుమారస్వామి ఐఎఫ్టియు పిట్ కార్యదర్శి చింతల శేఖర్ పాల్గొన్నారు.

# ఇరుకు రహదారితో నిత్యం ట్రాఫిక్ సమస్యలు

- తరచూ నిలిచిపోతున్న భారీ వాహనాలు
- తీవ్ర అవస్థలకు గురవుతున్న ప్రయాణికులు




**గన్నేరువరం, (జనంసాక్షి):** గన్నేరువరం మండలకేంద్రంలో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. మూలమలుపులతో రోడ్డంతా ఇరుకుగా ఉండటంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నరసింహుని రథోత్సవం చవడి వద్ద గ్రామ ప్రజలంతా మొక్కులు చెల్లించేందుకు వచ్చారు. ఆ సమయంలో భారీ వాహనాలు సాంకేతిక సమస్యలతో నిలిచిపోతే గంటల తరబడి ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ప్రమాదకర మలుపులు వద్ద ట్రాఫిక్ సమస్యలు అధికంగా ఉన్నాయి. మలుపుల వద్ద ఏ వాహనమైన ఆగిపోతే ఈ రోడ్డులో ప్రయాణించే వందలాది వాహనాలు ఇరువైపుల నిలిచిపోతుండడంతో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. కరీంనగర్ ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో మరో గత్యంతరం లేక ట్రాఫిక్ క్లియర్ అయ్యేంతవరకు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని ప్రయాణి కులు వాపోతున్నారు. గన్నేరువరం రోడ్డులో ప్రమాదకర మలుపులు వద్ద అయిన రోడ్డును విస్తరించేందుకు ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. గన్నేరువరం మండల కేంద్రంలో డబుల్ రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డు వెడల్పు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# గచ్చిబౌలి పరిధిలో పబ్బుపై దాడి ఎనిమిది మందికి డ్రగ్స్ పాజిటివ్

**శేరిలింగంపల్లి, (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధి పబ్ లో గచ్చిబౌలి పోలీసులు, ఎస్ఓటి విభాగం పోలీసులు(ఈగల్ టీం పోలీసులు) గురువారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో కొండాపూర్‌లోని క్వాక్ ఎరినా పబ్‌లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రాత్రి డిజె బ్లాక్ కాఫీ పేరిట నిర్వాహకులు భారీ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో యువకులు హాజరయ్యారు. ఈ ఈవెంట్ హాజరైన కస్టమర్లను ఈగల్ టీమ్ అధికారులు పరీక్షలు నిర్వహించగా 8 మందికి డ్రగ్స్ పాజిటివ్ ఉన్నట్లు నిర్ధారించారు. డ్రగ్స్ పాజిటివ్ వచ్చిన వారిని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గచ్చిబౌలి పోలీసులు తెలిపారు.

## చలించిన శంకర్ హృదయం..
# పరిమళించిన మానవత్వం
## ఒకే రోజు రేషన్ కార్డు... రేషన్ బియ్యం



• వృద్ధురాలి సమస్యలను తీర్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
• హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలోని వృద్ధురాలు లక్ష్మమ్మ(70) చాలాకాలంగా రేషన్ కార్డు లేక ఇప్పటివరకు కనీసం రేషన్ బియ్యాన్ని కూడా తీసుకోలేదు. అయితే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి వెళ్లగా అక్కడే ఉన్న లక్ష్మమ్మ అనే వృద్ధురాలు ఎమ్మెల్యేతో తన గోడు వెళ్ళబోసుకుంది. తనకు 70 సంవత్సరాలు ఉన్నా రేషన్ కార్డు లేదని పెన్షన్ కూడా లేదని ఇల్లు లేదని దయచేసి ఇప్పించాలని ఎమ్మెల్యేను వేడుకుంది. వృద్ధురాలి అవస్థలు చూసి చలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే అధికారులతో మాట్లాడి వెంటనే రేషన్ కార్డును మంజూరు చేయించారు. ఒకే రోజులో రేషన్ కార్డును మంజూరు చేయించి వృద్ధురాలు లక్ష్మమ్మకు తన చేతితో రేషన్ బియ్యాన్ని అందజేశారు. తనవంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు నాయకులు ఉన్నది పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేయడానికేనని బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. పెన్షన్లను గాలికొదిలేసి వృద్ధుల అవస్థలకు కారణమయ్యారన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామన్నారు. లక్ష్మమ్మకు వచ్చే నెల నుండి పెన్షన్ అందించే బాధ్యత తమదన్నారు. ఇందిరమ్మ ఇల్లును కూడా కట్టిస్తామని హామీ ఇచ్చారు.



## పురుగుల మందు తాగి సర్పంచ్ ఆత్మహత్య

**కడెం (జనంసాక్షి):** పురుగుల మందు తాగి సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్న ఘటన కడెం మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం... కడెం మండలంలోని మాసాయిపేట్ గ్రామ సర్పంచ్ దుర్గం లహరిక (28) శుక్రవారం రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. సర్పంచ్ లహరిక కు తమ భర్త రాజేష్ కు అనివార్య కారణాలవల్ల గొడవ జరగగా ఉదయం పురుగుల మందు తాగడంతో అది గమనించిన రాజేష్ హుటాహుటిన ఆస్పత్రికి తమ కారులో తరలించడానికి ప్రయత్నించగా మార్గమధ్యలో కారు అతి స్పీడ్ ఉండడంతో నచ్చన్ ఎల్లాపూర్ గ్రామం వద్ద ట్రాక్టర్ కల్టివేటర్ కిఢీ కొట్టింది. త్రుటిలో ప్రమాదం తప్ప డంతో రాజేష్ కు ఏమి కాలేదు. కానీ లహరిక అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ నిర్ధారించడంతో లహరిక కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు కడెం ఎస్సై పి సాయి కిరణ్ తెలిపారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఒక కుమారుడు ఒక కుమార్తె కలరు.

## కేరళ పరిపాలన గురించి రేవంత్ రెడ్డి మాట్లాడడం సరికాదు

**మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు**



**హయత్ నగర్, (జనంసాక్షి):** కమ్యూనిస్టు ప్రభుత్వం అయిన కేరళ ముఖ్యమంత్రి విజయన్ గురించి తెలంగాణలో 6 గ్యారంటీలు అమలు చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం సరికాదని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు విమర్శించారు. శుక్రవారం మన్సూరాబాద్ లోని సహారా ఎస్టేట్స్ ఉన్న ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన కేరళ ప్రభుత్వంపై విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి నోరు అదుపులో ఉండాలని, ఆయన చెప్పినట్లుగానే కేరళ అఖిలపక్షాన్ని తెలంగాణలో తీసుకొచ్చి ఆరు గ్యారంటీల అమలు తీరుపై మాట్లాడేందుకు దమ్ముందా అని సవాల్ విసిరారు. కేరళ ప్రభుత్వం విద్యా, వైద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో, పంచాయతీరాజ్ వ్యవస్థలో అన్ని రంగాల్లో దేశానికి రోల్ మోడల్ గా కేరళ ఉండడంతోనే కరోనా సమయంలో ప్రజలకు అక్కడి ప్రభుత్వం అండదండగా ఉండడంతోనే రెండోసారి వామపక్ష పార్టీ అధికారంలోకి వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గతంలో తెరాస ఎమ్మెల్యే లు కేరళ ను సందర్శించి వైద్యం విధానాన్ని తెలుసుకుని తెలంగాణలో బస్తీ దావఖానా ను ఏర్పాటు చేశారని, విజయన్ అనుభవం అంత రేవంత్ రెడ్డి వయసు లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీ లో మహిళలకు 2500, వ్యవసాయ కూలీలకు 1200, కళ్యాణ లక్ష్మికి తులం బంగారం, 1,16, 000అమలు అయ్యాయా, వృత్తి సంఘాలు రేవంత్ రాకతో నిర్వీర్యం అయ్యాయని మండి పడ్డారు. ఆరు గ్యారెంటీ లపై ప్రజలు నిలదీస్తారని వాటిని పక్కదోవ పట్టించేందుకు ఎన్నికల వాగ్దానాలను పక్కకు పెట్టి కొత్త వాటిని తీసుకువచ్చి ప్రజలను మభ్యపెడుతు న్నారని, కాంట్రాక్టు ఉద్యోగాలను, ఉద్యోగస్తులను తొలగిస్తున్నారని, మంత్రులు నియోజకవర్గం వరకే పరిమితమవుతున్నారని, మంత్రులు ఉన్న నియోజక వర్గాలకు నిధులు వస్తున్నాయని, అసెంబ్లీలో అధికార పార్టీ ఎమ్మెల్యే చెప్పడం సిగ్గుచేటని అన్నారు.



## ఎన్టిపిసిలో వాహనాల తనిఖీ

**గోదావరిఖని, (జనంసాక్షి) :** ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్.ఐ. టి. ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానాలు విధించడంతో పాటు, నంబర్ ప్లేట్లు లేని పలు వాహనాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ప్రజలు తమ వాహనాలకు సరైన నంబర్ ప్లేట్లు అమర్చుకుని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు కొనసా గుతాయని తెలియజేశారు.

# బృందావన్ కాలనీలో భూముల

## మోసం 30 మంది అరెస్టు

**రాజేంద్రనగర్, (జనంసాక్షి)**నకిలీ పత్రాలు సృష్టించి అమాయక ప్రజల నుంచి భారీ మొత్తంలో వసూలు చేసిన నిందితులను నార్సింగ్ పోలీసులు అరెస్టు చేశారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నార్సింగ్ పరిధిలోని బృందావన్ కాలనీలో భూములపై భారీ మోసం వెలుగులోకి వచ్చింది. నార్సింగి డివిజన్ ఏసీపీ జి.వి. రమణ గౌడ్ పర్యవేక్షణలో ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి వివరాల ప్రకారం, అర్బన్ ల్యాండ్ సీలింగ్ అథారిటీ, లేట్ పి.వి. కుటుంబరావు వారసుల మధ్య ఈ భూములపై హైకోర్టులో వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితిని కొంతమంది దుండగులు దుర్వినియోగం చేసుకుని, 1960--1970 దశాబ్దాల నాటి భూముల విక్రయాల పేరుతో నకిలీ పత్రాలు సృష్టించారు. ఆ పత్రాలను అసలైనవిగా చూపిస్తూ బ్రోకర్లు, ఏజెంట్ల ద్వారా అమాయక ప్రజల నుంచి భారీ మొత్తాలు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 20 కేసులు నమోదు చేసి, సుమారు 30 మందిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు. తాజాగా మార్చి 2న సర్వే నెంబర్ 146 లోని ప్లాట్లు 30, 31, 32, 33లకు చెందిన సుమారు 2000 గజాల భూమిని లేట్ అన్నపూర్ణమ్మ కూర రంగారెడ్డికి అమ్మినట్లుగా నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేయడానికి ప్రయత్నించిన ఘటనలో కూర సమ్మోహన్ రెడ్డి, రాజేంద్ర చారి అనే ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసులో మరికొందరు నిందితులపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఎస్సై శ్రీరామ్ గోపి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

**భూముల కొనుగోలులో ప్రజలు జాగ్రత్త ఇన్స్పెక్టర్ సూచనలు**

భూములు కొనుగోలు సంబంధిత పత్రాలను పరిశీలించాలని, రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ధృవీకరించుకోవాలని పోలీసులు సూచిం చారు. పాత తేదీలతో ఉన్న డాక్యుమెం ట్లపై ప్రత్యేక జాగ్రత్త వహించాలని, తక్కువ ధరకు అమ్ముతున్న భూముల సూచించారు. మోసపో యినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# తరుగు నష్టాన్ని కంపెనీలే భరించాలి

**చికెన్ షాపుల అసోసియేషన్ డిమాండ్**



**మల్కాజిగిరి ఏప్రిల్ 3(జనంసాక్షి):** చికెన్ షాపుల నిర్వాహకుల న్యాయమైన డిమాండ్లను పౌల్ట్రీ సంస్థలు తక్షణమే పరిష్కరించాలని చికెన్ షాపుల అసోసియేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం మల్కాజిగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ నాయకుడు రాజు మాట్లాడారు. ఇటీవల కార్పొరేట్ పౌల్ట్రీ సంస్థల ప్రతినిధులు మీడియాలో చేసిన ప్రకటనలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. కంపెనీలు మాకు లైవ్ కోళ్లనే సరఫరా చేస్తున్నాయి. రవాణాలో భాగంగా రిటైల్ షాపులకు చేరే సరికి ఒక్కో కోడి సుమారు 100 గ్రాముల వరకు బరువు తగ్గుతోంది. ఈ తరుగు వల్ల చిరు వ్యాపారులమైన మేము తీవ్రంగా నష్టపోతున్నాం అని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణాలో జరిగే బరువు తరుగుదల మొత్తాన్ని కంపెనీలే భరించాలి. నిర్వాహకులకు నష్టపరిహారం చెల్లించాలి. వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని పౌల్ట్రీ యజమానులు నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు వెనక్కి తగ్గేది లేదని, పౌల్ట్రీ సంస్థల అధినేతలు స్పందించి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు .

# కళలు మానసిక ప్రశాంతతను ఇస్తాయి

• సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ ఎం రమేష్
• హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైన ఇండియా ఆర్ట్ ఫెస్టివల్




**హైదరాబాద్ (జనంసాక్షి):** అద్భుతమైన కళాఖండాలు.. మౌనంగా సంభాషిస్తూ ఎన్నో ఊసులు చెప్తున్నాయని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ ఎం రమేష్ అన్నారు. మనసుకు ప్రశాంతను ఇచ్చి మరోలోకంలో విహరింపచేసే ఆర్ట్ షోను ప్రతిఒక్కరూ సందర్శించాలని ఆయన సూచించారు. జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ ను ఆయన ప్రారంభించారు. ఈ కళా ప్రదర్శన హైదరాబాద్ నగరంలో కళా స్ఫూర్తిని మరింత ఉత్సాహంగా తీర్చిదిద్దుతుందన్నారు. కళాభిమానులు, కళాకారులు, క్యూరేటర్, రచయితలు ఒకే వేదికపై చేరి ఈ మహోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ ప్రదర్శన, హైదరాబాద్‌లో అతిపెద్ద , చైతన్య భరితమైన కళా సమాహారాల్లో ఒకటిగా ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు పొందింది అని తూడి దేవేందర్ రెడ్డి (మాజీ అధ్యక్షుడు, జూబ్లీ హిల్స్ క్లబ్) అన్నారు. ప్రారంభ రోజునే భారీగా సందర్శకులు హాజరై కార్యక్రమానికి ఉత్సాహాన్ని తెచ్చారు. కలెక్టర్లు, ప్రముఖులు, కళాప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వేదిక సందడిగా మారింది. సుమారు 30 గ్యాలరీల ద్వారా ప్రతిని ధ్యం వహిస్తున్న దాదాపు 300 మంది కళాకారుల 3,000కు పైగా కళాఖండాలు ఇక్కడ ప్రదర్శనలో ఉన్నాయి. చిత్రాలు, శిల్పాలు, మిక్స్ మీడియా, ప్రయోగాత్మక కళాఖండాలు వంటి విభిన్న రూపాల్లో భారతీయ సమకాలీన మరియు సాంప్రదా య కళా వైవిధ్యాన్ని ఈ ప్రదర్శన ప్రతిబింబిస్తోంది. సందర్శకులు నేరుగా కళాకారులు, గ్యాలరీ ప్రతినిధులతో సంభాషించే అవకాశాన్ని పొందుతున్నారు. ఇదికి ప్రత్యేక అనుభవాన్ని అందిస్తూ కళపై లోతైన అవగాహ నను కల్పిస్తోంది. ప్రముఖ కళాకారుల తో పాటు కొత్త ప్రతిభలు కూడా తమ ప్రతిభను ప్రదర్శిం చడం ద్వారా ప్రతి కళాభిమానికీ ఆకర్షణీయంగా మారింది. పలు ఆర్ట్ గ్యాలరీలు తమ శక్తివంతమైన కళాకారుల బృందాలను తీసుకువచ్చి ప్రదర్శనను మరింత సమృద్ధిగా తీర్చిదిద్దాయి. ఈ ఫెస్టివల్ కళా సంభాషణలకు, సాంస్కృతిక మార్పిడి కి, కళాప్రచారం కోసం ఒక ముఖ్య వేదికగా నిలుస్తోంది. ఈ ఫెస్టివల్ ఆదివారం, ఏప్రిల్ 05 వరకు ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుంది. సృజనాత్మకతను ఆస్వాదించడానికి ,అరుదైన కళాఖండాలను సొంతం చేసుకునే చివరి అవకాశంగా ఇది నిలుస్తోంది.

# హరీష్ రావుకు ఘన స్వాగతం



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గి మండలం తిమ్మారెడ్డి పల్లిలో వెలసిన శ్రీగురు లోకానందు సంత్ మహారాజ్ దేవస్థాన జాతర ఉత్సవాలకు వెళ్తున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు షాద్‌నగర్ పట్టణంలో టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే యాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు హైదరాబాద్ నుండి కాన్వాయ్‌లో బయ లుదేరిన హరీష్ రావుకు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే పిలుపు మేరకు నియోజకవర్గంలోని వివిధ మండ లాల నుండి కార్యకర్తలు భారీగా తరలివ చ్చారు. కొత్తూరు నందిగామ కేశంపేట, కొందుర్గు ఫరూఖ్ నగర్, చౌదర్ గూడ మండలాల నుంచి భారీగా కార్యకర్తలు తరలివచ్చారు. హరీష్ రావు రాకతో బీఆర్ఎస్ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనపై పూల వర్షం కురిపిం చారు. ఈ స్వాగత కార్యక్రమం అనంతరం, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కూడా హరీష్ రావుతో కలిసి తిమ్మారెడ్డిపల్లి జాతర ఉత్సవాలకు బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, రాష్ట్ర సహకార సం ఘం మాజీ చైర్మన్ రాజవరప్రసాద్, ఎల్ హెచ్ పిఎస్ నాయకు లు మిట్టు నాయక్, షాద్ నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నటరాజ్, మాజీ కౌన్సిలర్లు నియోజక వర్గ స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంకర పోశారు... తారు మరిచారు!





• కొత్తపల్లి - ఓటాయి క్రాస్ రోడ్డుపై ప్రజల నరకయాతన
• మంత్రి సీతక్క ఆదేశాలూ. ..అధికారుల నిర్లక్ష్యం

**కొత్తగూడ (జనంసాక్షి):** గిరిజన ప్రాంతాల అభివృద్ధి... ఏజెన్సీ పల్లెలకు మహర్దశ' అంటూ పాలకులు చెబుతున్న మాటలు క్షేత్రస్థాయిలో నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. నిధులున్నా నిర్లక్ష్యం, ఆదేశాలున్నా అలసత్వం కొత్తగూడ మండలంలోని ప్రజలకు నడిరోడ్డుపై నరకయాతన తప్పడం లేదు. మహబూబాద్ జిల్లా ములుగు నియోజకవర్గం కొత్తగూడ మండల ంలోని కొత్తపల్లి నుండి ఓటాయి క్రాస్ వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులే ఇందుకు సజీవ సాక్ష్యం. ఏజెన్సీ ప్రాంతాల్లో నాణ్యమైన రోడ్లు నిర్మించాలని మంత్రి సీతక్క సుమారుగా 6 కోట్ల 9లక్షల నిధులు మంజూరు చేసి స్వయంగా ఆదేశాలు జారీ చేసినా, ఇక్కడి అధికారుల అసమర్థత వల్ల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. రోడ్డుపై కంకర పోసి నెలలు గడుస్తున్నా... దానిపై తారు వేయాలన్నస్పృహ అధికారులకు గమనార్హం.

**తేలిన కంకర... నిత్యం ప్రమాదాలు...!**

రోడ్డు నిర్మాణంలో భాగంగా కాంట్రాక్టర్లు, అధికారులు కేవలం కంకర పోసి చేతులు దులుపుకున్నారు. రోడ్డుపై భారీ ఎత్తున రాళ్లు తేలి ఉండటంతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్డుపై వెళ్లాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. కంకరపై వాహనాలు అదుపు తప్పి స్కిడ్ అవుతుండటంతో ఇప్పటివరకు అనేకమంది కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. కాళ్ళు,చేతులకు గాయలతో ఆసుపత్రుల పాలైనా అధికారుల్లో మాత్రం చలనం లేదు. ప్రజల ప్రాణాలు గాల్లో దీపాల్లా మారినా పట్టించుకోరా అంటూ స్థానికులు మండిపడుతున్నారు. ఏజెన్సీలో తీరు మారని అధికార వ్యవస్థ సాక్షాత్తూ మంత్రి సీతక్క ఆదేశించినా ఇక్కడి అధికారుల తీరు మారకపోవడం గమనార్హం. ఏజెన్సీ ప్రాంతాల్లో పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారులు మాత్రం కుంభకర్ణ నిద్రపోతున్నారు. కాంట్రాక్టర్ల అలసత్వం, అధికారుల పర్యవేక్షణలోపం ఈ రోడ్డు పనులు అధ్వాన్నంగా మారాయనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రజాఆగ్రహం ...! కంకర రాళ్లతో ద్విచక్ర వాహనాల పంచర్లతో హరిగోశలు పడుతున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు నిద్రమత్తు వదిలి తక్షణమే స్పందించాలి. కొత్తపల్లి నుండి ఓటాయి క్రాస్ వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను తక్షణమే పూర్తి తారు వేయాలని స్థానిక ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**పంచాయతీరాజ్ ఏఈ యశ్వంత్ వివరణ**

రోడ్డుపై పరచిన కంకర వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాదృష్టికి వచ్చింది. దీనిపై జనం సాక్షి పత్రిక వివరణ కోరగా సానుకూలంగా స్పందించడం జరిగింది. కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులను వేగవంతం చేయిస్తున్నాం. రాబోయేవారం రోజుల్లో ఈ పనులన్నీ ముగించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని తెలిపారు.



## గాంజా గస్తీలో పోలీసుల కఠిన చర్యలు

**ముధోల్, (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ లో గాంజా గస్తీలో భాగంగా పలు పాన్ షాపులు, కిరాణా దుకాణాల్లో సీఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు, గ్రామస్తులకు ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి సేవించడం వల్ల భవిష్యత్తు నాశనం అవుతుందని దానివల్ల జరిగే పరిణామాల గురించి వివరంగా తెలియజేశారు. గంజాయి నిర్మూలనకు పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉందని పేర్కొన్నారు. ఎక్కడైనా గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# రేచినిలో రేబిస్ కలకలం



**తాండూర్, (జనంసాక్షి):** తాండూర్ మండలంలోని రేచిని గ్రామంలో రేబిస్ వ్యాధి మూగజీవాల ప్రాణాలు తీస్తోంది. పిచ్చికుక్కలు కరవడంతో వైరస్ సోకి గురువారం ఒక ఎద్దు మృతి చెందగా, రైతు సత్యనారాయణకు చెందిన మరో ఎద్దు మృత్యువుతో పోరాడుతోంది. వరుస మరణాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పశువైద్య అధికారులు తక్షణమే స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని, మిగిలిన పశువులకు వ్యాధిసోకకుండా కాపాడాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విలేకరి ముసుగులో ఇసుక దందా

• అధికారుల పేర్లతో అక్రమ దందాలు
• డబ్బులు ఇవ్వాలి లేదా పేపర్లో రాస్తా



**రాజోలి, (జనంసాక్షి) :** అడ్డదారుల్లో డబ్బు సంపాదించాలనే ఆలోచనతో మాన్‌దొడ్డి గ్రామానికి చెందిన రవి అనే యువకుడు నకిలీ విలేకరి అవతారమెత్తి ఇసుక దందాలో అందిన కాడికి దండుకుంటున్నాడు. ఆ యువకుడుకి అధికారుల నుండి రహస్య బంధం ఏర్పడి దోస్తీ కారణంగానే అక్రమ రవాణా సాగుతోందని తనే స్వయంగా ట్రాక్టర్ డ్రైవర్లు, కూలీలతో చర్చిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలోని వివిధ సమస్యలతో ఉన్న అమాయక ప్రజలను గుర్తించి తాను విలేకరినని అధికారులతో పరిచయాలు ఉన్నాయని నమ్మించి వారి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి బాధితుల వద్ద డబ్బులు వసూలు చేస్తాడు. గతంలో ఇలా రెండు మూడుసార్లు రాజోలి ఎస్ఐ వద్దకు, ఎంపీడీఓ వద్దకు కొందరిని తీసుకెళ్లి పైరవీ చేసి డబ్బులు సంపాదించాలని ప్రయత్నించాడని అన్నారు. కానీ, వారు పైరవీలకు అవకాశం ఇవ్వకుండా బాధితులతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించేవారని గ్రామస్తులు తెలిపారు. ప్రముఖ దినపత్రికలో, ఎలక్ట్రానిక్ మీడియాలో విలేకరిగా పని చేస్తున్నానంటూ మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఒక ఆర్ఎంపీ వైద్యుడిని బెదిరించి వసూలు చేశాడన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు సమగ్ర విచారణ చేపట్టి నకిలీ విలేకరిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

## కఠిన చర్యలు తీసుకుంటాం



నకిలీ విలేకరిగా చేస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. సామాన్య ప్రజలను డబ్బుల కోసం వేధిస్తున్నారని వసూలు చేయడం నేరం. ఇలాంటి మోసాలకు పాల్పడే ఎవరినైనా ఉపేక్షించబోం. దీనివల న నిజాయితీగా పనిచేసే వారికి చెడ్డపేరు వస్తుంది. ఎవరైనా నకిలీ విలేకరులు ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చీటింగ్ కేసులు నమోదు చేస్తాం.

# దొడ్డి కొమురయ్యకు కేసీఆర్ నివాళి

హైదరాబాద్, ఏప్రిల్3 (జనంసాక్షి) : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా వారికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘన నివాళి అర్పించారు. ప్రజా వ్యతిరేక పాలన మీద తెలంగాణ ప్రజల తిరుగుబాటుకు సంకేతంగా నిలిచిన కొమరయ్య గారి అమరత్వం, నాటి రాచరిక పాలకుల నుంచి నేటి ప్రజా వ్యతిరేక పాలకుల మీద సాగుతున్న ప్రజా పోరాటలకు స్ఫూర్తిగా నిలిచిందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అనంతరం పదేండ్లపాటు బాలారిష్టాలను అధిగమించి, స్వయం పాలనను దేశానికే ఆదర్శంగా నిలబెట్టుకోవడంలో అమరుల త్యాగాల స్ఫూర్తి ఇమిడి ఉన్నదని కేసీఆర్ అన్నారు. తమ ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం, రాజకీయ హక్కుల కోసం తెలంగాణ సబ్బండ కులాల పోరాటాన్ని పాలక ప్రభుత్వాలు గుర్తించి, రాజ్యాంగ పరమైన హక్కులను అందించగలిగిన నాడే, దొడ్డి కొమరయ్య వంటి ఎందరో తెలంగాణ అమరులు, త్యాగధనులకు నిజమైన ఘన నివాళి అర్పించినట్లవుతుందని కేసీఆర్ స్పష్టం చేశారు.

# మంత్రి జూపల్లిని కలిసిన పర్యాటక ఎమ్‌డీ గౌతమి



హైదరాబాద్, ఏప్రిల్3 (జనంసాక్షి) : పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్‌గా ఇటీవల నియమితులైన వాణి ప్రసాద్, అలాగే పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి. గౌతమి శుక్రవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు.. వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, నూతన ప్రాజెక్టులపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# కువైట్ చమురుశుద్ధి కర్మాగారంపై దాడి

## డ్రోన్లతో విరుచుకుపడ్డ ఇరాన్

- పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ ప్రకటన



కువైట్ సిటీ, ఏప్రిల్3 (జనంసాక్షి) : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. శుక్రవారం కువైట్ లోని ప్రధాన చమురుశుద్ధి కర్మాగారం మినా అల్-అహ్మదిపై ఇరాన్ డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో ఆ ప్రాంతంలో భారీఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రకటించింది. మంటలు అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొంది. ఈ దాడిలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని తెలిపింది. ప్రపంచంలోని అతిపెద్ద చమురు శుద్ధి కర్మాగారాల్లో మినా అల్-అహ్మది ఒకటి. కువైట్ చమురు ఉత్పత్తికి ఇది చాలా కీలకం. మినా అల్-అహ్మది కర్మాగారం నుంచి రోజుకు 3,46,000 బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తారు. జాతీయ ఆయిల్ కంపెనీపై డ్రోన్ దాడి జరిగినట్లు కువైట్ న్యూస్ ఏజన్సీ శుక్రవారం పేర్కొంది. దీంతో పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని తెలిపింది. ఉదయం మినా అల్-అహ్మదీ రిఫైనరీ లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగిందని కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ (కెపిసి) మీడియాకు తెలిపింది. ఫలితంగా పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని, అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని పేర్కొంది. గల్ఫ్ భూభాగంపైకి ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్‌లను వైమానిక రక్షణవ్యవస్థ సమర్థవంతంగా అడ్డుకుంటుందని కువైట్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా సైరన్‌లు మోగుతున్నాయని బహ్రెయిన్ అంతర్గత మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలు వెల్లడించేందుకు నిరాకరించింది.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్

## మహబూబ్‌నగర్‌లో దొడ్డి కొమురయ్యకు హరీష్ నివాళి



మహబూబ్ నగర్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : బీసీలకు, కుర్వ, గొల్ల, కురుమలకు రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలో కొమురయ్య విగ్రహానికి మాజీ మంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్ , లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ బీసీలకు వేల కోట్ల బడ్జెట్ ఇస్తామని కేవలం రూ. 7 కోట్లు మాత్రమే నిధులు ఖర్చు చేసినట్టు అధికారుల లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. శాసన సభలో రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీసి నట్టు వెల్లడించారు. యాదవులకు గొర్లు ఇస్తామని, నగదు బదిలీ పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.

# అన్నామలైకి దక్కని స్థానం

- పార్టీతో దూరం పెరిగిందన్న ప్రచారం
- తమిళనాట 27 మందితో బిజెపి జాబితా



చెన్నై, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే 27 మంది పార్టీ అభ్యర్థులను బీజేపీ శుక్రవారంనాడు ప్రకటించింది. కీలక నేతలైన పార్టీ రాష్ట్ర విభాగం అధ్యక్షుడు నాగేంద్రన్, కేంద్ర మంత్రి ఎల్ మురుగన్, తమిళిసై సౌందరరాజన్‌కు పార్టీ టిక్కెట్ దక్కినప్పటికీ, పార్టీ మాజీ అధ్యక్షుడు, కీలక నేత కె.అన్నామలైకి ఈ జాబితాలో చోటుదక్కలేదు. అన్నామలై 2021 జూలై నుంచి ఏప్రిల్ 2025 వరకూ బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడుగా ఉన్నారు. అయితే ఈసారి ఎన్నికల్లో పోటీకి ఆయనను పార్టీ అధిష్ఠానం దూరంగా ఉంచింది. దీనిపై నాగేంద్రన్‌ను అడిగినప్పుడు, పార్టీ కేంద్ర నాయకత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. పార్టీ ప్రకటించిన 27 మంది కచ్చితంగా నెగ్గితీరుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో అన్నామలైకు టిక్కెట్ ఇవ్వకపోవడం వెనుక కారణాలపై తాజాగా చర్చజరుగుతోంది. బీజేపీ-అన్నాడీఎంకే మధ్య సీట్ల పంపకాలపై మొదట్నించీ అన్నామలై అసంతృప్తితో ఉన్నారు. దీనితోపాటు, బీజేపీ సునాయాసంగా నెగ్గే సీట్లను అన్నాడీఎంకే కేటాయించ లేదంటూ బీజేపీ అధిష్ఠానానికి ఆయన లేఖ రాశారు. ఈసారి పోటీకి తనను దూరంగా ఉంచాలని కూడా అధిష్ఠానాన్ని ఆయన కోరినట్టు చెబుతున్నారు. అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తును అన్నామలై ఏనాడూ సమర్ధించలేదు. ఎన్డీయేలోకి అన్నాడీఎంకే తిరిగి రావాలంటే అన్నామలైను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించాలని పొత్తులకు ముందు బీజేపీ అధిష్ఠానం ముందు ఎడప్పాడి కె పళనిస్వామి షరతు పెట్టినట్టు కూడా అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ తదనంతర క్రమంలో తన తండ్రికి అనారోగ్యంగా ఉందంటూ పార్టీ అధ్యక్ష పదవికి అన్నామలై రాజీనామా చేయడం, నాగేంద్రన్ ఆ పదవిని చేపట్టడం జరిగింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో అరవకురిచ్చి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అన్నామలై పోటీ చేశారు. డీఎంకే అభ్యర్థి ఆర్.ఇలాంగో చేతిలో 24,000 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు.

# రాఘవచద్దాను తొలగిస్తూ ఆప్ నిర్ణయం

## సభలో మాట్లాడే అవకాశం ఇవ్వరాదని లేఖ

- ఆప్ తీరుపై మండిపడ్డ రాఘవ్ చద్దా
- ప్రజా సమస్యలపై గొంతెత్తితే తట్టుకోలేరా?
- వీడియో విడుదల చేసిన రాఘవ్ చద్దా



న్యూఢిల్లీ, ఏప్రిల్3 (జనంసాక్షి) : రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ ఉపనేతగా ఉన్న రాఘవ్ చద్దాను ఆ పదవి నుంచి ఆప్ తొలగించడం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా తాజాగా స్పందించారు. తానేం తప్పు చేశానంటూ పార్టీని బహిరంగంగా ప్రశ్నించారు. ఇలాంటి ప్రయత్నాలతో తన గళాన్ని అణచివేయగలరేమో గానీ.. తనను ఓడించలేరంటూ ఓ వీడియో సందేశం విడుదల చేశారు. పార్లమెంట్‌లో నాకు ఎప్పుడు మాట్లాడే అవకాశం లభించినా.. ప్రజా సమస్యలనే లేవనెత్తుతా. బహుశా నేను ప్రస్తావించే అంశాలను సభలో సాధారణంగా చర్చించరేమో. కానీ, ప్రజా సమస్యలను ఎత్తి చూపడం ఏమైనా నేరమా అని నిలదీశారు. నేనేమైనా తప్పు చేశానా? పార్లమెంట్‌లో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని మా పార్టీ స్వయంగా రాజ్యసభ సెక్రటరీకి చెప్పింది. అందుకే ఈ రోజు నేను ఈ ప్రశ్నలు అడగాల్సి వచ్చింది. ఎయిర్‌పోర్టుల్లో ఆహార ధరలు, గిగ్ వర్కర్ల సమస్యలు, టోల్ ప్లాజా దోపిడీ, టెలికాం కంపెనీల రీఛార్జ్ విధానాల సమస్యలను లేవనెత్తితే.. అది ఆమ్‌ఆద్మీ పార్టీకే ప్రయోజనం కదా అని అన్నారు. మొన్నటికి మొన్న వివిధ రకాల పన్నులపై నిలదీశారు. దీనివల్ల పార్టీకి ఏం నష్టం జరుగుతోంది? ఎందుకు నన్ను మాట్లాడకుండా అడ్డుకుంటున్నారు? ఇలాంటి చర్యలతో నా గళాన్ని మీరు అణచివేయగలరు. కాని, ఇది నా ఓటమి కాదు. ప్రజలు నా పక్షాన ఉన్నారు. వారికోసం ఎంత దూరమైనా వెళ్తా. నేను నది లాంటి వాడిని. సమయం వచ్చినప్పుడు వరదలా విరుచుకుపడతా అని రాఘవ్ చద్దా తన వీడియోలో పేర్కొన్నారు. రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా రాఘవ్ చద్దాను తొలగించిన ఆప్.. ఆ హోదాలో మరో ఎంపీ అశోక్ మిత్తల్‌ను నియమించింది. ఆప్ నిర్వహిస్తున్న కార్యకలాపాలకు చద్దా దూరంగా ఉంటుండటం, పార్టీ కార్యక్రమాలపై స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రాఘవ్ చద్దా భాజపాలో చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తోన్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఎంపి రాఘవ చద్దాని ఉపనాయకుడి పదవి నుంచి తొలగించాలని గురువారం రాజ్యసభ సచివాలయానికి ఆ పార్టీ లేఖ రాసింది. సభలో రాఘవ చద్దాని మాట్లాడనివ్వకూడదని కూడా ఆ లేఖలో ఆప్ పేర్కొంది. దీనిపై ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా శుక్రవారం స్పందించారు. పార్లమెంటులో ప్రజా సమస్యలను లేవనెత్తడం నేరమా? నేను ఏదైనా తప్పు చేశానా? అని ఆప్‌ని ప్రశ్నించారు. ఈ మేరకు ఓ వీడియోను ఆయన శుక్రవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. నాకు ప్రజల మద్దతు ఉంది. నా మౌనాన్ని నా ఓటమిగా పొరపాటు పడకండి అని రాఘవ్ చద్దా వీడియోలో తెలిపారు.

# కేరళలో రేవంత్ అబద్ధాల ప్రచారం

- ఆరు గ్యారెంటీలపై అబద్ధాలతో మోసం
- తెలంగాణలో అమలు చేయని పథకాలను ప్రచారం చేస్తారా?
- సిఎం రేవంత్ ప్రచారంపై మండిపడ్డ కిషన్ రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్3 (జనంసాక్షి) : కేరళంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాల ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించారని, ఇది తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని రేవంత్ పర్యటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు తెలంగాణలో పూర్తిగా విఫలమయ్యాయని.. ఒక్క పథకం కూడా సమర్థవంతంగా అమలు కాలేదన్నారు. అమలు చేయని పథకాలను అమలు చేసినట్టు చెప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశామని, కావాలంటే కేరళ ప్రజలు వచ్చి చూడాలని చెప్పడం విడ్డూరం ఉందని అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది సాధారణ అబద్ధం కాదని.. ప్రజలను మోసం చేసే ప్రయత్నమని కిషన్ రెడ్డి ఆగ్రహించారు. 'రేవంత్ రెడ్డి మాటలకు కేరళంలో విలువ లేదు. ఆయన ఎందుకు అక్కడికి వెళ్లారో అందరికీ తెలుసు. తెలంగాణ నుంచి డబ్బులు పంపుతున్నారనే అనుమానాలు ప్రజల నుంచి వస్తున్నాయి. అందుకే ఆ పార్టీ నాయకులను అక్కడికి పిలుస్తున్నారు. ఉపన్యాసాలు ఇవ్వమని పిలుస్తున్నారు కానీ ఓట్లు మాత్రం పడవని అందరికీ తెలుసున్నారు. 2014కి ముందు బీఆర్ఎస్ మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాచలం ముంపు ప్రాంతాలను అన్యాయంగా ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిందని పేర్కొన్నారు. విభజన చట్టంలో ఉన్న అంశాలు కాంగ్రెస్, యూపీఏ ప్రభుత్వ నిర్ణయాల వల్లే జరిగాయి. దీనికి బీజేపీ లేదా కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్ విషయంలో మేము పూర్తిస్థాయి దర్యాప్తు కోరుతున్నాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక మేడిగడ్డ లేదా కొన్ని పిల్లర్ల విషయంపై మాత్రమే మాట్లాడుతున్నారు. ప్రాజెక్టు మొత్తంగా సీబీఐ విచారణకు ఇవ్వాలి. ప్రస్తుతం ఈ అంశం హైకోర్టులో ఉంది. పూర్తి నిజాలు బయటకు రావాల్సి ఉంది' అని అన్నారు.

# మేడారంలో కూలిన రాతికట్టడం

- బాలుడికి గాయాలు
- ఆస్పత్రి తీసుకెళ్లగా కాలు తీసేసిన వైద్యులు

ములుగు, ఏప్రిల్3 (జనంసాక్షి) : ప్రముఖ పుణ్యక్షేత్రం మేడారంలో తీవ్ర విషాదం నెలకొంది. ఊహించని రీతిలో జరిగిన ప్రమాదం.. ఒక చిన్నారి జీవితంలో చీకటిని నింపింది. మేడారం పూజారి సిద్ధబోయిన రమేశ్ కుమార్ కొడుకు యువన్‌పై ఒక్కసారిగా రాతి కట్టడం కూలిపడటంతో ఈ దారుణం జరిగింది. వెంటనే తల్లిదండ్రులు చిన్నారిని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో బాలుడి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే యువన్ తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బాలుడిని తల్లిదండ్రులు హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. తప్పనిసరి పరిస్థితుల్లో కాలును తొలగించాల్సి వచ్చిందని వైద్యులు తెలిపారు.

# మమ్మల్ని భారత్ బెదిరిస్తోంది

- ఒకవేళ మాపైవి దాడులు చేస్తే తగిన బుద్ధిచెప్తాం
- అక్కసు వెళ్లగక్కిన పాక్ రక్షణమంత్రి



ఇస్లామాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. పహల్గాం దాడి జరిగి ఏడాది కావస్తున్న నేపథ్యంలో భారత్ తమపై బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇవన్నీ చూస్తుంటే వారు తమపై దాడులకు ప్రణాళికలు రచిస్తూ.. రెచ్చగొట్ట డానికి ప్రయత్నిస్తున్నట్లు అనిపిస్తోందన్నారు. మరోసారి తమతో ఘర్షణకు దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తమపై జరిగే దాడులను వేగవంతమైన, ప్రణాళికాబద్ధమైన ప్రతిస్పందనతో తిప్పికొడతామన్నారు. ఇరాన్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకొని పొరుగుదేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఇటీవల కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ పాక్‌ను హెచ్చరించారు. ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్‌లను గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# పరభాషను బలవంతంగా రుద్దవద్దు

## విద్యార్థులు అభిరుచికనుగుణంగా భాషా బోధన అందించాలి

- 'నూతన విద్యాపాలసీ దాని పర్యావసనాలు' అన్న అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు




హైదరాబాద్ (జనంసాక్షి) : విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా భాషా బోధన అందించాలి తప్ప వారిపై ఎల్‌కేజీ నుండే బలవంతంగా పరభాషను రుద్దాలనే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేయరాదని రౌండ్ టేబుల్ సమావేశంలోని వక్తలు అభిప్రాయపడ్డారు. మాతృభాషతో పాటు ఇంగ్లీష్,హిందీ,సంస్కృతం లాంటి భాషలను అందుబాటులోకి తెచ్చి విద్యార్థుల ఇష్టానుసారమే ఆయా భాషలో వారికి పాఠాలు చెప్పే విధానాన్ని తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఖైరతాబాద్ ప్రెస్ క్లబ్‌లో 'నూతన విద్యా పాలసీ దాని పర్యవసానాలు' అనే అంశంపై సకల జనుల వేదిక,తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం సంయుక్తంగా ప్రొఫెసర్ లక్ష్మణ్ , ప్రొఫెసర్ వినాయక రెడ్డిల అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధాన వక్తలుగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు కే కేశవరావు, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, ఉపాధ్యాయ సంఘాల సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి లతో పాటు అనేక మంది ప్రొఫెసర్ లు,ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ సలహాదారులు కే కేశవరావు మాట్లాడుతూ గత కొంతకాలం క్రితం విద్యా కమిషన్ ఇచ్చిన ఎడ్యుకేషన్ పాలసీ కేవలం నివేదిక మాత్రమే అని, దీనిపై ఇంకా కసరత్తు జరగాల్సిన అవసరం ఉందని 20 రోజులలో వెబ్ సైట్ లో పబ్లిక్ డొమైన్ రూపంలో దానిని ఉంచుతామని, తదనంతరం వచ్చే సలహాలు సూచనలు స్వీకరించి మార్పులు చేర్పులు చేసిన తర్వాత తుది రూపు ఇచ్చి ప్రభుత్వానికి అందిస్తామన్నారు. దీనిపై ఉపాధ్యాయులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జీతాల పెరుగుదల ఉంటుంది తప్ప తగ్గించే ప్రసక్తే ఉండదని స్పష్టం చేశారు. ముగ్గురు వైస్ ఛాన్స్ లర్ లతో పాటు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యపై పనిచేస్తున్న ఎన్జీవో సంస్థలు, విద్యార్థి సంఘాలతో త్వరలో సమావేశం నిర్వహిస్తామన్నారు. మాజీ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ విద్యా వ్యవస్థ మెరుగుదల కోసం బడ్జెట్ లో 18 శాతం నిధులు కేటాయించాలన్న ప్రతిపాదన మంచిగానే ఉందని, ఆచరణలో ఈ ప్రభుత్వం చేస్తుందా లేదా అనేది అనుమానం కలిగిస్తుంది అన్నారు. విద్య వైద్యం విషయంలో ప్రభుత్వాలు బడ్జెట్లో పెద్దపీట వేసినప్పుడే సామాన్య ప్రజలకు అవి అందుబాటులోకి వస్తాయని, ఈ దిశగా ప్రభుత్వాలు ప్రయత్నించాలి తప్ప ఉచిత పథకాల వెంట ప్రభుత్వాలు పరుగు తీస్తున్నాయి అన్నారు. విశ్వవిద్యాలయంలో 72 శాతం ఖాళీగా ఉండటం ఆందోళన కలిగించే అంశమని, వాటిని భర్తీ చేసే విషయంలో సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మాజీ చైర్మన్ వి ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం వేసిన విద్యా కమిషన్ కి ప్రత్యామ్నాయంగా సకలజనుల వేదిక, తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఒక పీపుల్స్ కమిషన్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ కమిషన్ గ్రామీణ స్థాయి నుంచి పట్టణం వరకు అటు ప్రజల, విద్యార్థుల, ఉపాధ్యాయుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఒక మంచి పాలసీని రూపొందించి ప్రభుత్వానికి అందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ఎట్టి పరిస్థితుల్లో మూసివేరాదని, మూడేళ్ల చిన్నారి ఆరు కిలోమీటర్లు ప్రయాణం చేసి వెళ్లడం అనేది అసాధ్యం కాబట్టి, ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను తగ్గించాలనే ఆలోచన విరమించుకోవాలని కోరారు. ఇతర దేశాల్లో పరీక్ష విధానం ఉండదని, ఇక్కడ మాత్రం పరీక్షల పేరుతో ప్రతి నిత్యం బందీ ఖానా ల్లో బంధించి 16 గంటల పాటు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల నిర్బంధ విద్యను రుద్దుతున్నారన్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ పోస్టుల్లో మహిళల సంఖ్య పెరిగినటువంటి నేపథ్యంలో ప్రత్యేక పరిస్థితుల్లో వారు తీసుకునే సెలవుల సమయంలో ఆయా స్కూల్ లలో ఉపాధ్యాయ పోస్ట్ ఖాళీగా ఉంటున్నాయని, ఇలాంటి విషయాలను గమనించినంగా పోస్టుల భర్తీని ఎప్పటికప్పుడు చేపట్టాలని అన్నారు. ప్రాథమిక విద్యను విస్మరిస్తే విద్యా వ్యవస్థ భ్రష్టు బట్టి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. లెక్చరర్ల సంఘం నాయకులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తులతో వ్యవస్థ మారదని, పాలకులకు అధికారులకు మధ్యన అవగాహన లేమి వల్ల పనులు ముందుకు సాగడం లేదన్నారు. కళాశాల మంజూరు చేస్తున్నారు తప్ప ఆ కళాశాలలో పనిచేసే అధ్యాపక పోస్టులను మంజూరు చేయకపోవడమే దురదృష్టకరమన్నారు.ప్రొఫెసర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ సి ఆర్ టి ని భాగస్వామ్యం చేయకుండా విద్యాపాలసిని ఎలా తీసుకొస్తారని ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో శిక్షణ ప్రధానమని, అవసరమైతే మారుతున్న కాలానికి అనుగుణంగా అధ్యాపకులకు సైతం శిక్షణను అందించాలన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ మెరుగైన విద్య అందరికీ అందుబాటులోకి రావాలంటే బడ్జెట్ లో మొదటి ప్రాధాన్యత విద్యారంగానికి ఇవ్వాలని, ఫీజు రీయింబర్స్మెంట్ కోసం కళాశాలలు కోర్టు మెట్లు ఎక్కుతున్న ప్రస్తుత పరిస్థి తుల్లో అవే కోర్టులు ప్రభుత్వం ఇవ్వకపోతే తల్లిదండ్రుల నుండి ఫీజులు వసూలు చేయాలని చెప్పాడు పట్ల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు అని అన్నారు. రిటైర్ అయిన ఉద్యోగులు తమ పెన్షన్ బెనిఫిట్స్ కోసం కోర్టు మెట్లు ఎక్కాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు విద్యాసాగర్,ప్రొఫెసర్ మనోహర్, ప్రొఫెసర్ రామకృష్ణ, కృష్ణారెడ్డి, టీజేఎఫ్ రాష్ట్ర నాయకులు యోగానందం, అవ్వారి భాస్కర్, నవీన్ కుమార్ యారా లు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at Flat No. 301, 8-2-273, 276 & 277, 3rd Floor,Pavani Estate, Indradhanush Complex,Road No. 2, Banjara Hills,Hyderabad – 500034, Telangana, Editor : M.M.RAHMAN RNI No. APTEL/2013/50370